హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
ప్రజల గొంతుక...
దినపత్రిక
ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్




www.peoplesnews.in తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 14 సంచిక : 195 మంగళవారం, మార్చి 2, 2025 , పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

## ఎంఎంటీఎస్‌లో యువతిపై
# అత్యాచారయత్నం

- ఎంఎంటీఎస్ రైలు నుంచి దూకేసిన బాధితురాలు
- యశోధాలో చికిత్స పొందుతున్న యువతి
- సంచలన విషయాలు వెల్లడించిన రైల్వే ఎస్పీ
- బాధితురాలని ఫోన్లో పరామర్శించిన కేంద్రమంత్రి సంజయ్




**హైదరాబాద్ :** ఎంఎంటీఎస్ రైలు అత్యాచారయత్నం ఘటనలో గాయపడిన బాధితురాలిని రైల్వే పోలీస్ ఎస్పీ చందన దీప్తి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ.. సంచలన విషయాలు వెల్లడించారు. ఆదివారం సాయంత్రం 23 ఏళ్ల వయస్సు ఉన్న ఓ యువతి ఎంఎంటీఎస్ ట్రైన్ లో సికింద్రాబాద్ నుంచి మేడ్చల్ వెళుతున్నారని, లేడీస్ కంపార్ట్‌మెంట్‌లో ఉన్న తనతో పాలు మరో ఇద్దరు మహిళలు ఉన్నారని, అల్వాల్ స్టేషన్ ప్రాంతంలో వారు దిగిపోయినట్లు తెలిపారు. అదే కంపార్డ్ మెంట్ లో ఉన్న మరో వ్యక్తి బాధిత యువతి వద్దకు వచ్చి గట్టిగా పట్టుకున్నాడని యువతి చెప్పినట్లు తెలిపారు. అతడు ఆ యువతితో తన రూంకి రావాలని అడిగినట్లు చెప్పిందని, ఒప్పుకుంటే వదిలేస్తాడేమోనని సరే అని కూడా

మిగతా 2లో...

## విద్యార్థి వీసా దరఖాస్తులపై
# అమెరికా కత్తెర

- 41శాతం దరఖాస్తుల తిరస్కరణ
- 9 నెలల్లోనే 38 శాతం వీసాల తగ్గింపు

**హైదరాబాద్ :** గతకొంతకాలంగా విద్యార్థి వీసాల పై అమెరికా కత్తెర వేస్తోంది. గత ఆర్థిక సంవత్సరంలో ఏకంగా 41శాతం విద్యార్థి వీసా దరఖాస్తులను తిరస్కరించింది. దశాబ్దం క్రితంతో పోలిస్తే ఎఫ్-1 వీసాల తిర స్కరణ దాదాపు రెట్టింపు అయ్యాయి. అమెరికా విదేశాంగ శాఖ గణాంకాల ప్రకారం.. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఎఫ్-1 వీసాల కోసం 6.79 లక్షల దరఖాస్తులు వచ్చాయి. ఇందులో 2.79 లక్షల (దాదాపు 41శాతం) దరఖాస్తులను అధికారులు తిరస్కరించారు. అంతకుముందు 2022-23 ఆర్థిక సంవత్సరంలో 6.99 లక్షల దరఖాస్తుల్లో 2.53 లక్షల (36శాతం) అప్లికేషన్లకు అధికారులు ఆమోదం తెలపలేదు. 2013-14 ఆర్థిక సంవత్సరంలో 7.69 లక్షల మంది విద్యార్థి



వీసాల కోసం దరఖాస్తు చేసుకున్నారు. అయితే, 1.73లక్షల (23శాతం) అప్లికేషన్లను అధికారు తిరస్కరించారు. అంతకుముందు ఏడాదితో పోలిస్తే గతేడాది సంఖ్య దాదాపు రెట్టింపుగా ఉంది. అయితే, దేశాలవారీగా రిజెక్ట్ అయిన వారి సంఖ్యను అమెరికా

మిగతా 2లో...

## సీఎం అయ్యాక కూడా
# అదే ఏడుపా..?

- కేసీఆర్కి గజ్వేల్‌కు ఉన్నది తల్లీ పిల్లల పేగుబంధం
- ఒకప్పుడు ఆత్మహత్యలకు పాల్పడే ప్రాంతంగా ఉండేది
- ఇవాళ గజ్వేల్‌లో బంగారమోలె పంటలు పండుతున్నాయి
- రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హాట్ కామెంట్స్



**హైదరాబాద్ :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిల్లర రాజకీయాలకు, దిగజారుడు, దివాళాకోరు రాజకీయాలకు పాల్పడు తున్నారని మాజీమంత్రి, బీఆర్ఎస్ నేత హరీష్ రావు ఆరోపించారు. గజ్వేల్ లో మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన..

మిగతా 2లో...

## 'గ్రూప్-1' పేపర్లు రీవాల్యుయేషన్ జరిపించాలి

- గ్రూప్-1 మూల్యాంకనం లోపభూయిష్టంగా జరిగింది
- 3 భాషల్లో పరీక్ష జరిగినా తగిన నిపుణులతో దిద్దించలేదు
- అలా చేయడం వల్ల మూల్యాంకనంలో నాణ్యత లోపించింది
- తెలంగాణ హైకోర్టులో అభ్యర్థుల పిటిషన్

2లో






- నెలరోజులు దాటిపోయింది
- ఏడుగురి కోసం అన్వేషణ కొనసాగుతోంది
- ఇప్పటికీ కనీస ఆనవాళ్లు కూడా లభించలేదు
- డ్రిల్ అండ్ బ్లాస్ట్ విధానాన్ని ఉపయోగించే యోచనలో ప్రభుత్వం..
- ఎస్ఎల్ బీసీ రెస్క్యూ ఆపరేషన్ పై రివ్యూ మీటింగ్ నిర్వహించిన సీఎం
- సహాయక చర్యలు వేగవంవంతం చేయాలి
- కేంద్రం నుంచి అవసరమైన అనుమతులు తీసుకోవాలి
- ఎక్స్‌పర్ట్ కమిటీ సూచనలు తీసుకుంటూ రెముందుకు వెళ్లాలి
- తాత్కాలిక చర్యలతో పాటు, శాశ్వత చర్యలపై కూడా దృష్టి పెట్టాలి
- అధికారులకు మార్గ నిర్ధేశం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ :** శ్రీశైలం ఎడమ గట్టు కాలువ సొరంగ మార్గంలో ప్రమాదం జరిగి నెల రోజులు దాటిపోయింది. ఇప్పటివరకు ప్రమాదంలో చిక్కుకున్న 8 మందిలో ఒక్కరి మృత దేహాన్నిమాత్రమే వెలికి తీసిన సహాయ బృందాలు ఏడుగురి కోసం అన్వేషణ కొనసాగిస్తు న్నాయి. అనుమానిత ప్రాంతాలైన డీ-1, డీ-2 వద్ద తవ్వకాలు జరిపినా ఇప్పటి కీ కనీస ఆనవాళ్లు కూడా లభించలేదు. ఇక డీ-1 నుంచి ప్రమాదం జరిగిన ప్రదేశం వరకూ 50 మీట ర్ల మేర సహాయక చర్యలు చేపట్టే పరిస్థితి లేదు.అక్కడ రెస్క్యూ చేపట్టేం దుకు రోబోటి క్స్‌ను లోపలికి పంపినా ఫలితం లేదు. ఈ నేపథ్యంలో సహాయక చర్యలను మరింత వేగవంతం చేయా లని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. వీలైనంత త్వరగా మృతదేహాలను బైటకు తీసేందుకు చర్యలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. ఎస్ఎల్‌బీసీ (సొరంగం ప్రమాదం విషయంలో సహాయక చర్యలను కొనసాగించాలని, నిరంతర పర్యవే క్షణకు ఒక సీనియర్ ఐఏఎస్ అధికారిని నియమించాలని సీఎస్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. సోమవారం తెలంగాణ అసెంబ్లీ కమిటీ హాల్‌లో జరిగిన రివ్యూ మీటింగ్‌కు మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి,



## విద్యార్థుల ఆత్మహత్యల నివారణకు నేషనల్ టాస్క్‌ఫోర్స్..

- అధికారులకు 'సుప్రీం' ఆదేశాలు
- విద్యశాఖ ఉన్నతాధికారులను ఇందులో భాగం చేయాలి
- విద్యార్థుల భద్రత, శ్రేయస్సు బాధ్యత విద్యాసంస్థలదే

ఢిల్లీ: విద్యాసంస్థల్లో విద్యార్థులు తరచూ ఆత్మహత్యలకు పాల్పడుతుండడంపై సుప్రీం కోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. ఇటీవల ఐఐటీ-ఢిల్లీలో ఇద్దరు


మిగతా 2లో...



## సంపన్నులు-పేదలను ఒకే చోటకు చేర్చడమే లక్ష్యం

- అందుకోసం పీ-4 విధానాన్ని రూపొందించియాం
- ఏపీ సీఎం చంద్రబాబు

వివరాలు 2లో..



## పార్లమెంటు సభ్యుల వేతనాలు పెంపు

- 24శాతం పెంచుతూ నోటిఫికేషన్ విడుదల
- పెన్షన్‌ను రూ.25వేల నుంచి రూ.31వేలకు పెంపు
- వెల్లడించిన పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ

**ఢిల్లీ:** పార్లమెంటు సభ్యులకు ప్రతి నెలా అందే వేతనాలు, పెన్షన్లును కేంద్రం పెంచింది. ద్రవ్యోల్బణ సూచీ ఆధారంగా ఎంపీల జీతాన్ని దాదాపు

మిగతా 2లో...

## భూభారతి అమల్లోకి వచ్చాక రిజిస్ట్రేషన్
# ఛార్జీలు పెంపు

- ఎల్ఆర్ఎస్‌కు ఆశించిన స్పందన వచ్చింది
- గడువు పొడిగించాలనే ఆలోచన ఇప్పటివరకూ లేదు
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



వివరాలు 2లో

## రేవంత్ రెడ్డి
# ఫ్లైయిట్ మోడ్ సీఎం

- 40 సార్లు ఢిల్లీ వెళ్లిన సీఎం సాధించిందేమీ లేదు
- వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లుకు బీఆర్ఎస్ వ్యతిరేకం
- మైనారిటీల పక్షాన కొట్లాడేది బీఆర్ఎస్ పార్టీ మాత్రమే
- లక్షా 50 వేల కోట్ల అప్పు చేసిన రేవంత్ రెడ్డి...
- షాదీ ముబారక్ కింద తులం బంగారం ఇవ్వలేదు
- బాన్సువాడలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కీలక వ్యాఖ్యలు
- ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్సీ కవిత



**హైదరాబాద్ :** రేవంత్ రెడ్డి ఫ్లయిట్ మోడ్ సీఎం అని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. గత 15 నెలల్లో 40 సార్లు ఢిల్లీ వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణకు సాధించుకొచ్చింది ఏమీ లేదని, రాష్ట్రంలో పాలన హైదరాబాద్ కేంద్రంగా నడుస్తోందా లేదా ఢిల్లీ కేంద్రంగా నడుస్తోందా అని నిలదీశారు. ఈ ముఖ్యమం త్రి ఏం చేయాలన్నా, ఏ నిర్ణయం తీసుకోవాలన్న ఢిల్లీకి వెళ్లి పర్మిషన్ తీసుకోవాలని అన్నారు. రంజాన్ పవిత్ర మాసం సందర్భంగా బాన్సువాడలోని జామా మసీద్ లో ఏర్పాటు చేసిన దావత్ - ఏ - ఇఫ్తార్ లో మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ , బాన్సువాడ వైస్ చైర్మన్ జుబైర్ తో కలిసి ఎమ్మెల్సీ కవిత పాల్గొన్నారు.

మిగతా 2లో...

# సీఎం అయ్యాక కూడా అదే ఏడుపా..?

(మొదటి పేజీ తరువాయి)



రేవంత్ రెడ్డిపై హాట్ కామెంట్స్ చేశారు. హరీష్ రావు మాట్లాడుతూ.. కేసీఆర్కి గజ్వేల్‌కు ఉన్నది తల్లి పిల్లల పేగుబంధమని, కేసీఆర్ గజ్వేల్‌ను తెలంగాణలో ఇతర పట్టణాలకు ఆదర్శంగా తీర్చిదిద్దారని తెలిపారు. ఒకప్పుడు గజ్వేల్ అంటే కక్షలు, కుట్రలు, భౌతిక దాడులు, పోలీస్ కేసులు ఉండేవని, కేసీఆర్ వచ్చిన తర్వాత గజ్వేల్‌ను ప్రేమ, అభిమానాలకు, అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా తీర్చిదిద్దారని చెప్పారు. గజ్వేల్‌లో అనునిత్యం అభివృద్ధి, సేవా కార్యక్రమాలను కొనసాగించారని, దేశ ప్రధానమంత్రిని కూడా గజ్వేల్‌కు తీసుకొచ్చిన ఘనత కేసీఆర్ దేనని స్పష్టం చేశారు.కేసీఆర్ ప్రతి ఇంట్లో మిషన్ భగీరథ నీళ్లతో అక్కా చెల్లెళ్లను పలకరిస్తున్నారని, కానీ, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం మిషన్ భగీరథ నీళ్ల కు కోత పెట్టిందని మండిపడ్డారు. గతంలో మొదటి అంతస్తుకు నీళ్లొచ్చేవి అని, ఇవాళ నీళ్లే సరిగ్గా రావడం లేదన్నారు. ఒకప్పుడు గజ్వేల్ రైతులు సాగునీరు లేక, కరెంటు లేక, ఉన్న భూములకు ధరల్లేక ఆత్మ విశ్వాసం కోల్పోయి, ఆత్మహత్యలకు పాల్పడే ప్రాంతంగా ఉండేదని, కేసీఆర్ కృషితో ఇటు మల్లన్నసాగర్, అటు కొండపోచమ్మ సాగర్, గలగల పారే గోదావరి జలలాతో ధాన్యలక్ష్మి తాండవం చేస్తున్నదని, ఇవాళ గజ్వేల్‌లో బంగారమోలె పంటలు పండుతున్నాయని తెలిపారు. ఎకరం 4, 5 లక్షలు లేని భూముల ధరలు 1 కోటి నుంచి 4 కోట్ల వరకు పెరిగాయని, కానీ ఇవాళ రేవంత్ రెడ్డి దరిద్రపు పాలన వల్ల గజ్వేల్‌లో ధనలక్ష్మి మాయమైపోతున్నదని, భూముల ధరలు పడిపోతున్నాయని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇక ఎవరికన్నా ఆపద ఉండి అమ్ముకుందామంటే, కొనే దిక్కు లేకుండా అయిపోయిందని అన్నారు.కేసీఆర్ రాకముందు గజ్వేల్‌లో పాఠశాలలు పాత బూత్ బంగ్లాలవలె ఉండేవని, కానీ కేసీఆర్ గజ్వేల్‌ను బ్రహ్మాండమైన ఎడ్యుకేషన్ హబ్‌గా మార్చిండని చెప్పారు. గజ్వేల్‌లో జరిగిన అసాధారణ ప్రగతిలో కేసీఆర్ కనపడుతారని, గజ్వేల్‌కు కలగానే మిగిలిన రైలును తెచ్చింది కేసీఆరేనని, ఎరువులు దింపే రాక్ పాయింట్ ను పెట్టించాడని తెలిపారు. రేవంత్ రెడ్డి ఇవాళ చిల్లర మాటలు, కుళ్లు మాటలు మాట్లాడుతున్నారని, ఆయన పాలనలో గజ్వేల్‌కు ఒక్క రూపాయి పని అయినా జరిగిందా చెప్పాలన్నారు. కేసీఆర్ మంజూరు చేస్తే, టెండర్లు అయి, నడుస్తున్న రూ. 181 కోట్ల రూపాయల పనులు రేవంత్ రద్దు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక ఆనాడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడూ గజ్వేల్‌ను కండ్లల్లో పెట్టుకున్నాడని, గజ్వేల్ అభివృద్ధి మీద ఏడ్చినవు.. కుళ్లినవు.. ఇవాళ సీఎం అయ్యాక కూడా అదే ఏడుపు ఎందుకని ప్రశ్నించారు. కేసీఆర్ గర్జిస్తేనే మల్లన్నసాగర్ గేట్లు తెరిచాడని, రేవంత్ రెడ్డి పరిపాలనలో తెలంగాణ జనం అల్లాడుతున్నారని హరీష్ రావు ఘాటు వ్యాఖ్యలు చేశారు.

# భూభారతి అమల్లోకి వచ్చాక రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెంపు

**ఎల్ఆర్ఎస్‌కు ఆశించిన స్పందన వచ్చింది**

**గడువు పొడిగించాలనే ఆలోచన ఇప్పటివరకూ లేదు**

**మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి**



**హైదరాబాద్:** రాష్ట్రంలో ఎల్ఆర్ఎస్‌కి ఆశించిన స్పందన ఉందని.. అయితే గడువు పొడిగించాలనే ఆలోచన ఇప్పటివరకూ లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఎల్ఆర్ఎస్ కోసం డబ్బులు చెల్లించిన ప్రతి ఒక్కరికీ తగిన పరిశీలన అనంతరం ప్రొసీడింగ్స్ ఇస్తామన్నారు. గతంలో 10 శాతం రిజిస్ట్రేషన్ అయిన లేఅవుట్లలో.. మిగిలిన 90 శాతం ప్లాట్స్‌కు కూడా ఇప్పుడు ఎల్ఆర్ఎస్ చేసుకోవచ్చన్నారు. అసెంబ్లీ ఆవరణలో పొంగులేటి మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు.భూభారతి అమల్లోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెరుగుతాయని పొంగులేటి వెల్లడించారు. రెవెన్యూ సర్వే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని.. దాదాపు వెయ్యిమంది సర్వేయర్లను నియమిస్తామని చెప్పారు. స్లాట్ విధానాన్ని అందుబాటులోకి తీసుకొచ్చి ఆధార్‌తో అనుసంధానం చేస్తామని పేర్కొన్నారు. అయితే, గతంలో ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్న 12 లక్షల సాదాబైనామీలను మాత్రమే భూభారతి వచ్చిన తర్వాత పరిష్కరిస్తామన్నారు.

# 'గ్రూప్-1' పేపర్లు రీవాల్యుయేషన్ జరిపించాలి

**గ్రూప్-1 మూల్యాంకనం లోపభూయిష్టంగా జరిగింది**

**3 భాషల్లో పరీక్ష జరిగినా తగిన నిపుణులతో దిద్దించలేదు**

**అలా చేయడం వల్ల మూల్యాంకనంలో నాణ్యత లోపించింది**

**తెలంగాణ హైకోర్టులో అభ్యర్థుల పిటిషన్**



**హైదరాబాద్:** తెలంగాణలో నిర్వహిం చిన గ్రూప్-1 పరీక్ష పేపర్లను రీవాల్యుయేషన్ జరిపించా లని గ్రూప్-1 అభ్యర్థులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. గ్రూప్-1 మూల్యాంకనం లోపభూయిష్టంగా జరిగిందని పిటిషనర్లు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. "18 రకాల సబ్జెక్టులుంటే 12 సబ్జెక్టుల నిపుణుల తోనే పేపర్లను దిద్దించారు. 3 భాషల్లో పరీక్ష జరిగినా తగిన నిపుణులతో దిద్దించలేదు. ఒకే మాధ్యమంలో నిపుణులైన వారితో తెలుగు, ఇంగ్లీష్ మీడియం పేపర్లు మూ ల్యాంకనం చేయించారు. అలా చేయడం వల్ల మూల్యాంకనంలో నాణ్యత లోపించింది. తెలు గు మీడియం అభ్యర్థులకు అన్యాయం జరిగింది" అని పిటిషనర్లు పేర్కొన్నారు.పిటిషనర్ల వాద నలు విన్న ధర్మాసనం.. తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ)కి నోటీసులు జారీ చేసింది. నాలుగు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని టీజీపీఎస్సీ ని ఆదేశించింది. పిటిషన్‌పై తదుపరి విచారణను న్యాయస్థానం నాలుగు వారాలకు వాయిదా వేసింది.

## విద్యార్థి వీసా దరఖాస్తులపై అమెరికా కత్తెర

వెల్లడించలేదు. **9 నెలల్లోనే 38 శాతం వీసాల తగ్గింపు**: ఇకపోతే, గతేడాది డిసెంబరు 9 వరకు ఉన్న లెక్కల ప్రకారం.. 2024 సంవత్సరం తొలి 9 నెలల్లో భారతీయ విద్యార్థులకు ఎఫ్-1 వీసాలు 38శాతం తగ్గినట్లు తెలిసింది. కొవిడ్ తర్వాత భారతీయ విద్యార్థులకు ఈ స్థాయిలో వీసాలు తగ్గడం ఇదే తొలిసారి. బ్యూరో ఆఫ్ కాన్సులర్ అఫైర్స్ నెలవారీ నివేదికల డేటా ప్రకారం.. 2024 జనవరి నుంచి సెప్టెంబరు మధ్య 64 వేల మంది భారతీయ విద్యార్థులకు ఎఫ్-1 వీసాలను జారీ చేశారు. అంతకుముందు 2023 ఇదే సమయంలో ఈ సంఖ్య 1.03 లక్షలుగా ఉండటం గమనార్హం. కాగా.. నాన్ ఇమిగ్రెంట్ ఎఫ్-1 వీసాతో ప్రపంచవ్యాప్తంగా ఉన్న విద్యార్థులు అమెరికాలో ఫుల్ టైమ్ విద్యను అభ్యసించేందుకు అనుమతి లభిస్తుంది.

## పార్లమెంటు సభ్యుల వేతనాలు పెంపు

24శాతం మేర పెంచుతూ పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సోమవారం నోటిఫికేషన్ విడుదల చేసింది. దీంతో ఒక్కో ఎంపీ వేతనం నెలకు రూ.లక్ష నుంచి రూ.1.24 లక్షలకు పెరగనుంది. అలాగే, సిట్టింగ్ సభ్యుల రోజువారీ భత్యాన్ని రూ.2వేల నుంచి 2,500కు పెంచుతున్నట్లు పేర్కొంది. మాజీ పార్లమెంటు సభ్యులకు ప్రస్తుతం ఇస్తున్న పెన్షన్‌ను రూ.25వేల నుంచి రూ.31వేలకు పెంచుతున్నట్లు నోటిఫికేషన్‌లో వెల్లడించింది. పెంచిన ఈ వేతనాలను 2023 ఏప్రిల్ 1 నుంచి వర్తింపజేస్తున్నట్లు తెలిపింది.




(మొదటి పేజీ తరువాయి)

జూపల్లి కృష్ణారావు, సీఎస్ శాంతికుమారి, సంబంధిత అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇప్పటి వరకు జరిగిన సహాయక చర్యల పురోగతిపై అధికారులపై సీఎం ఆరా తీశారు. రెస్క్యూ ఆపరేషన్‌పై సీఎంకు ఆర్మీ అధికారులు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం.. కేంద్రం నుంచి అవసరమైన అనుమతులు తీసుకోవాలని, ఎక్స్‌పర్ట్ కమిటీ సూచనలు తీసుకుంటూ రెస్క్యూ ఆపరేషన్‌లో ముందుకు వెళ్లాలని సూచించారు. తాత్కాలిక చర్యలతో పాటు, శాశ్వత చర్యలపై కూడా దృష్టి పెట్టాలని మార్గనిర్దేశనం చేశారు. తగిన జాగ్రత్తలు తీసుకుంటూ ముందుకెళ్లాలన్న ముఖ్యమంత్రి, ఎన్‌జీఆర్ఐ, జియాలాజి కల్ సర్వే అఫ్ ఇండియాతో అధ్యయనం చేసి ముందుకు వెళ్లాలన్నారు.కాగా, ఎస్ఎల్‌బీసీలో రెస్క్యూ ఆపరేషన్ 32వ రోజుకు చేరుకుంది. దేశంలోని అత్యుత్తమ ఏజెన్సీలతో సహాయక చర్యలు కొనసాగిస్తున్నప్పటికీ పురోగతి కనిపిం చడం లేదు. అయితే ఎస్ఎల్‌బీసీ సొరంగం ప్రమాదం దేశంలోనే అరుదైనదిగా నిపుణులు చెబుతున్నారు.

**డ్రిల్ అండ్ బ్లాస్ట్ విధానాన్ని ఉపయోగించే యోచనలో ప్రభుత్వం..** సొరంగం నుంచి కార్మికుల మృతదేహాలను వెలికితీసే ప్రక్రియలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం డ్రిల్ అండ్ బ్లాస్ట్ విధానాన్ని ఉపయోగించే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ అంశంలో ఉన్నత స్థాయి కమిటీ సూచనల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్లనుంది. కేంద్ర హోంశాఖ మార్గదర్శకాల ప్రకారం.. గల్లంతైన ఏడుగురు బాధితుల కుటుంబాలకు పరిహారం చెల్లించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకోనుంది.

# రేవంత్ రెడ్డి ఫ్లయిట్ మోడ్ సీఎం

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించినవక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లును బీఆ ర్ఎస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తోందని, మైనారిటీల వ్యతిరే కంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏ నిర్ణయం తీసుకున్నా కొట్లాడడానికి బీఆర్ఎస్ పార్టీ ముందుంటుందని తేల్చిచెప్పారు. మైనారిటీల అభివృద్ధి, సంక్షేమం బీఆర్ఎస్ పార్టీతో మాత్రమే సాధ్యమని స్పష్టం చేశారు.కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న పదేళ్లలో ఒక్కటంటే ఒక్క మత ఘర్షణ కూడా జరగలేదని, కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 15 నెలల్లో నెలకు ఒకటి చొప్పున మత ఘర్షణలు చోటు చేసుకున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కానీ ముఖ్యమంత్రి ఏ ఒక్కరోజు ఈ ఘటనలపై సమీక్షించడం లేదని, జైనూర్ లో మూడు నెలలు ఇంటర్నెట్ బంద్ పెట్టారని, అక్కడ హిందూముస్లింల ఇండ్లను దహనం చేసినా ముఖ్యమంత్రికి వాటిపై సమీక్షించేంత తీరిక లేదని విమర్శించారు. బాధితులకు కనీసం పరిహారం ఇవ్వలేదని, బాధ్యులపై చర్యలు తీసుకోలేదని ఎండగట్టారు. "తెలంగాణ రాష్ట్రంలోని పేదలందరికి మంచి చేయాలనే సంకల్పంతో కేసీఆర్ పని చేశారు. ఆ సోయి ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేదు. ముస్లింలకు ఇచ్చే రంజాన్ తోఫాను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం బంద్ పెట్టడం దారుణం. మైనార్టీల కోసం పెట్టిన బడ్జెట్ లో 25 శాతం నిధులు కూడా ఖర్చు చేయలేదు. ముస్లిం యువత, మహిళలకు స్వయం ఉపాధి కల్పించేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు తీసుకువచ్చింది.



కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని పట్టించుకోవడం లేదు అని వ్యాఖ్యానించారు.

బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి ఈద్ ముబారక్ చెప్పేందుకు వస్తారని, మైనార్టీల బడ్జెట్ ఎందుకు ప్రభుత్వం ఖర్చు చేయడం లేదని ఆయనను ప్రశ్నించండని పిలుపునిచ్చారు. పోచారం శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ లో చేరి ప్రభుత్వానికి అడ్వైజర్ అయ్యారని, ఆయన ఏం సలహాలు ఇస్తున్నారో ప్రశ్నించాలని అన్నారు. మైనార్టీ గురుకులాలు కేసీఆర్ హయాంలో ఎలా ఉన్నాయి.. ఎప్పుడు ఎలా ఉన్నాయో పోచారం శ్రీనివాస్ రెడ్డి ని ప్రశ్నించాలని అని చెప్పారు. బాన్సువాడకు సాగునీళ్లు రావడం లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని, కానీ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి మాత్రం ఏం పట్టనట్టు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.

కాగా, ప్రభుత్వం విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు కూడా విడుదల చేయడం లేదని, కొన్ని రోజుల్లోనే విద్యా సంవత్సరం ప్రారంభం కాబోతుందని, ప్రభుత్వం వెంటనే ఫీ రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలవుతున్నా ఫీ రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ లకు ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదని ఎండగట్టారు. ఉమ్మడి రాష్ట్రంలో కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వం రూ.1,800 కోట్లు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెట్టి పోతే కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక మొదట ఆ బకాయిలు క్లియర్ చేసి విద్యార్థులకు ఇబ్బంది కలుగకుండా చర్యలు తీసుకున్నారని, పోచారం శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వంతో మాట్లాడి విద్యార్థులకు బకాయిలు ఇప్పించాలని సూచించారు. కేసీఆర్ షాదీ ముబారక్ కింద రూ.లక్ష మాత్రమే ఇస్తున్నారు... కాంగ్రెస్ ను గెలిపిస్తే రూ.1.60 లక్షలతో పాటు తులం బంగారం ఇస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని, మరి 15 నెలల్లో ఏ ఒక్కరికైనా రూ.1.60 లక్షలతో పాటు తులం బంగారం ఇచ్చారా? అని అడిగారు 15 నెలల్లో లక్షా 50 వేల కోట్లు అప్పులు చేసినా తులం బంగారం ఇవ్వలేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పాల్గొన్నవారు బాజిరెడ్డి గోవర్ధన్, బాన్సువాడ మున్సిపల్ వైస్ చైర్మన్ జుబేర్, బీఆర్ఎస్ నాయకులు మొచ్చి గణేష్, సాయిబాబా, ఎజాజ్, రజాక్, సంపత్ గౌడ్, అయోషా ఫాతిమా, చాకలి సాయిలు, శివ సూరి , ఎండి ఆపోర్జ్ తదితరులు పాల్గొన్నారు

## ఎంఎంటీఎస్‌లో యువతిపై అత్యాచారయత్నం

(మొదటి పేజీ తరువాయి)

చెప్పానని చెప్పింది. బాధితురాలు ఆ వ్యక్తి తనని వదిలిపెట్టడేమో.. ఏమైనా చేస్తాడేమోనని భయంతో ట్రైన్ లో నుంచి దూకేసినట్లు తెలిపిందని ఎస్పీ (%ర్రా%) అన్నారు. దూకేసిన తర్వాత స్పృహ కోల్పోయానని, ఆసుపత్రికి వచ్చాక స్పృహలోకి వచ్చానట్లు చెప్పిందని తెలిపారు. బాధితురాలు నిందితుడిని గుర్తు పట్టలేనని చెబుతుందని, కానీ అతడు ట్రైన్ ఎక్కిన ప్రాంతం గుర్తుందని చెప్పినట్లు తెలిపారు. దీని ప్రకారంగా విచారణను ముమ్మరం చేశామని చెప్పారు. ప్రస్తుతం యువతి ప్రాణాపాయ స్థితి నుంచి బయటపడిందని అన్నారు. నాలుగు ప్రత్యేక దళాలు ఏర్పాటు చేసి నిందితుడి కోసం గాలిస్తున్నట్లు ఆమె తెలిపారు.

**అసలేం జరిగిందంటే..** అనంతపురం జిల్లాకు చెందిన యువతి (23) మేడ్చల్‌లో ఓ ప్రైవేట్ సంస్థలో ఉద్యోగం చేస్తోంది. తన సెల్‌ఫోన్ మరమ్మతు కోసం సికింద్రాబాద్‌కు వెళ్లి పని ముగించుకొని ఎంఎంటీఎస్‌లో మేడ్చల్‌కు బయలుదేరింది. మహిళల కోచ్‌లో ఆమె ఎక్కింది. ఆ బోగీలో ఉన్న మరో ఇద్దరు మహిళలు ఆల్వాల్ స్టేషన్‌లో దిగిపోయారు. బోగీలో యువతి ఒక్కరే ఉండగా ఓ యువకుడు (25) ఆమెపై అత్యాచారయత్నానికి ఒడిగట్టాడు. అతడి నుంచి తప్పించుకునేందుకు బాధితురాలు రైలు నుంచి బయటకు దూకేసింది. కొంపల్లి సమీప ప్రాంతంలోని రైలు బ్రిడ్జి వద్ద కిందపడి గాయాలపాలైన ఆమెను గాంధీ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.కాగా, బాధితురాలిని బీజేపీ కేంద్రమంత్రి బండి సంజయ్ ఫోన్లో పరామర్శించారు. ప్రస్తుతం గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితురాలి ఆరోగ్యంపై బండి సంజయ్ ఆరా తీశారు. బాధిత యువతికి మెరుగైన వైద్యం అందించాలని కేంద్రమంత్రి బండి సంజయ్ ఆదేశించడంతో బీజేపీ నేతలు స్పందించి ఆమెను యశోద ఆసుపత్రికి తరలించారు.ఈ సందర్భంగా బీజేపీ నేతలు మాట్లాడుతూ.. ఇలాంటి ఘటనలు జరగడం దురదృష్టకరమన్నారు. బాధిత యువతికి బీజేపీ అండగా ఉంటుందన్నారు.

## విద్యార్థుల ఆత్మహత్యల నివారణకు నేషనల్ టాస్క్‌ఫోర్స్.. ?

విద్యార్థులు ఆత్మహత్య చేసుకోవడానికి గల కారణాలపై విచారణ చేపట్టాలని జస్టిస్ జె బి పార్దివాలా, జస్టిస్ ఆర్ మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం పోలీసులను ఆదేశించింది. ఉన్నత విద్యాసంస్థల్లో విద్యార్థుల మానసిక ఆరోగ్య సమస్యలను పరిష్కరించేందుకు, ఆత్మహత్యలను నివారించేందుకు 'నేషనల్ టాస్క్‌ఫోర్స్'ను ఏర్పాటు చేయాలని న్యాయస్థానం అధికారులకు ఆదేశాలు జారీ చేసింది."విద్యార్థుల భద్రత, శ్రేయస్సు కోసం చర్యలు తీసుకునే బాధ్యత ప్రతి విద్యాసంస్థపై ఉంది. కాబట్టి క్యాంపస్ పరిధిలో ఆత్మహత్య వంటి ఏదైనా దురదృష్టకర సంఘటన జరిగినప్పుడు యాజమాన్యం వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చి.. ఎఫ్ఐఆర్ నమోదు చేయాలి. అది వారి ప్రాథమిక విధి. దీనికి పోలీసులు కూడా సరైన సమయంలో స్పందించి వేగంగా చర్యలు తీసుకోవాలి" అని ధర్మాసనం పేర్కొంది. విద్యార్థులు మానసిక కుంగుబాటు, ఒత్తిడికి లోనవ్వకుండా వివిధ కార్యక్రమాలు నిర్వహించడం, సామాజిక సంస్థలతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం మొదలైన చర్యలు చేపట్టాలని సూచించింది.


# సంపన్నులు-పేదలను ఒకే చోటకు చేర్చడమే లక్ష్యం

**అందుకోసం పీ-4 విధానాన్ని రూపొందించాం**

**మొదటి దశలో 20 లక్షల కుటుంబాలకు ప్రయోజనం**

**2029 నాటికి పేదరికాన్ని నిర్మూలించాలనేదే సంకల్పం**

**ఏపీ సీఎం చంద్రబాబు**



**అమరావతి:** సంపన్నులు-పేదలను ఒకే చోటకు చేర్చడమే లక్ష్యంగా పీ-4 విధానాన్ని రూపొం దించినట్లు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. అ విధానంలో భాగస్వాములు కావడానికి ఎన్నారైలతో సహా ఎవరైనా స్వచ్ఛందంగా ముందుకు రావొచ్చన్నారు. ఈ విధానం అమలు ప్రక్రియలో అండగా నిలిచేవారిని మార్గదర్శిగా, లబ్ధిపొందే కుటుంబాలను బంగారు కుటుంబాలుగా వ్యవహరిస్తామన్నారు. పీ-4 విధానంపై సచివాలయంలో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఈ విధానం అమలు తీరుపై సీఎం స్పష్టత ఇచ్చారు.పీ4 అమల్లో భాగంగా.. తొలుత గ్రామ, వార్డు సభల ద్వారా లబ్ధిపొందే కుటుంబాల జాబితా రూపొందిస్తారు. మొదటి దశలో 20 లక్షల కుటుంబాలకు ప్రయోజనం చేకూరనుందని సీఎం తెలిపారు. 2029 నాటికి పేదరికాన్ని నిర్మూలించాలనేదే సంకల్పంగా ప్రభుత్వం ముందుకెళ్తోందన్నారు. ఉగాది పండుగ రోజు అమరావతిలో పీ-4 విధానాన్ని ప్రారంభించనున్నట్లు సీఎం చెప్పారు. పేదరిక నిర్మూలన కోసం ఈ కార్యక్రమం నిరంతరం కొనసాగుతూనే ఉంటుందని, ఈ కార్యక్రమానికి ప్రభుత్వ పథకాలకూ ఎలాంటి సంబంధం లేదని చంద్రబాబు తెలిపారు.

# నోటీసులు ఇవ్వడానికి వెనకడుగు !

### మేడం సంతకాలు కాలేదంటున్న న్యాక్ సిబ్బంది.!

### శృతి మించిన సెక్షన్ ఆఫీసర్, అసిస్టెంట్ ఆగడాలు.!

### ప్రభుత్వ జీతాలు తీసుకుంటూ బద్ధకస్తులుగా మారిన అధికారులు.!








**హైదరాబాద్ : మార్చి 24 (పీపుల్స్ న్యూస్)**
ప్రభుత్వ అధికారులుగా వేతనాలు తీసుకుంటూ వారి విధులను నిర్వర్తించడంలో కొందరు బద్ధకస్తులుగా మారారని ఆరోపణలు ఉన్నాయి. సెక్షన్ 19 యూసఫ్ గూడ కార్యాలయంలో ప్రభుత్వ పనులు కంటే వ్యక్తిగత ఆదాయం కోసం ఉరుకులాడుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇక టౌన్ ప్లానింగ్ విభాగంలో అయితే అక్రమ నిర్మాణాలకు నోటీసులు ఇచ్చేందుకు వెనకడుగు వేస్తున్నారు. మా మేడం సంతకాలు ఇంకా పెట్టలేదు,





సంతకాలు అయిన వెంటనే నోటీసులు అందజేసేందుకు ప్రయత్నిస్తామంటూ న్యాక్ ఇంజనీర్ బహిరంగంగానే వివరణ ఇస్తున్నారు. బాధ్యత కలిగిన అధికారులుగా వ్యవహరించాల్సిన తీరు ఇది కాదని ప్రజలు మండిపడుతున్నారు.

**ఒక్క నిర్మాణానైనా సీజ్ చేశారా..?**
సర్కిల్ 19 యూసఫ్ గూడా పరిధిలో అనేక అక్రమ నిర్మాణాలు యదేచ్ఛగా కొనసాగుతున్నాయి. టౌన్ ప్లానింగ్ అధికారులు వాటిని గుర్తించి అడపాదడపా నోటీసులు ఇస్తున్నప్పటికీ నిర్మాణదారులు మాత్రం పనులను కొనసాగిస్తూనే ఉన్నారు. ఒకటి రెండు నోటీసులతో అధికారులు సరిపెట్టుకోవడంతో అప్పటికే నిర్మాణాలు పూర్తయి గృహప్రవేశాల సైతం జరుగుతున్నాయి. ఈ ప్రాంతంలో అసలు ఒక్క అక్రమ నిర్మాణాన్ని ఐనా ఎందుకు టౌన్ ప్లానింగ్ అధికారులు సీజ్ చేయడం లేదని ప్రజలు మండిపడుతున్నారు. అసలు టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణాన్ని గుర్తించి సీజ్ చేసే అధికారం టౌన్ ప్లానింగ్ అధికారులకు ఉందనే విషయం వారికి తెలుసు కూడా ఎందుకు మౌనం వహిస్తున్నారు. కేవలం అక్రమ నిర్మాణాలు దగ్గర నుండి పెద్ద ఎత్తున అక్రమ సంపాదన ఉండటంతోనే సీజ్ చేసేందుకు వెనుకడుగు వేస్తున్నట్లు తెలుస్తుంది.

**శృతిమించిన సెక్షన్ ఆఫీసర్, ఆయన అసిస్టెంట్.**
తాను సర్కిల్ 19 లో కేవలం 3 నెలల నుండి విధులు నిర్వహిస్తున్నామని చెప్పుకుంటూ ఆయనకి అండగా 19 సర్కిల్ టౌన్ ప్లానింగ్ విభాగంలో గతంలో పనిచేసిన ఓ ప్రైవేట్ వ్యక్తిని దగ్గర పెట్టుకుని ఇష్టానుసారంగా వసూలుకు పాల్పడుతున్నారని ఆరోపణలు ఉన్నాయి. తనకేం తెలియదు అంటున్నప్పటికీ, ఇప్పటికే ఆ ఇరువురుపై క్షేత్రస్థాయిలో నిర్మాణదారులు, ప్రజలు మండిపడుతున్నారు. తాము పేదవాళ్ళ మన చెప్పిన వినిపించుకోకుండా తమను కలవాలని ఒత్తిడి చేస్తున్నట్లు సమాచారం. భార్గవి ఆసుపత్రి సమీపంలో ఐదంతస్తుల భవనంపై పెంట్ హౌస్ నిర్మించారు. పేరుకే పెంట్ హౌస్ గాని 80% నిర్మాణం జరిగింది. ఇక శ్రీరామ్నగర్ బస్తీలోనైతే సెల్లార్ తో పాటు ఐదు అంతస్తులు నిర్మాణం. మధురానగర్ లో అనుమతులకు మించి అక్రమ నిర్మాణం వీటిపై చర్యలు తీసుకోవడం లో నిర్లక్ష్యం వహిస్తున్నారు.
ప్రభుత్వ వేతనాలు తీసుకుంటూ ప్రభుత్వానికి మేలు జరిగేలా పనిచేయాల్సిన అధికారులు ఇలా అడ్డదారుల్లో అక్రమ సంపాదనకు అలవాటు పడటం సమంజసం కాదని ప్రజలు హెచ్చరి స్తున్నారు.



# రోజురోజుకు విస్తరిస్తున్న ఇటుక బట్టి

## అధికారులు పర్యవేక్షించేర్ తప్ప చర్యలు ఎక్కడ..?

## కార్మికుల ప్రాణాలతో ఆటలాడుకుంటున్న వ్యాపారి.!

**కుత్బుల్లాపూర్ : మార్చి 24 (పీపుల్స్ న్యూస్)**
ప్రభుత్వ స్థలంలో అక్రమంగా ఇటుకల బట్టిలను ఏర్పాటు చేసి ప్రజల ప్రాణాలతో ఇటుక బట్టి వ్యాపారులు చెలగాటమాడుతున్నప్పటికీ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. సుదూర ప్రాంతాల నుండి బతుకు తెరువుకు వలస కార్మికులుగా జీవితాలు వెల్లదీస్తున్న వారికి ఎలాంటి వసతులు కల్పించకుండా దుమ్ము ధూళిలోనే నివాసాలు ఏర్పాటు చేశాడు. అనేకమంది చంటి పిల్లల సైతం శ్వాస కోస వ్యాధులతో సతమతమవుతున్నట్లు ప్రజలు పేర్కొంటున్నారు.



**అధికారులు పర్యవేక్షణ ఒకే ... మరి చర్యలు.**
గతంలో పీపుల్స్ న్యూస్ కథనానికి స్పందించిన రెవెన్యూ అధికారులు చర్చి గాగిల్లపూర్ నుండి దుండిగల్ ప్రాంతం, కోతి నూరు చెరువు దగ్గర ఏర్పాటు చేస్తున్న ఇటికల బట్టిలను రెవెన్యూ అధికారులు తనిఖీలు చేశారు. అయితే అదే సమయంలో ఇటుకుల బట్టీలను ఈ ప్రాంతం నుంచి తరలించాలని ఆర్డీవో ఆదేశించినట్లు





తెలిసింది. కానీ ఇంతవరకు సదరు వ్యాపారి మాత్రం తాను ఇక్కడ నుండి కదలను అన్నట్లు భీష్మంచి కూర్చున్నట్లు తెలుస్తుంది. అధికారులు కూడా మరో మారు ఈ ప్రాంతంపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రభుత్వ స్థలంలో వ్యాపారం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజల కోరుతున్నారు.

**కలుషితమవుతున్న చెరువు..?**
చెరువుకు ఆనుకొని ఇటుకుల బట్టి నిర్వహించడం వలన సహజ సిద్ధమైన చెరువు కాలుష్య కోరల్లో చిక్కుకొని ప్రమాదం ఉందని ప్రజలు గుర్తు చేస్తున్నారు.

బట్టీల నుండి పెద్ద ఎత్తున చెత్త చెరువులోకి వదులుతున్నట్లు ప్రజల ఆరోపిస్తున్నారు. రకరకాల రంగులు, ధాన్యం పొట్టు కట్టెలు, ఇతర కెమి కల్స్ వంటివి చెరువులో చేరుతున్నాయని మండిపడు తున్నారు. దీనివలన చెరువులో మీరు తాగేందుకు వచ్చే గేదలు, మేకలు అనారోగ్యం బారిన పడటం ఖాయమని ప్రజల ముందస్తుగా పేర్కొంటున్నారు. ఇప్పటికైనా బాధ్యత కలిగిన అధికారులుగా అక్రమంగా నిర్వహిస్తున్న ఇటుక బట్టీలను ఈ ప్రాంతం నుండి తొలగించి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

# రింగ్ బస్తీలో అక్రమ నిర్మాణం

**- పట్టించుకోని టౌన్ ప్లానింగ్ అధికారులు..**
**అధికారులకు ముడుపులు**
**- అందుకే ఆకాశానికి తాకుతున్న అంతస్థులు..**
**- ఎటువంటి అనుమతులు లేని అక్రమ నిర్మాణం.**



**కుత్బుల్లాపూర్ : మార్చి 24 (పీపుల్స్ న్యూస్)**
జగద్గిరిగుట్ట డివిజన్ , గాజులరామారం సర్కిల్ 26 పరిధిలో రింగ్ బస్తీలో 4-53-288 అనే ఇంటి నెంబర్లో ఓ ప్రబుద్ధుడు ఎలాంటి అనుమతులు లేకుండానే ఏకంగా 5 అంతస్తులు నిర్మాణం చేశాడు. బాధ్యతను మరచి ఇలా అక్రమ నిర్మాణం చేయడంపై స్థానిక ప్రజలు మండిపడుతున్నారు. చిన్న చిన్న బస్తీలలో ఇన్ని అంతస్తులు నిర్మాణం చేయడం వలన, తాగునీటి సమస్య, డ్రైనేజీ సమస్యలు ఎదురవుతాయని ప్రజల మండిపడుతున్నారు. ఇదిలా ఉండగా రింగు బస్తీలో ఉండే ఈ నిర్మాణంపై పట్టణ ప్రణాళిక విభాగ అధికారులు దృష్టి పెట్టకపోవడం మరింత విభాగంగా మారింది. అయితే కొందరు స్థానిక ప్రజలు చెబుతున్న వివరాలు మేరకు అధికారులకు పెద్ద మొత్తంలో ముడుపులు అందడం వలన మాత్రమే అధికారులు మౌన మంత్రం వహిస్తున్నారని ప్రజల ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు ఈ నిర్మాణం పై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# గురువులకు సన్మానం చేసిన ఎస్ పి - రమేష్






**ములుగు ప్రతినిధి మార్చి 23(పీపుల్స్ న్యూస్)** వెంకటాపూర్( రామప్ప) వెంకటాపూర్ zpss పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థి దండుగుడం రమేష్ నేడు ఎస్పీ స్థాయిలో నాటి గురువులకు ఆదివారం హన్మకొండ హరిత కాన్ఫరెన్స్ హాలులో జరిగిన కార్యక్రమంలో సన్మానం చేసి సత్కరించారు. దండుగుడం రమేష్ కు గత మూడు నెలల క్రితం ఎస్పీ గా పదోన్నతి లభించి సందర్భంగా 1986- 87 పదవతరగతి బ్యాచ్ కు చెందిన మిత్ర బృందం ఆదివారం సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ రమేష్ తన గురువులు అయిన హిందీ పండిట్ సర్దార్ పాషా,పియిటి రాజ నరసయ్య,తెలుగు పండిట్ రామాచారి లకు శాలువాలతో సన్మానం చేసి వారిని సత్కరించారు.అంతరం ఎస్పీ రమేష్ కు క్లాస్మేట్స్ మిత్ర బృందం శాలువాలతో సన్మానం చేసి మెమెంటో జ్ఞాపికను అందచేసారు ఈ సందర్భంగా ఎస్పీ రమేష్ మాట్లాడుతూ తనకు జన్మనిచ్చిన తల్లిదండ్రులకు,పుట్టిన ఊరుకు, చదువుకున్న పాఠశాలకు, విద్యాబోధన చేసిన గురువులకు రుణపడి ఉంటానని అన్నారు.చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. తాను ఈ స్థాయికి ఎదగడానికి నా తల్లిదండ్రులు, విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులు కారణమని కొనియాడారు. ఒక మారుమూల గ్రామీణ ప్రాంత పాఠశాలలో చదువుకున్న తాను దేశంలో అత్యున్నత సర్వీస్ లలో ఒకటైన ఐపీఎస్ స్థాయికి ఎదగడం అంటే గురువులు నేర్పిన పట్టుదల, దీక్ష కారణమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు చంటి.భద్రయ్య, శివశంకర్, శ్రీనాథ్, వీరేందర్, ఏస్. రాజయ్య, శ్రీనివాస్, రఘు, కురెళ్ల రాజయ్య,విద్యాసాగర్, సమ్మరావు, లక్ష్మ రెడ్డి, కోటయ్య, వేణుగోపాల్, నూనె రవి, ఫరీద్, నాగేందర్ రెడ్డి, రాజేంద్ర ప్రసాద్ ,కరుణ శ్రీ, రమ, నవీన, వనమాల తదితరులు పాల్గొన్నారు.

# ములుగు జీపీలో ఇష్టారాజ్యం..!

**-నోటీసు ఇవ్వకుండానే షాపులకు వేలం**
**- మూడు షాపులకు రూ.2లక్షలపైనే బకాయిలు**
**- జీపీలో పాత పాలకవర్గం ఆధిపత్యం**
**- పట్టించుకోని స్పెషల్ ఆఫీసర్**
**- జాతీయ రహదారిపై ఒక్కరోజు రైడింగ్**





**ములుగు ప్రతినిధి మార్చి 24 (పీపుల్స్ న్యూస్)**
ములుగు మేజర్ గ్రామపంచాయతీలో గత పాలకవర్గం ఆధిపత్యం కొనసాగుతోంది.. అనధికార ఆర్డర్లతో పొరుగు జీపీ పరిధిలోని వారికి ఉపాధి కల్పిస్తున్నారు. గ్రామపంచాయతీకి ఆదాయం సమకూర్చే కమేళా, తైబజార్ లకు పబ్లిక్ సమాచారం లేకుండానే వేలం వేశారు. అదేవిధంగా ములుగులోని గాంధీ విగ్రహం ఆనుకొని ఉన్న ఐదు షాపులకు సైతం వేలం వేయడంలోనూ అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అందులో మూడు షాపులకు సంబంధించి ఒక్కో షాపు వారు సుమారు రూ.2లక్షల నుంచి రూ.3లక్షల వరకు బకాయి ఉన్నట్లు తెలుస్తోంది. సర్పంచ్ ల కాలం పూర్తయిన నేపథ్యంలో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతుండగా ములుగులో మాత్రం ఆవిధానం కనిపించడంలేదు.



**- 20ఏళ్లుగా జీపీకి చెందిన షాపులకు లేని వేలం..**
ములుగులో గాంధీ విగ్రహం వద్ద గల జీపీకి సంబంధించిన ఐదు షాపులకు సుమారు 20ఏళ్ల నుంచి వేలం వేయలేదు. ఈ ఏడాది ఈనెల 22న మొదటిసారి వేలం వేయగా అందుకు సంబంధించిన నోటీసు ప్రజలకు ఇవ్వలేదనే ఆరోపణలున్నాయి. వేలంలో అన్ని షాపులకు ఒకే విధానంలో వేలం వేయాల్సి ఉండగా మూడు షాపులకు వేలం వేసి రెండు షాపులకు వేలం వేయలేదు. గతంలో నిర్వహించే యజమానులకే షాపులను కట్టబెట్టారు. ఈ విధానంపై పంచాయతీ ఆఫీసర్లపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఐదు షాపుల్లోని మూడు దుకాణాలకు ఒక్కో షాపు రూ.3లక్షల లోపు కిరాయిలు పెండింగ్ ఉన్నట్లు సమాచారం. అయితే ఈ షాపుల వేలానికి సంబంధించి పబ్లిక్ నోటీసు ఇవ్వాల్సిన పంచాయతీ అధికారులు కేవలం ఒక పేపరుకు చిన్నపాటి యాడ్ ఇచ్చి వదిలేశారు. పౌర సమాచార శాఖ ద్వారా ప్రజలకు వేలంకు సంబంధించిన సమాచారం ఇవ్వాల్సి ఉన్న జీపీ అధికారులు అందుకు విరుద్ధంగా నడుచుకున్నట్లు తెలుస్తోంది. ఈ వేలంపాటకు గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ హాజరు కావాల్సి ఉన్న కేవలం డీపీవో, ఎంపీవో, ఈవోల ఆధ్వర్యంలోనే తూతూ మంత్రంగా వ్యవహరించారు. అదేవిధంగా ఐదు షాపుల వేలంకు సంబంధించి షాపుల యజమానులకు సైతం సమాచారం ఇవ్వకపోవడం దారుణం.

**- పంచాయతీ ఆఫీసర్లపై పాత పాలకవర్గం ఆధిపత్యం..** ములుగు గ్రామపంచాయతీలో పొరుగు జీపీకి చెందిన వారిని ఉద్యోగులుగా చేర్చుకుంటున్నారని, పాత పాలకవర్గంలోని కొందరు జీపీ అధికారులపై ఆధిపత్యం చెలాయిస్తూ తమకు అనుకూలమైన వారికి జీపీలో ఉద్యోగ అవకాశాలు ఇప్పిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. సర్పంచ్ ల కాలం ముగిసినా ఇప్పటికీ కొందరు తమ పెత్తనం చెలాయిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. పన్నుల వసూళు,, ఇంటి నిర్మాణాలకు అనుమతులు, సంత నిర్వహణ, జీపీ పరిధిలో చేపట్టే ప్రతీ పనికి గత పాలకవర్గ ప్రతినిధులు తమ ఆధిపత్యం ఉండేలా హుకుం జారీ చేస్తున్నట్లు తెలుస్తోంది. కొందరు జీపీ ఉద్యోగులను, శానిటేషన్ సిబ్బందిని తమ వ్యక్తిగత అవసరాలకు ఇప్పటికీ ఉపయోగించుకుంటున్నట్లు విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

**- ఎన్హెచ్ ప్లాట్ ఫాం ఆక్రమణలపై చర్యలేవి.?**
ములుగులోని జాతీయ రహదారికి ఇరువైపుల బాటసారులు నడిచేందుకు జీపీ అధికారులు ఒక్కరోజు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. కొందరు ఏర్పాటు చేసుకున్న బోర్డులు, సామాగ్రిని ట్రాక్టర్లో వేసుకొని వెళ్లారు. తిరిగి అవే బోర్డులు ములుగులో ప్రత్యక్షమవుతున్నాయి. మసీదు, బస్టాండ్, ఏరియా ఆస్పత్రి సమీపంలో ప్లాట్ ఫాంలు వ్యాపార అడ్డాలుగా మారుతున్నాయి. కొందరు మాత్రం బోర్డులను అడ్డంగా పెడుతూ బాటసారులు నడిచేందుకు వీలు లేకుండా వ్యవహరిస్తున్నారు. ఇదేమని అడిగితే ఎక్కడ చెప్పుకుంటారో చెప్పుకోండంటూ తేల్చి చెబుతున్నారు. ఈ విషయంపై పలుమార్లు జీపీ అధికారులకు విన్నవించినా ఒక్కరోజు మురిపంగా రైడ్ నిర్వహించి వదిలేశారనే విమర్శలున్నాయి. ములుగు జీపీపై వేలంపాటలు, ఇతర వ్యవహారాలపై వస్తున్నా ఆరోపణలపై ఉన్నతాధికారులు, స్పెషల్ ఆఫీసర్ స్పందించి చర్యలు తీసుకోవాలని, వేలంపాటను పబ్లిక్ నోటీసు ఇప్పించి మళ్లీ నిర్వహించాలని పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# జిల్లా ప్రజలకు అందుబాటులో 210 చలి వేంద్రాలు

**ప్రతి గ్రామ పంచాయితీలో ఒక్కటే,**
**మేజర్ గ్రామ పంచాయితీలలో 3 నుండి 5 చలి వేంద్రాలు ఏర్పాటు**
**జిల్లా పంచాయితి అధికారి దేవ్ రాజ్.**










**ములుగు ప్రతినిధి మార్చి 24 ( పీపుల్స్ న్యూస్)**
రాష్ట్ర పంచాయతీ రాజ్ ప్రిన్సిపాల్ సెక్రటరీ, కమిషనర్, జిల్లా కలెక్టర్, ములుగు ఆదేశాల మేరకు ములుగు జిల్లాలో ఎండ తీవ్రత దృష్ట్యా ప్రతి గ్రామ పంచాయతీ లలో చలి వేంద్రాలు ప్రజలకు అందుబాటులో ఉండే ప్రదేశాలలో ఏర్పాటు చెయ్యడం జరిగిందని జిల్లా పంచాయితీ అధికారి దేవ్ రాజ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల ప్రకారం మండుతున్న ఎండల సమయంలో ప్రజలు తమ అవసరాలు నిమిత్తం బయటికి వెళ్లినప్పుడు తాగు నీటికి ఇబ్బంది ఏర్పడకుండా చలివేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ప్రజలు చలివేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.అదేవిధంగా జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ, ఆదేశాల మేరకు మూగజీవుల కోసం, పక్షులు కోసం, కోతుల కోసం ప్రత్యేకంగా నీటి తోట్లు, ప్లాస్టిక్ టబ్స్ కలిపి మొత్తం 360 త్రాగు నీటి తోట్ల ను ఏర్పాటు చెయ్యడం జరిగిందని ఆయన తెలిపారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలి

**అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్.మహేందర్**








**ములుగు ప్రతినిధి మార్చి 24 (పీపుల్స్ న్యూస్)**ప్రజావాణిలో ఫిర్యాదు చేసే దరఖాస్తులను నిర్లక్ష్యం చేయకుండా సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ రెవిన్యూ సి. హెచ్. మహేందర్ జి. ఆయా శాఖల అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రెవిన్యూ సి. హెచ్.మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఆర్డిఓ వెంకటేష్ లతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించారు. ప్రజావాణికి మొత్తం 27 దరఖాస్తులు వచ్చాయి. అత్యధికంగా రెవిన్యూ భూమి సమస్యల పై 8 దరఖాస్తులు, ఇతర శాఖల కార్యాలయాలకు సంబంధించినవి 19 దరఖాస్తులు వచ్చాయి.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజావాణిలో న్యాయం చేయాలని కలెక్టర్ ఎదుట ఓ దళితుడు ఆవేదన

**-పేరుకే ప్రజావాణి మాత్రమేనని, ప్రజలకు అధికారులు జవాబుదారీగా ఉండటం లేదని నిరాశ వ్యక్త పరిచిన భూమి కోల్పోయిన బాధితుడు.**



**ములుగు ప్రతినిధి మార్చి 24( పీపుల్స్ న్యూస్)**ములుగు మండలం, కాసిం దేవిపేట గ్రామానికి చెందిన కవ్వంపెల్లి స్వప్న, వైఫ్ ఆఫ్ అనిల్ కుమార్ లకు అత్తగారు బండారుపల్లి గ్రామానికి చెందిన మాసపాక బిక్షపతి కూతురికి పసుపు కుంకుమల కింద 348 సర్వే నంబర్ గల భూమిలో ఎకరం 10 గుంటలలో గిఫ్ట్ కింద 26 గుంటలు ఇవ్వనైనది. ఇట్టి భూమిలో గత ప్రభుత్వం ఐటీడీఏ, జి సిసి పెట్రోల్ బంకునకు తీసుకొనగా, అట్టి భూమి గురించి రెండు, మూడు సంవత్సరాల నుండి ప్రజావాణిలో మొర పెట్టుకున్నప్పటికీ గత కలెక్టర్ ఫ్లాటు ఉద్యోగం ఇస్తానని హామీ ఇచ్చినప్పటికీ న్యాయం జరగట్లేదని, ఇట్టి విషయాన్ని స్థానిక మంత్రి దృష్టికి కూడా తీసుకెళ్లగా వీరికి న్యాయం చేయండి అని కలెక్టర్ కి రాసినప్పటికీ జాప్యం చేస్తున్నారని, ప్రభుత్వాలు వస్తున్నాయి పోతున్నాయి కానీ, అధికారులు వస్తున్నారు పోతున్నారు గానీ మాకు న్యాయం జరగట్లేదు అని ఎస్సీ ఎస్టీ కమిషన్ ఎదుట విన్నవించుకోగా వీరికి సత్వరమే న్యాయం చేయాలని కలెక్టర్ గారికి ఆదేశాలు జారీ చేసినప్పటి కూడా న్యాయం జరగడం లేదని వాపోయారు. ఆ బంకు పక్కన ఖాళీ స్థలం మాకు ఇప్పించాలని వేడుకున్నప్పటికీ, ఆ స్థలం ఖాళీగా ఉండడంతో బొచ్చు సమ్మయ్య నర్సాపూర్ గ్రామానికి చెందిన అతను భూ కబ్జాకు గురి చేస్తున్నాడనీ అతనిపై చట్టపరమైన చర్య తీసుకోవాల్సిందిగా బాధితుడు కలెక్టర్ ఎదుట వాపోయాడు. సత్వరమే మాకు న్యాయం చేయాలని విన్నవించుకున్నారు.

## లక్నవరం ముంపు గ్రామాలకు ఎస్సారెస్పీ సాగునీరు ఇవ్వాలని జిల్లా అదనపు కలెక్టర్ కు వినతి పత్రం

**తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం**







**ములుగు ప్రతినిధి మార్చి 24( పీపుల్స్ న్యూస్)** ములుగు మండలంలోని లక్నవరం ముంపు గ్రామాలైన రాయినిగూడెం. పంచాయత్కలపల్లి. కొత్తూరు దుబ్బగూడం పెగడపల్లి లాలయగూడెం. జగ్గన్నగూడెం అంకన్న గూడెం సర్వాపూర్ ఖన్నాయిగూడెం. గ్రామాలకు ఎస్సారెస్పీ సాగునీరు ఇవ్వాలని అదనపు కలెక్టర్ కు వినతి పత్రం ఈరోజు 24 మూడు 2025. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ములుగు జిల్లా కమిటీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి అంజాద్ పాషా పాల్గొని మాట్లాడుతూ ములుగు మండలంలోని ఏజెన్సీ గ్రామాలైన లక్నవరం ముప్పు గ్రామాలకు ఎస్సారెస్పీ సాగునూరు ఇచ్చి గిరిజన ఇతర పేద రైతులను ఈ ఆసంగి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేసినారు. సుమారు ఈ లోతట్టు గ్రామాలలో సుమారు 4000 ఎకరాల్లో వరి మొక్కజొన్న సాగు చేసినారు. వరి మొక్క జొన్న పంటలు ఎండిపోయే దశలో ఉన్నాయి అన్నారు. కావున నీటిపారుదల శాఖ అధికారులు. ప్రభుత్వం జోక్యం చేసుకొని లక్నవరం ముంపు రైతాంగమును ఆదుకోవాలని డిమాండ్ చేసినారు. సుమారు 20 రోజులపాటు లక్నవరం ముంపు గ్రామాల రైతులకు సాగునీరు ఎస్సారెస్పీ కాల ద్వారా అందించాలని ప్రభుత్వం డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నాయకులు చవిటి నారాయణ మంకిడి కృష్ణ ఆగమైన సాంబయ్య గొంది సాంబయ్య ఆగబోయిన పోతాయా. కొజ్జా పాపయ్య నాగయ్య డబ్బా కట్ల సాంబయ్య చెరుకుల రాజు దానసరి సాంబయ్య తవిటి సమ్మయ్య కవిటి స్వామి వంక సురేష్ అక్కల పోషాలు దొమ్మటి రాజేందర్ అక్కల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు. ఎస్సారెస్పీ నీళు కావాలని కలెక్టర్ కార్యాలయం ముందు కూడా నిరసన తెలియజేయడం కూడా జరిగింది.

## తెలంగాణ భక్తులకు శ్రీవారి దర్శనాలు ప్రారంభం తొలిరోజు ఎంతమందో తెలుసా

**తిరుమల:**కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వరుడిని తెలంగాణ నుంచి వచ్చే భక్తులు సిఫార్సు లేఖలపై దర్శించుకునే విషయంలో అడ్డంకులన్నీ తొలగిపోయాయి. దీంతో ముందుగా చెప్పినట్లే టీటీడీ ఇవాళ్టి నుంచి తెలంగాణ నుంచి సిఫార్సు లేఖలతో వస్తున్న భక్తులకు శ్రీవారి దర్శన భాగ్యాన్ని కల్పిస్తోంది. తిరుమలకు తెలంగాణ భక్తులు వెళ్లే విషయంలో అక్కడి సీఎం రేవంత్ రెడ్డి తాజా వ్యాఖ్యల నేపథ్యంలో వీరి దర్శనాలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.తెలంగాణా ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలపై మొదటిరోజు శ్రీవారిని భక్తులు దర్శనం చేసుకున్నట్లు టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు ఇవాళ ఓ ట్వీట్ చేశారు. తొలిరోజు 550 నుండి 600 మంది వరకు తెలంగాణా లెటర్స్ పై విఐపీ బ్రేక్ దర్శనాలను కల్పిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. శ్రీవారి దర్శనభాగ్యం కల్పించిన సీఎం చంద్రబాబు, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు గారికి ఉన్నతాధికారులకు భక్తులు ధన్యవాదాలు తెలిపినట్లు ఆయన పేర్కొన్నారు. మంచి దర్శనం, వసతి కల్పిస్తున్న టీటీడీ అధికారులకు భక్తులు కృతజ్ఞతలు తెలుపుతున్న వీడియోను కూడా ఆయన షేర్ చేశారు.తెలంగాణా ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలపై మొదటిరోజు శ్రీవారిని దర్శనం చేసుకున్న భక్తులుతొలిరోజు 550 నుండి 600 మంది వరకు తెలంగాణా లెటర్స్ పై విఐపీ బ్రేక్ దర్శనాలు కేటాయించిన టీటీడీవాస్తవానికి తెలంగాణ ప్రభుత్వ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలపై శ్రీవారి దర్శనానికి భక్తుల్ని టీటీడీ అనుమతించే సంప్రదాయం ఎప్పటి నుంచో ఉంది. కానీ ఈసారి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వీటిని నిలిపేసింది. ఆ తర్వాత తెలంగాణ ప్రభుత్వ సంప్రదింపుల తర్వాత దీన్ని పునరుద్దరించింది. ఇప్పుడు వారానికి రెండు రోజుల్లో ఇలా సిఫార్సు లేఖలపై దర్శనాలకు టీటీడీ అనుమతిస్తోంది. ఆదివారం, సోమవారం సిఫార్సు లేఖలను తీసుకుని, సోమ, మంగళవారాలు భక్తులకు స్వామి వారి దర్శనం కల్పించనుంది. అది కూడా ఒక ప్రజా ప్రతినిధి ఒక సిఫార్సు లేఖను మాత్రమే అనుమతించనుంది. ఒక లేఖపై ఆరుగురికి మించకుండా శ్రీవారి దర్శనం కల్పించనుంది.

# లేటు వయసులో ఆ ప్రపంచ కుబేరుడి మరో పెళ్లి

**ఇటలీ :**మనవళ్లు, మునిమనవళ్లు తిన్నా తరగని ఆస్తి సంపాదించాడు. అమెరికా నుంచి ఇండియా దాకా 'అమెజాన్'ను బ్రాండ్ లా తీర్చిదిద్దాడు. ఒక రోజు వ్యాపారానికే కోట్లు వచ్చిపడుతాయి. అంత డబ్బుతోనే ప్రపంచ కుబేరుల్లో టాప్ 10లో జెఫ్ బెజోస్ ఉన్నారు. ఈ అమెజాన్ అధినేతకు అన్నీ ఉన్నాయి. కానీ విడాకులతో భార్య లోటు ఏర్పడింది. అందుకే 61 ఏళ్ల వయసులో మరో పెళ్లికి రెడీ అయ్యాడు ఈ కుబేరుడు.. కోటీశ్వరుడు మరీ.. ఎన్నైనా పెళ్లి చేసుకుంటాడు అంటూ అందరూ కామెంట్స్ చేస్తున్నారు.పపంచంలోనే రెండో అత్యంత సంపన్నుడు, ప్రముఖ ఈ-కామర్స్ దిగ్గజం అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్ మరోసారి వివాహ బంధంలోకి అడుగుపెట్టబోతున్నట్లు తెలుస్తోంది. 2023లో తన ప్రియురాలు లారెన్ శాంచెజ్‌తో నిశ్చితార్థం చేసుకున్న ఆయన త్వరలోనే ఆమెను పెళ్లాడనున్నారని సమాచారం. అంతర్జాతీయ మీడియా కథనాల ప్రకారం.., ఈ వేసవిలో ఇటలీలో వీరి వివాహ వేడుక అంగరంగ వైభవంగా జరగనుంది.వెనిస్ నగరంలో ఈ వేడుక జరగనుందని తెలుస్తుండగా, మరికొన్ని వర్గాలు మాత్రం బెజోస్‌కు ఇటలీ తీరంలో ఉన్న 500



మిలియన్ డాలర్ల విలువైన విలాసవంతమైన నౌకలో జూన్‌లో వివాహం జరగవచ్చని పేర్కొంటున్నాయి. గత ఏడాది ఫ్రాన్స్‌లో విహారయాత్రకు వెళ్లిన సమయంలో బెజోస్ లారెన్‌కు దాదాపు 2.5 మిలియన్ డాలర్ల (భారత కరెన్సీలో సుమారు రూ. 21 కోట్లు) విలువైన గులాబీ రంగు వజ్రాల ఉంగరం ఇచ్చి ప్రపోజ్ చేసినట్లు అప్పట్లో వార్తలు వచ్చాయి.54 ఏళ్ల లారెన్ శాంచెజ్ గతంలో జర్నలిస్టుగా పనిచేశారు. ప్రస్తుతం ఆమె పలు దాతృత్వ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారు. బెజోస్ - లారెన్ 2018 నుండి డేటింగ్ చేస్తున్నట్లు సమాచారం. అయితే వారి సంబంధం 2019 వరకు బహిరంగంగా వెల్లడి కాలేదు. అదే సంవత్సరం జెఫ్ బెజోస్ తన భార్య మెకంజీ స్కాట్‌తో 25 ఏళ్ల వైవాహిక బంధానికి ముగింపు పలుకుతూ విడాకులు తీసుకున్నారు. వారికి నలుగురు పిల్లలు ఉన్నారు. లారెన్‌తో తన బంధం అధికారికంగా వెల్లడించే వరకు బెజోస్ విడాకుల ప్రక్రియ పూర్తి కాలేదు.మరోవైపు, లారెన్ శాంచెజ్‌కు గతంలో పాట్రిక్ వైట్‌సెల్‌తో వివాహం జరిగింది. వారికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. అంతేకాకుండా ఆమెకు మాజీ ఎన్ఎఫ్ఎల్ ఆటగాడు టోనీ గోంజలెజ్‌తో ఒక కుమారుడు కూడా ఉన్నాడు.
ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఈ జంట వివాహం గురించిన వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఇటలీలోని అత్యంత రమణీయమైన ప్రదేశాలలో ఒకటైన వెనిస్‌లో లేదా ఆయన విలాసవంతమైన నౌకలో వీరి వివాహం ఎలా జరగనుందో చూడటానికి అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ వేడుకకు సంబంధించిన మరిన్ని అధికారిక ప్రకటనలు త్వరలోనే వెలువడతాయని భావిస్తున్నారు.

# మనుషులంత తెలివైనవి.. డాల్ఫిన్ల క్యూరియాసిటీ 'క్రూ డ్రాగన్'



**హైదరాబాద్:**ఫ్లోరిడా తీరానికి సమీపంలోని నీలిరంగు సాగర జలాల్లో ఒక అద్భుత దృశ్యం ఆవిష్కృతమైంది. భారత సంతతికి చెందిన సునీతా విలియమ్స్‌తో సహా నలుగురు వ్యోమగాములను సురక్షితంగా భూమికి చేర్చిన క్రూ డ్రాగన్ వ్యోమనౌక మెల్లగా సముద్రంలో దిగింది. ఆ వ్యోమనౌకను ఒడ్డుకు తీసుకురావడానికి వేగంగా దూసుకొస్తున్న స్పీడ్‌బోట్ల సందడి మొదలైంది. ఇంతలో ఊహించని అతిథులు అక్కడికి చేరుకున్నారు. అవే ఒక డాల్ఫిన్ల గుంపు..ఆ నీటి గుర్రాలు ఉత్సాహంగా క్రూ డ్రాగన్ చుట్టూ తిరుగుతూ గెంతుతూ సందడి చేశాయి. వాటి మెరిసే చర్మాలు సూర్యకాంతిలో తళతళలాడుతుండగా, అవి వ్యోమనౌకను పరిశీలిస్తున్నట్లుగా కనిపించాయి. స్పీడ్‌బోట్లు దగ్గరవుతుంటే వాటి ముందు దూసుకుపోతూ తమదైన శైలిలో స్వాగతం పలికాయి. ఆ దృశ్యం అక్కడున్న వారందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది.
డాల్ఫిన్లు ఎప్పుడూ అంతే! అవి సంఘజీవులు, చాలా తెలివైనవి. కొత్తగా ఏదైనా కనిపిస్తే వాటికి చూడాలనే కుతూహలం ఎక్కువ. అందుకే సముద్రంలో నౌకలు వెళుతుంటే వాటిని అనుసరిస్తూ, వాటితో ఆడుకుంటూ ఉంటాయి. ఈసారి అంతరిక్షం నుంచి వచ్చిన ఒక వింత నౌకను చూడటానికి అవి ఎంతగానో ఆసక్తి చూపించాయి.స్పీడ్‌బోట్లు వేగంగా కదులుతుండటంతో వాటి ముందుభాగంలో నీటి అలలు ఏర్పడ్డాయి. వాటిని 'బౌ వేవ్' అంటారు. డాల్ఫిన్లకు ఆ అలల మీద ప్రయాణించడం అంటే చాలా సరదా. అది వారికి ఒక రకమైన సర్ఫింగ్ లాంటిది. పెద్దగా కష్టపడకుండానే ఎక్కువ దూరం ప్రయాణించవచ్చు. అందుకే ఆ డాల్ఫిన్ల గుంపు ఆడుతూ పాడుతూ ఆ అలల వెంట సాగిపోయింది. వాటిలో కొన్ని డాల్ఫిన్లు అయితే ఆ ఒత్తిడి తరంగంలో తమకు అనువైన స్థానం కోసం ఒకదానితో మరొకటి పోటీ పడుతున్నట్లుగా కనిపించాయి. ముఖ్యంగా బాటిల్‌నోస్ డాల్ఫిన్లు ఇలా బౌ వేవ్‌లో ప్రయాణించడానికి చాలా ఇష్టపడతాయి.
క్రూ డ్రాగన్ ల్యాండింగ్ సమయంలో నీటిలో ఏర్పడిన అలజడి, ఆ తర్వాత స్పీడ్‌బోట్ల హడావుడి ఆ డాల్ఫిన్ల దృష్టిని ఆకర్షించి ఉండవచ్చు. వాటి వెంట సునాయాసంగా ప్రయాణించాలనే ఉద్దేశంతోనే అవి అక్కడికి వచ్చి సందడి చేసి ఉంటాయి.
ఈ డాల్ఫిన్ల ప్రవర్తన కొత్తేమీ కాదు. అనాదిగా సముద్రాల్లో వేగంగా ప్రయాణించే నౌకలను డాల్ఫిన్లు అనుసరించడం మానవులు గమనిస్తూనే ఉన్నారు. ప్రాచీన గ్రీకు నావికులు అయితే డాల్ఫిన్లను పవిత్రమైన జీవులుగా భావించేవారు. సముద్ర దేవుడైన పొసైడాన్‌కు అవి దూతలుగా వచ్చేవని, తమకు అదృష్టాన్ని కలిగిస్తాయని నమ్మేవారు. కష్టమైన సముద్ర ప్రయాణాల్లో అవి తమను కాపాడతాయని వారి విశ్వాసం.
కొందరు శాస్త్రవేత్తలు మరో కారణం కూడా చెబుతున్నారు. బోట్లు సృష్టించే అలజడి వల్ల చేపలు, ఇతర చిన్న సముద్రజీవులు భయపడి అటూఇటూ పరుగులు తీస్తాయి. అప్పుడు డాల్ఫిన్లకు వాటిని వేటాడటం సులువు అవుతుంది. అందుకే డాల్ఫిన్లు నౌకలను వెంబడిస్తుంటాయని వారు అంటారు.కానీ ఆ రోజు ఫ్లోరిడా తీరంలో కనిపించిన డాల్ఫిన్ల ఉత్సాహం చూస్తుంటే, అవి కేవలం సరదాగా విహరించడానికి, తమ కుతూహలాన్ని తీర్చుకోవడానికే వచ్చాయని అనిపించింది. ఆ అంతరిక్ష నౌకను, దానిని తీసుకెళ్లడానికి వచ్చిన స్పీడ్‌బోట్లను చూసి అవి ఎంతగానో ఆనందించాయి.డాల్ఫిన్లు నిజంగా ప్రత్యేకమైన జీవులు. క్షీరదాలైనప్పటికీ అవి నీటిలో జీవిస్తాయి. తమ పిల్లలకు పాలిచ్చి పెంచుతాయి. గుంపులుగా కలిసి ఉంటాయి. ఒక్కో గుంపులో కొన్ని డజన్ల డాల్ఫిన్లు ఉంటాయి. కొన్నిసార్లు వేల సంఖ్యలో కలిసిపోయి 'సూపర్‌పాడ్'గా ఏర్పడతాయి. అప్పుడు అవి కలిసి వేటాడుతాయి. చేపల్లా కాకుండా డాల్ఫిన్లు నీటి అడుగున ఊపిరి పీల్చుకోలేవు. ఆక్సిజన్ కోసం అవి తరచూ నీటి ఉపరితలానికి రావాల్సి ఉంటుంది.నిద్రపోయే సమయంలో కూడా డాల్ఫిన్లు చాలా తెలివిగా ప్రవర్తిస్తాయి. వాటి మెదడులోని ఒక భాగం విశ్రాంతి తీసుకుంటుంటే, మరో భాగం చుట్టూ ఏం జరుగుతుందో కనిపెడుతూ ఉంటుంది. ప్రమాదం వస్తే వెంటనే మేల్కొంటాయి. అంతేకాదు, డాల్ఫిన్లు ఒకదానికొకటి ప్రత్యేకమైన పేర్లతో పిలుచుకుంటాయి. ఆ పేర్లు ఈలల్లాంటి శబ్దాల రూపంలో ఉంటాయి.ఆ రోజు క్రూ డ్రాగన్ చుట్టూ సందడి చేసిన డాల్ఫిన్ల గుంపు కూడా తమదైన శైలిలో ఆనందం వ్యక్తం చేసింది. సునీతా విలియమ్స్‌తో సహా ఆ నలుగురు వ్యోమగాములు సురక్షితంగా భూమికి చేరుకోవడం ఒక గొప్ప విషయం. ఆ క్షణాన్ని మరింత ప్రత్యేకంగా మార్చాయి ఆ డాల్ఫిన్ల సందడి. ఆ దృశ్యం ఎప్పటికీ అందరి మదిలో ఒక మధురమైన జ్ఞాపకంగా నిలిచిపోతుంది. సముద్రపు లోతులనుంచి వచ్చిన ఆ ప్రత్యేక అతిథులు తమ ఉనికితో ఆ ల్యాండింగ్‌కు ఒక అద్భుతమైన ముగింపునిచ్చారు.


# సెగ్మెంట్ ముచ్చట: ఆ ఎమ్మెల్యేలు హాట్ బ్రో

**నరసరావుపేట:**ఏపీలో ఎమ్మెల్యేల తీరు ఒక్కొక్క చోట ఒక్కొక్క విధంగా ఉండడం గమనార్హం. అన్ని వేళ్లూ ఒకేలా ఉండన ట్టుగా.. టీడీపీ, జనసేన ఎమ్మెల్యేలు కూడా అలానే ఉన్నారు. కొన్నినియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు ఇష్టాను సారంగా వ్యవహరిస్తున్నారు. దీంతో వివాదాలకు వారు కేరాఫ్‌గా మారుతున్నారు. తిరువూరు ఎమ్మెల్యే కొలిక పూడి శ్రీనివాసరావు ఈ జాబితాలో ముందున్నారు. ఈ వరుసలోనే నరసరావుపేట ఎమ్మెల్యే చదల వాడ అరవిందబాబు కూడా చేరిపోయారు.ఇక, మరికొన్ని నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు పైకి శాంత స్వభావులుగా ఉన్నా.. చాపకింద నీరులా సొమ్ము లు పోగేసుకుంటున్నారు. వీరిని ప్రశ్నించే నాయకులు కూడా లేకపోవడం గమనార్హం. ఎవరైనా ప్రశ్నిస్తే.. వారికి కూడా అంతో ఇంతో ముట్టజెప్పి.. దారిలోకి తెచ్చుకుంటున్నారు. ఈ జాబితాలో విజయవాడ కు చెందిన ఓ ఎమ్మెల్యే పేరు జోరుగా వినిపిస్తోంది. ఇక, అనంతపురం నేతల విషయానికి వస్తే.. ఆధిపత్య రాజకీయాలకు పెద్దపీట వేస్తున్నారు.నియోజకవర్గాల్లో తమ మాటే చెల్లుబాటు కావాలని చాలా మంది నేతలు తపిస్తున్నారు. దీంతో వారి కారణంగా నిరంతరం.. నియోజకవర్గాల్లో అధికార-విపక్ష నాయకుల మధ్య, అధికార-అధికార నాయకుల మధ్య కూడా రగడ తెరమీదికి వస్తోంది. ఇదిలావుంటే.. ఒకరిద్దరు ఎమ్మెల్యేల తీరు మరింత భిన్నంగా ఉంది. వారు తినరు.. ఎవరినీ తిననివ్వరు.. అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. ఇది మంచి పరిణామమే అయినప్పటికీ.. ఎక్కడో తేడా కొట్టి.. ఎమ్మెల్యేలు రోడ్డున పడుతున్నారు.కడప ఎమ్మెల్యే మాధవీ రెడ్డి ఈ జాబితాలోకే వస్తున్నారు. కానీ, ఆమెకు అధికారులు ఎవరూ సహకరించడం లేదని తెలుస్తోంది. అవినీతి ఎవరు చేసినా ఊరుకునేది లేదని మాధవీ రెడ్డి చెబుతున్నారు. దీంతో అధి కార పార్టీకే చెందిన కొందరు నేతల



ప్రాజెక్టులు అనుమతులకు నోచుకోక ఇబ్బందులు పడుతున్నారు. ఇక, గతంలో ఫైర్‌బ్రాండ్ ముద్ర వేసుకున్న చింతమనేని ప్రభాకర్ వంటివారు.. ఇప్పుడు ప్రజలకు చేరువ అవుతున్నారు. ఇలా.. ఎమ్మెల్యేల తీరు.. వ్యవహార శైలి కూడా ఒక్కొక్క చోట ఒక్కొక్క విధంగా ఉండడం గమనార్హం.

# ఖతార్ లో టెక్ మహీంద్రా ఉద్యోగి అరెస్టు..



**గుజరాత్ :**గుజరాత్ కు చెందిన ఒక ఐటీ ఉద్యోగి ఖతార్ లో పని చేస్తున్నాడు. ఆయన్నుఅక్కడి పోలీసులు డేటా చౌర్యం కేసులో అరెస్టు చేశారు. ఇదంతా జరిగి మూడు నెలలు కావటం.. ఇటీవల అతడి తల్లిదండ్రుల పుణ్యమా అని విషయం బయటకు రావటం.. ఆ అంశంపై వారు పోరాడుతున్న వేళలో.. సంస్థ స్పందించిన వైనం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. అరెస్టు జరిగి మూడు నెలలు తర్వాత టెక్ మహీంద్రా సంస్థ ఈ విషయాన్ని బయటకు వెల్లడించటం గమనార్హం. కష్టసమ యంలో తమ ఉద్యోగికి.. వారి కుటుంబానికి తాము మద్దతుగా ఉంటామని టెక్ మహీంద్రా హామీ ఇచ్చింది. ఈ అంశంపై తాజాగా ఖతార్ లోని భారత రాయబారి కార్యాలయం స్పందించింది. ఇంతకూ అసలేం జరిగిందన్న అంశానికి సంబంధించి బాధితుడు తల్లి చెప్పిన వివరాల్ని చూస్తే.. ఆమె కొడుకు అమిత్ గుప్తా ఖతార్ లోని టెక్ మహీంద్రా కంపెనీలో మేనేజర్ గా విధులు నిర్వర్తిస్తున్నారు. డేటా చౌర్యం ఆరోపణలతో తన కొడుకును ఖతార్ పోలీసులు జనవరి 1న అదుపులోకి తీసుకున్నారు. 48 గంటల పాటు నీళ్లు.. ఆహారం ఇవ్వకుండా తీవ్ర ఇబ్బందులకు గురి చేశారు. మూడు నెలలుగా దోహాలో బంధించి ఉంచారన్న ఆమె.. 'నా కొడుకు నిర్దోషి. ఎవరో కావాలనే తప్పుడు కేసులో అతడ్ని ఇరికించారు. సంస్థలో ఎవరో తప్పు చేస్తే ఖతార్ - కువైట్ రీజియన్ కు హెడ్ స్థానంలో ఉన్న నా కొడుకును ఎలా అరెస్టు చేస్తారు? ఈ విషయాన్ని ఎవరూ కూడా మాకు చెప్పే ప్రయత్నం చేయలేదు. గడిచిన కొద్ది రోజులుగా మాకు మా అబ్బాయి ఫోన్ చేయటం లేదు. దీంతో అనుమానం వచ్చిన అతడి స్నేహితుడికి ఫోన్ చేస్తే అసలు విషయం తెలిసింది' అని జరిగిన వివరాల్ని వెల్లడించారు.తమ కొడుకును అరెస్టు చేశారన్న విషయం తెలిసినంతనే తాము దోహాకు వెళ్లి ఎంబసీ అధికారుల్ని కలిశామని.. అయినా లాభం లేకపోయిందన్నారు. తమ కొడుకును విడిపించేందుకు సాయం కోసం వడోదర ఎంపీ హేమాంగ్ జోషిని సాయం కోరగా.. ఆయన ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతానని హామీ ఇచ్చారన్నారు. ఈ అంశంపై భారత విదేశాంగ అధికారులు మాట్లాడుతూ.. గుప్తా అరెస్టుపై ఖతార్ విదేశాంగ శాఖతో చర్చలు జరుపుతున్నామని.. అతడ్ని విడుదల చేసేందుకు అన్ని విధాలుగా ప్రయత్నాలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ అంశంపై టెక్ మహీంద్రా స్పందిస్తూ.. తమ ఉద్యోగితో తమకు మంచి సంబంధాలు ఉన్నాయని.. ఉంటామన్న హామీ ఇచ్చింది.

# పంజాబ్ మతబోధకుడి గురించి తెలిస్తే నోట మాట రాదంతే

**పంజాబ్ :**ఒక వైరల్ చూసిన తర్వాత.. గుడ్డిగా నమ్మినోళ్ల విషయంలో ఒక మతబోధకుడి తీరుకు ఒళ్లు మండటంతో పాటు.. ఇలాంటివారిపై కఠినంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్న భావన వ్యక్తమవుతోంది. పంజాబ్ లోని జలంధర్ కు చెందిన ఒక మతబోధకుడి చేష్టలు షాకింగ్ గా మారాయి. అతడిపై లైంగిక ఆరోపణలతో పాటు.. మోసం చేశారన్న ఫిర్యాదును పోలీసులు అందుకున్నారు. తన ఆఫీసుకు వచ్చిన వారిపై తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేయటం.. వారిపై వస్తువుల్ని విసిరేయటంతో పాటు.. చేయి చేసుకునే వైనం చూస్తే.. వీడు అసలు మత బోధకుడేనా? అన్న సందేహం కలుగకమానదు. ఇంతకూ ఇతగాడి పేరేమిటో చెప్పలేదు కదా? అతడి పేరు బాజిందర్ సింగ్.ఒక జాట్ కుటుంబంలో పుట్టిన ఈ పంజాబ్ వ్యక్తి.. పదేళ్ల క్రితమే మగబోధకుడిగా మారాడు. జలంధర్.. మొహాలిలలో ప్రార్థనా మందిరాల్ని ఏర్పాటు చేసిన ఇతగాడికి స్వల్ప వ్యవధిలో సోషల్ మీడియాలో లక్షలాది పాలోవర్లు ఉన్నారు. అయితే.. ఇతడి పాపులార్టీకి తగ్గట్లే బోలెడన్ని నేరారోపణలు ఇతడిపై తరచూ వస్తుంటాయి. తనను ఈ మతబోధకుడు వేధింపులకు గురి చేసినట్లుగా కపుర్తలాకు చెందిన 22 ఏళ్ల మహిళ పోలీసులకు కంప్లైంట్ చేశారు.2017 నుంచి 2022 వరకు అతడి ప్రార్థనా మందిరాలకు తాను వెళ్లేదానినని.. తన తల్లిదండ్రులతో వెళ్లిన సమయంలో తన మొబైల్ నెంబరును తీసుకున్నాడని చెప్పారు. అప్పటి నుంచి తనకు ఫోన్లు చేసి ఇబ్బంది పెట్టేవాడని.. ఆదివారాల్లో తన క్యాబిన్ కు పిలిపించుకొని ఒంటరిగా కూర్చోబెట్టేవాడని.. ఆ టైంలో చాలా అసభ్యకరంగా ప్రవర్తించేవాడని పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై పోలీసులు కేసు నమోదు చేసి విచారిస్తున్నారు.లైంగిక వేధింపులతో పాటు.. డబ్బులు తీసుకొని తిరిగి ఇవ్వలేదన్న ఆరోపణలు ఉన్నాయి. తన కుమార్తె ఆరోగ్యాన్ని బాగు చేస్తానని డబ్బులు తీసుకొని మోసం చేసినట్లుగా మరో కేసు కూడా ఇతడిపై



ఉంది. తాజాగా తన ఆఫీసులో తీవ్ర ఆగ్రహాన్ని ప్రదర్శించటం.. టేబుల్ మీద ఉన్న బ్యాగుల్ని సందర్శకుల పైకి విసిరేయటం.. చెంప మీద కొట్టటంతో పాటు.. మహిళా భక్తురాలిపై కూడా చేయి చేసుకోవటం.. వాటికి సంబంధించిన వీడియో వైరల్ కావటంతో.. ఈ మతబోధకుడి వ్యవహారం మరోసారి చర్చకు వచ్చిందని చెప్పాలి.

# జనసేన ఎమ్మెల్యేల బాధ అదేనా



**విజయవాడ :**జనసేనకు చెందిన ఎమ్మెల్యేలు రహస్యంగా భేటీ అయ్యారు అన్న వార్తలు ఏపీ రాజకీయాల్లో కలవరం రేపుతున్నాయి. ఇంతకీ వారు ఈ విధంగా ఎందుకు సీక్రెట్ మీటింగ్ పెట్టుకున్నారు. ఈ మీటింగ్ అజెండా ఏమిటి వారి సమస్యలు ఏమిటి అసలు వారికి కావాల్సింది ఏమిటి అన్న చర్చ అయితే సాగుతోంది.ఇదిలా ఉంటే ఏపీ శాసనసభ సమావేశాలు ముగిసీ ముగియడంతోనే జనసేన ఎమ్మెల్యేలు అంతా కలసి విజయవాడలో ఈ మీటింగ్ పెట్టుకున్నారని అంటున్నారు. ఈ సమావేశంలో జనసేన నంబర్ టూ నాయకుడు మంత్రి అయిన నాదెండ్ల మనోహర్ కూడా హాజరయ్యారని తెలుస్తోంది.ఆయనకే ఈ విషయాలు అన్నీ జనసేన ఎమ్మెల్యేలు చెప్పుకున్నారని అంటున్నారు. తన నియోజకవర్గాలలో తగిన గౌరవం లేదని తమ మాట ఏ మాత్రం చెల్లుబాటు కావడం లేదని ఎమ్మెల్యేలుగా తాము ఉత్సవ విగ్రహాలుగా మిగిలి పోతున్నామని జనసేన ఎమ్మెల్యేలు వాపోయినట్లుగా చెబుతున్నారు.తాము ప్రాతినిధ్యం వహించే నియోజకవర్గాలలో టీడీపీ ఇంచార్జిలు ఉన్నారని వారిదే హవాగా సాగుతోందని అధికారుల వద్ద వారి మాటే చెల్లుతోందని కూడా చెప్పుకుని ఆవేదన వ్యక్తం చేశారని అంటున్నారు. జనసేన బలంగా ఉన్న చోట టీడీపీ ఎమ్మెల్యేలుగా నెగ్గిన వారు అక్కడ తమదే అంతా అన్నట్లుగా వ్యవహరిస్తున్నారని, కానీ జనసేన ఎమ్మెల్యేలు ఉన్న చోట మాత్రం టీడీపీ ఇంచార్జిలదే పెత్తనం అంటే ఇదెక్కడి న్యాయం అని అంటున్నారు.నిజంగా ఈ విధంగా జరుగుతోందా అంటే జనసేనలో ఉన్న సీనియర్ నేతలు మాజీ మంత్రులు ఎమ్మెల్యేలుగా నెగ్గి కూడా ఏమీ చేయలేని స్థితిలో ఉన్నారు. ఉత్తరాంధ్రాలో చూస్తే అలాగే ఉంది. ఒక మాజీ మంత్రి జనసేన టికెట్ మీద ఎమ్మెల్యే అయ్యారు. కానీ అక్కడ అంతా టీడీపీ ఇంచార్జిదే పెత్తనంగా సాగుతోంది అని అంటున్నారు.ఇంకో వైపు చూస్తే మాజీ మంత్రిగా పనిచేసిన ఒక టీడీపీ నేత నియోజకవర్గం మారారు కానీ తన సొంత సీటులో జనసేన ఎమ్మెల్యే గెలిచినా తనదే చెల్లుబాటు కావాలని చూస్తున్నారు అని అంటున్నారు. ఇక గోదావరి జిల్లాలలోనూ ఇదే రకమైన వాతావరణం ఉందిట.దాంతో వారంతా ఈ విషయం మీద అధినాయకత్వం జోక్యం చేసుకుని సరి దిద్దకపోతే తాము ఇబ్బందులో పడతామని అంటున్నారుట. ఇదిలా ఉంటే ఈ సీక్రెట్ మీటింగ్ జరిగింది అన్న ప్రచారం ఉంది కానీ దాని మీద బయటపడి మాట్లాడేందుకు మాత్రం ఎమ్మెల్యేలు నిరాకరిస్తున్నారు. ఇక జనసేన అధినాయకత్వానికి ఈ విషయాలు అన్నీ తెలియచేసి ఒక మంచి పరిష్కారం కోసం వారు కోరుకుంటున్నారుట.

# నాకేం తెలియదు.. చావే శరణ్యం అంటున్న డిబార్ అయిన టెన్త్ స్టూడెంట్

**నల్గొండ జిల్లా :**నల్గొండ జిల్లా నకిరేకల్ లో పదవ తరగతి పరీక్ష పత్రం లీక్ అయిన వ్యవహారం తెలుగు రాష్ట్రాల్లో హాట్ టాపిక్ గా మారింది. స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల పరీక్షాకేంద్రంలో ప్రశ్నాపత్రం లీక్ అయ్యింది. గోడ దూకి పరీక్షా కేంద్రంలోకి ప్రవేశించిన కొంతమంది వ్యక్తులు ప్రశ్నాపత్రాన్ని ఫొటో తీసుకుని వెళ్లారు. ఆపై జవాబులను జిరాక్స్ తీయించి పరీక్ష రాస్తున్న కొందరు విద్యార్థులకు అందించే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలోనే పోలీసులు వారిని పట్టుకున్నారు.ఈ వ్యవహారంలో విద్యార్థినిని డిబార్ చేయగా.. పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్ మెంటల్ ఆఫీసరును విధుల నుంచి తప్పించారు. అయితే పేపర్ లీక్ ఘటనలో తనకు ఏ పాపం తెలియదని విద్యార్థిని బల్లెం ఝాన్సీలక్ష్మీ వాపోతుంది. ఎగ్జామ్ సెంటర్ లో కిటికీ పక్కన కూర్చుని పరీక్ష రాస్తుండగా.. ఇద్దరు యువకులు తనను బెదిరించి ఫోటో తీసుకున్నారని చెబుతోంది. ప్రశ్నాపత్రం




చూపించకపోతే రాయితో కొడతామని బెదిరించారని వెల్లడించింది. అందుకే ఆ సమయంలో భయం వేసి, ఏం చేయాలో అర్థం కాక క్వశ్చన్ పేపర్ చూపించానని చెప్పింది. పేపర్ ను ఫొటో తీసుకుని యువకులు అక్కడి నుంచి వెళ్లిపోయారని వివరించింది. పక్కన ఉన్నవారు కూడా ఏం కాదులే చూపించు అన్నారని.. ఇందులో తన ప్రమేయం ఏమిలేదని కన్నీటి పర్యంతం అవుతోంది. దయచేసి తనను పరీక్ష రాసేందుకు అనుమతించాలని.. ఎవరో చేసిన దానికి తనను బలి చేయొద్దంటూ వేడుకుంటుంది. దయచేసి మళ్లీ పరీక్షలు రాసే అవకాశం కల్పించాలని కోరుతుంది. పరీక్షల్లో చూసి రాయాల్సిన అవసరం 5 తనకు లేదని విద్యార్థిని ఝాన్సీ లక్ష్మి స్పష్టం చేసింది.ఎగ్జామ్ రాయనియ్యకపోతే తనకు చావే శరణ్యం అంటూ ఆవేదన వ్యక్తం చేస్తోంది.

తమ కూతు రుని పరీక్ష రాయనివ్వాలని విద్యార్థిని తల్లిదండ్రులు సైతం కోరు తున్నారు. కూలీ పనులు చేసుకుంటూ బిడ్డను చదివి స్తున్నామ ని.. తన భవిష్యత్తును అంధకారం చేయొద్దని వేడుక ుంటు న్నారు. ఇక ఈ ఘటనలో పోలీసులు 11 మందిపై కేసు నమో దు చేయగా.. ఇప్పటికే ఆరుగురిని అరెస్ట్ చేసినట్లు సమాచారం.

# హైదరాబాద్ ఎంఎంటీఎస్ రైలులో యువతిపై అత్యాచారయత్నం

**హైదరాబాద్ :**హైదరాబాద్ పరిధిలో మరో దారుణం చేసుకుంది. ఎంఎంటీఎస్ రైలులో యువతిపై అత్యాచార యత్నం కలకలంగా మారింది. సికింద్రాబాద్-మేడ్చల్ వెళ్లే ఎంఎంటీఎస్ రైలులో ఈ ఘటన చోటు చేసుకుంది. తప్పించుకునే క్రమంలో రైలు నుంచి బయటకు దూకిన యువతికి తీవ్ర గాయా లయ్యాయి. స్థానికులు గుర్తించి వెంటనే 108కు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న సిబ్బంది క్షతగాత్రురాలిని గాంధీ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.సికింద్రాబాద్ రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం చోటు చేసుకుంది. సికింద్రాబాద్ నుంచి మేడ్చల్ వెళ్లే ఎంఎంటీఎస్ రైలులో యువతిపై అత్యాచారయత్నం ఘటన వెలుగులోకి వచ్చింది. రైలు బోగీలో ఒంటరిగా ఉన్న యువతిపై ఓ యువకుడు అత్యాచారానికి యత్నించడంతో తప్పిం చుకునే క్రమంలో రైలు నుంచి బయటకు దూకిన యువతికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, మేడ్చల్?లోని ఓ వసతి గృహంలో ఉంటూ



ప్రైవేట్?గా పని చేస్తున్న ఓ యువతి (23) ఈ నెల 22వ తేదీ సాయంత్రం మేడ్చల్ రైల్వేస్టేషన్?కు వెళ్లి అక్కడి నుంచి ఎంఎంటీఎస్ ట్రైన్?లో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్?కు చేరుకుంది.ఆ యువతి తన సెల్?ఫోన్ రిపేరింగ్ చేయించుకుని తిరిగి సికింద్రాబాద్ రైల్వేస్టేషన్?కు వచ్చింది. ఎంఎంటీఎస్?లో మేడ్చల్ కు మహిళల కోచ్?లో బయలుదేరింది. అప్పటికే ఆ బోగీలో ప్రయాణిస్తు న్న ఇద్దరు మహిళలు మార్గమధ్యంలోని అల్వాల్ రైల్వే స్టేషన్?లో దిగిపోయారు. అనంతరం ఆ కోచ్?లో ఆమె ఒక్కరే మిగిలిపోయారు. ఇది గమనించిన ఓ యువకుడు (25) ఆమె వద్దకు వచ్చి అత్యాచా రయత్నానికి పాల్పడ్డాడు. అతడి నుంచి తప్పించుకునే ప్రయత్నంలో యువతి నడుస్తున్న రైలు నుంచి బయటకు దూకేసింది.కొంపల్లి సమీప ప్రాంతంలోని రైలు బ్రిడ్జి వద్ద రైలు నుంచి కింద పడి, గాయపడి ఉన్న ఆమెను గుర్తించిన స్థానికులు 108కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వటం తో ప్రథమ చికిత్స అందించి ఆమెను చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. బాధితురాలి వద్ద నుంచి స్టేట్?మెంట్?రికార్డు చేసిన పోలీసులు, ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# హైడ్రా పేరుతో దందా చేస్తే జైలుకే హైడ్రా చీఫ్ రంగనాథ్ వార్నింగ్



**హైదరాబాద్:** హైడ్రా పేరుతో ఇక సెటిల్‌మెంట్లు చేస్తే ఊరుకునేది లేదని హైడ్రా కమిషనర్ రంగనాథ్ హెచ్చరించారు. వంశీరామ్ బిల్డర్స్‌పై ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి చేసిన ఫిర్యాదు అందిందని తెలిపారు. ఈ విషయంపై చర్యలు ప్రారంభించినట్లు చెప్పారు. నేడు ఆయన తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ, ఒక్క వంశీరామ్ బిల్డర్స్ మాత్రమే గాకుండా, రాజ్‌పుష్ప వంటి బిల్డర్స్‌కు కూడా బఫర్ జోన్లలో డంపింగ్ చేశారని రంగనాథ్ తెలిపారు. వారందరికి ఆదేశాలు జారీ చేశామని చెప్పారు. హై డ్రా పేరుతో సెటిల్ మెంట్లు చేసిన వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఇప్పటికే చాలా కేసులు నమోదయ్యాయని అలాంటి అధికారులు ఉంటే ఉద్యోగం నుంచి తొలగిస్తామని రంగనాథ్ వార్నింగ్ ఇచ్చారు.

# బోధన సిబ్బందికి బకాయిలు విడుదల చేయండి కేంద్ర ఆర్థిక మంత్రికి ఈటల వినతి



**న్యూఢిల్లీ :** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం బోధన సిబ్బందికి కేంద్రం నుంచి రావలసిన ఏడవ వేతన సవరణ సంఘం అరియర్స్ ను విడుదల చేయించవలసిందిగా కోరుతూ బిజెపి ఎంపి ఈటెల రాజేందర్ నాయకత్వంలో పార్లమెంట్ సభ్యుల ప్రతినిధి బృందం కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ను కలిసి వినతి పత్రం అందజేశారు.వ్యవసాయ వర్సిటీ బోధన సిబ్బంది ఏడవ వేతన సవరణ సంఘం అరియర్స్ విషయంలో సహకరించమని కోరుతూ, వారికి కేంద్రం నుంచి రావలసిన 17.5 కోట్ల రూపాయలను సెంట్రల్ గ్రాంట్ గా రిలీజ్ చేయాలని విన్నవించారు.

ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ శాస్త్రవేత్తల సంఘం వినతి పత్రాన్ని కూడా జతచేస్తూ నిర్మలా సీతారామన్ కు అందజేశారు. ఆర్థిక మంత్రిని కలసిన బృందంలో ఈటెల తో పాటు ఇతర పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, నగేష్ లు ఉన్నారు.యూనివర్సిటీ బోధన సిబ్బంది కి, సుదీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న ఈ పీ ఆర్ సి ఆరియర్స్ సెంట్రల్ గ్రాంట్ విషయంలో చొరవ తీసుకున్నందుకు ఈటల రాజేందర్ బృందానికి వ్యవసాయ శాస్త్రవేత్తల సంఘం కృతజ్ఞతలు తెలియజేసింది.

# శ్రవణ్ కుమార్ కు ముందస్తు బెయిల్



**న్యూఢిల్లీ :** ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడ శ్రవణ్ కుమార్ కు సుప్రీంకోర్టులో ఊరట లభించింది.. ఈ కేసులో తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ సుప్రీం కోర్టు ఆయన వేసిన పిటిషన్ పై నేడు తుది విచారణ జరిగింది.. ఇరు వర్గాల వాదనలు విన్న అనంతరం కొన్ని షరతులతో ముందస్తు బెయిల్ మంజూరు చేస్తూ ఉత్వర్వులు జారీ చేసింది.. ఈ కేసులో విచారణకు ఎప్పుడు పిలి చినా పోలీసుల ఎదుట హాజరుకావాలని శ్రవణ్ సూచించింది.. ఈ కేసు గురించి ఎక్కడా మాట్లాడవద్దంటూ ఆదేశాలిచ్చింది.. ఈ కేసు విచారణ ప్రారంభమైనప్పటి నుంచి శ్రవణ్ అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు.. అటు తర్వాత ఆయన అమెరికాకు చేరుకున్నారు.. దీంతో ఇప్పటికే ఆయనపై పోలీసులు రెడ్ కార్నర్ నోటీస్ జారీ చేశారు.. ఈ నేపథ్యంలోనే ఆయనకు ముందస్తు బెయిల్ సుప్రీం కోర్టు మంజూరు చేసింది.ప్రభాకర్ రావు బెయిల్ పై విచారణ వాయిదా..ఇక ఈ కేసులో ప్రధాన నిందితుడు ఎస్ఐబీ మాజీ చీఫ్ టి.ప్రభాకర్ రావు బెయిల్ పిటిషన్ విచారణను తెలంగాణ హైకోర్టు రెండు వారాల పాటు వాయిదా వేసింది.. నేడు జరిగిన విచారణలో పేర్కొంది.

# దర్శన వేళలు, వసతి పై పాలక మండలి కీలక నిర్ణయాలు

**హైదరాబాద్:** టీటీడీ పాలక మండలి కీలక నిర్ణయాలు తీసుకుంది. 2025-26వ సంవత్సరం వార్షిక బడ్జెట్‌ను రూ.5258.68 కోట్లతో పాలకమండలి ఆమోదించింది. ముంతాజ్ హోటల్ నిర్మాణానికి కేటాయించిన భూములను రద్దు చేసారు. మన దేశంలోనే కాక ఇతర దేశాల్లో కూడా శ్రీవారి ఆలయాలను నిర్మించాలని నిర్ణయించారు. బ్రేక్ దర్శనాల మార్పు తో పాటుగా భక్తుల వసతి కోసం వసతి సముదాయాల పునరుద్దరణకు నిర్ణయం తీసుకున్నారు. టీటీడీలో అన్యమత ఉద్యోగస్తులను పూర్తిగా తెలిగించాలని నిర్ణయించారు.ముంతాజ్ భూముల రద్దుటీటీడీ పాలకవర్గ నిర్ణయాలను ఛైర్మన్ బీఆర్ నాయుడు వెల్లడించారు. ముంతాజ్ హోటల్ నిర్మాణానికి వేరేచోట భూమి కేటాయించాలని నిర్ణయం తీసుకున్నారు. అలిపిరి వద్ద ఉన్న 35.24 ఎకరాలతో పాటు 15ఎకరాల టూరిజం భూమిని టీటీడీ స్వాధీనం చేసుకొని.. ప్రత్యామ్నాయంగా 50ఎకరాల భూమిని మరో ప్రదేశంలో ప్రభుత్వానికి కేటాయిస్తామని చైర్మన్ బీఆర్ నాయుడు స్పష్టం చేశారు. మన దేశంలోనే కాక ఇతర దేశాల్లో కూడా శ్రీవారి ఆలయాలను నిర్మిస్తామని వెల్లడించారు. శ్రీవాణి ట్రస్టుతో పాటు నూతనంగా ఏర్పాటు చేయబోయే మరో ట్రస్టు ద్వారా వచ్చే విరాళాలతో ఈ ఆలయాలను నిర్మిస్తామని చెప్పారు.ప్రత్యేక కమిటీశ్రీవారి ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా ప్రత్యే కంగా కమిటీని నియమిస్తున్నామని చెప్పా రు. శ్రీవారి ఆస్తులకు సంబంధించి న్యాయస్థానాల్లో పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరగా పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. టీటీడీలో అన్యమత ఉద్యోగస్తులను తొలగిస్తామని ప్రక చారు. దేశంలోని అన్ని రాష్ట్రాల రాజధానుల్లో శ్రీవారి ఆలయాలు నిర్మిస్తామని చెప్పుకొచ్చారు. ఏపీ లో పలు చోట్ల నిలిచిపోయిన దేవాలయాలను పునర్ నిర్మించాలని ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. పోటు కార్మికులకు జీఎస్టీ భారం లేకుండా జీతం రూ.43 వేలు చెల్లించేలా నిర్ణ తీసుకున్నారు. న్స్ సిటీకి టీటీడీ కేటాయించిన 20 ఏకరాల స్థలాలను రద్దు చేశామన్నారు. టీటీడీ ఉద్యోగులకు మూడు నెలలకు ఒక్కసారి సుపథం ద్వారా దర్శనం కల్పిస్తామని ప్రకటించారు.బ్రేక్ దర్శనాల టైమింగ్స్తిరుమలలో లైసెన్స్ లేని హ్యాకర్ల నిర్మూలనకు రెవెన్యూ, విజిలెన్స్ శాఖ ఆధ్వర్యంలో టాస్క్ ర్స్ ఏర్పాటు చేస్తామని అన్నారు. టీటీడీ ఉద్యోగుల నేమ్ బ్యాడ్జ్‌లు ఏర్పాటుపై అధ్యయనం చేశామని తెలిపారు. వీఐపీ బ్రేక్ దర్శనాలు గతంలో మాదిరిగానే ఉదయం 6 గంటలకు ప్రారంభించాలని సూచించామని చెప్పారు. తిరుపతి గంగమ్మ, తలకోన, కర్నూల్ జిల్లాలో బుగ్గ, అనకాపల్లిలోని ఉపమాక, ధర్మవరం, తెలంగాణలోని కొడంగల్, సికింద్రాబాద్, నిర్మిస్తున్నామని ప్రకటించారు.



మంగళవారం, మార్చి 25, 2025

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# ఉద్యోగులకు పండుగలాంటి అప్డేట్ ఖాతాల్లో చెక్ చేసుకోండి

**అమరావతి :**ఏపీ ఉద్యోగులకు ఉగాది ముందే పండుగ లాంటి వార్త. ప్రభుత్వం ఉద్యోగుల బకాయిల చెల్లింపు ప్రక్రియ మొదలు పెట్టింది. తాజాగా ఉద్యోగులకు రూ 6,200 కోట్లు బకాయిలు విడుదల చేసేలా సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు నేడు వారి ఖాతాల్లో నిధుల జమ మొదలు అయింది. వరుస క్రమంలో ఒకటి, రెండు రోజుల్లోనే నిర్ణయించిన బకాయిలు ఉద్యోగుల ఖాతాల్లో జమ ప్రక్రియ పూర్తి చేస్తామని ఆర్థిక శాఖ అధికారులు చెబుతున్నారు.బకాయిల విడుదలఏపీ ప్రభుత్వ ఉద్యోగుల బకాయిల చెల్లింపు ప్రక్రియ మొదలైంది. ఉద్యోగుల ఖాతాల్లో బకాయిల చెల్లింపు చేస్తున్నారు. ఉద్యోగులకు చెల్లించాల్సి ఉన్న ఏపీజీఎల్ఐ, జీపీఎఫ్ బకాయిలను చెల్లింపు కు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. మొత్తం రూ. 6 వేల 200 కోట్లు విడుదల చేయాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రానికి పూర్తి స్థాయిలో నిధులు విడుదల అవుతాయని ఆర్థిక శాఖ అధికారులు చెబుతున్నారు. బకాయిలు జమ విషయాన్ని ఏపీ ఎన్జీవో అసోసియేషన్ నేతలు ధృవీకరించారు.తాజాగా ఉద్యోగ సంఘాల



నేతల అభ్యర్ధన మేరకు సీఎం చంద్రబాబు బకాయిల చెల్లింపు పైన నిర్ణయం తీసుకున్నారు. దీంతో, ఇప్పుడు ఉద్యోగుల సీపీఎస్, జీపీఎఫ్, ఏపీజీఏఐ కింద ఆర్థిక శాఖ రూ.6,200 కోట్లు విడుదల చేసింది. కాగా జనవరిలోనూ రూ.1,033 కోట్ల బకాయిలను ప్రభుత్వ ఉద్యోగులకు ఏపీ ప్రభుత్వం చెల్లించింది. ప్రభుత్వం నుంచి నిధులు విడుదల చేయటం.. తమ ఖాతాల్లో జమ కావటం పైన ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం ఉద్యోగుల కు అండగా ఉంటుందని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ఇదే సమయంలో పెండింగ్ డీఏల గురించి చర్చ జరుగుతోంది. కాగా, కొత్త ఆర్ధిక సంవత్సరం ప్రారంభం తరువాత డీఏల విషయం పైన ప్రభుత్వం నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.ఖాతాల్లో జమఇక, పీఆర్సీ కమిషన్ ఏర్పాటు పైన ఉద్యోగ సంఘాల నేతలు ప్రస్తావన చేస్తున్నారు. రాష్ట్ర ఆర్ధిక పరిస్థితుల కారణంగా కొంత సమయం తీసుకునే అవకాశం ఉందనే అభిప్రాయం వ్యక్తం అవు తోంది. ముందుగా గత ప్రభుత్వం నుంచి ఉద్యోగులకు ఉన్న బకాయిల చెల్లింపు పైన ప్రభుత్వం ఫోకస్ చేసింది. అందులో భాగంగా తొలి విడతలో రూ 1,033 కోట్లు, రెండో విడతగా రూ 6,200 కోట్లు చెల్లించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీంతో, విడతల వారీగా పెండింగ్ ఉన్న మిగిలిన బకాయిల పైన ప్రభుత్వం తీసుకునే అవకాశం కనిపిస్తోంది.

# ఏపీ ప్రజలకు హెచ్చరిక... ఈ రైళ్లకు సికింద్రాబాద్ స్టాప్ ఎత్తివేత




**సికింద్రాబాద్ :**దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ పై తీవ్రస్థాయిలో ఒత్తిడి పెరిగిపోతుండటంతో రూ.450 కోట్లతో ప్రత్యామ్నాయ టెర్మినల్ గా చర్లపల్లి రైల్వేస్టేషన్ ను తీర్చిదిద్దారు. నగరంలో హైదరాబాద్, సికింద్రాబాద్, కాచిగూడతోపాటు లింగంపల్లి స్టేషన్ కూడా ఉంది. ఇవి కాకుండా చర్లపల్లిని అభివృద్ధి చేసి 9 ప్లాట్ ఫామ్స్ తో దాన్ని పూర్తిస్థాయిలో నిర్వహించాలని అధికారులు నిర్ణయించారు. అందులో భాగంగానే హైదరాబాద్ నుంచి, సికింద్రాబాద్ నుంచి బయలుదేరే రైళ్లను, సికింద్రాబాద్ మీదుగా నడిచే రైళ్లను చర్లపల్లి మీదుగా దారి మళ్లించారు. కొన్నింటిని అక్కడి నుంచి నడిపిస్తున్నారు.తాజగా ఏపీలోని విశాఖపట్నం నుంచి సికింద్రాబాద్ వరకు నడిచే కొన్ని రైళ్లకు సికింద్రాబాద్ స్టాప్ ఎత్తేశారు. రద్దీని నియంత్రించేందుకు నాలుగు రైళ్లను సికింద్రాబాద్ స్టేషన్ జాబితా నుంచి తప్పించారు.లోకమాన్య తిలక్ నుంచి విశాఖపట్నం వెళ్లే రైలు ఏప్రిల్ 22 నుంచి చర్లపల్లి మీదుగా రాకపోకలు సాగిస్తుంది.విశాఖపట్నం నుంచి లోకమాన్య తిలక్ వెళ్లే రైలు ఏప్రిల్ 24 నుంచి చర్లపల్లి మీదుగా రాకపోకలు సాగిస్తుంది.సంబల్‌పూర్-నాందేడ్ సూపర్ ఫాస్ట్ రైలు ఏప్రిల్ 25 నుంచి చర్లపల్లి మీదుగా రాకపోకలు సాగిస్తుంది.నాందేడ్-సంబల్‌పూర్ సూపర్ ఫాస్ట్ రైలు ఏప్రిల్ 26 నుంచి చర్లపల్లి మీదుగా రాకపోకలు సాగిస్తుంది. ఇవి వారానికి మూడు రోజులు మాత్రమే నడుస్తాయి.విశాఖపట్నం-నాందేడ్ రైలు ఏప్రిల్ 26 నుంచి చర్లపల్లి మీదుగా రాకపోకలు సాగిస్తుంది.

నాందేడ్-విశాఖపట్నం రైలు ఏప్రిల్ 27 నుంచి చర్లపల్లి మీదుగా రాకపోకలు సాగిస్తుంది.విశాఖపట్నం-సాయినగర్ షిర్డీ సూపర్ ఫాస్ట్ ఏప్రిల్ 24 నుంచి చర్లపల్లి మీదుగా రాకపోకలు సాగిస్తుంది.సాయినగర్ షిర్డీ-విశాఖపట్నం సూపర్ ఫాస్ట్ ఏప్రిల్ 25 నుంచి చర్లపల్లి మీదుగా రాకపోకలు సాగిస్తుంది.

ఇప్పటికే విశాఖ-లింగంపల్లి జన్మభూమిని చర్లపల్లికి మార్చారు. ప్రతిరోజు సికింద్రాబాద్,

హైదరాబాద్ నుంచి 12 రైళ్లు విశాఖపట్నంకు ప్రయాణిస్తాయి. అయినా ప్రయాణికుల నుంచి ఇంకా డిమాండ్ ఉంటూనే ఉంది. రెండు వందేభారత్ రైళ్లు నడుస్తున్నా 150 శాతం ఆక్యుపెన్సీతో నడుస్తున్నాయి. చర్లపల్లిమీదుగా మార్చిన రైళ్లకు బదులుగా సికింద్రాబాద్ నుంచి వేరే రైళ్లను ప్రకటించాలని ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు.

# విడదల రజనీకి ఎంపీ లావు దిమ్మదిరిగే కౌంటర్ నువ్వు మొదలుపెట్టింది నేను

**అమరావతి :**ఏపీలో పల్నాడు రాజకీయాలు మరోసారి వేడెక్కాయి. వైసీపీ మాజీ మంత్రి విడదల రజనీపై తాజాగా ఏసీబీ కేసు నమోదు చేసిన నేపథ్యంలో ఆమె కూటమి ప్రభుత్వాన్ని, అందులోనూ టీడీపీ ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయల్ని టార్గెట్ చేస్తూ నిన్న చేసిన ఫోన్ ట్యాపింగ్ విమర్శలు సంచలనంగా మారాయి. దీంతో విడదల రజనీకి లావు ఇవాళ ఘాటు కౌంటర్ ఇచ్చారు. మీరే మొదలుపెట్టారు.. ఇప్పుడు మేము ముందుకి తీసుకెళ్తామంటూ ఆమెకు వార్నింగ్ ఇచ్చారు.విడదల రజినీ వేధింపులు ఎదుర్కొన్న స్టోన్ క్రషర్స్ సంస్థ కేసు పెడితే తనపై ఎందుకు ఆరోపణలు చేస్తున్నారంటూ టీడీపీ ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు ప్రశ్నించారు. ఏసీబీ నమోదు చేసిన కేసులో ఐపీఎస్ అధికారి పల్లె జాషువాతో పాటు ఇతర అధికారుల వాంగ్మూలాలు ఉన్నాయని గుర్తుచేశారు. అలాగే తానేదో కాల్ డేటా తీసుకున్నానని ఆరోపించారని, తమ ఇంట్లోనూ మహిళలు ఉన్నారని, మా వాళ్ళకు ఒక న్యాయం, బయటి వారికి ఒక న్యాయం ఉండదని లావు గుర్తుచేశారు.


ఫోన్ డేటా, భూములపై విడదల రజనీ చేసిన ఆరోపణలపై



స్పందిస్తూ , 40 ఏళ్లుగా విజ్ఞాన్ విద్యాసంస్థలు నడుపుతున్నామని, ఏపీలో ఏ ఒక్క ప్రాంతంలో తమకు భూమి కావాలని ప్రభుత్వాన్ని అడగలేదన్నారు. అమరావతిలో అనేక విద్యాసంస్థలు భూమికోసం దరఖాస్తు చేసుకున్నాయని, అయినా తాము మాత్రం ఇప్పటి వరకు ఎలాంటి దరఖాస్తు చేయలేదన్నారు. 2009లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు వేలం వేస్తే మిగతా వారితో పాటు పాల్గొని ఎక్కువ రేటు చెల్లించి మరీ భూమి తీసుకున్నట్లు తెలిపారు. వేలానికి, కేటాయింపుకు మధ్య చాలా తేడా ఉందని రజనీకి గుర్తుచేశారు. ఇదంతా రజినీతో ఎవరు మాట్లాడించారో తనకు బాగా తెలుసన్నారు.

ఒకరిని విమర్శించే ముందు వివరాలు తెలుసుకోవాలని నిజాలు తెలుసుకోకుండా మాట్లాడితే నవ్వులపాలవుతారంటూ విడదల రజనీకి లావు కృష్ణదేవరాయుల సూచించారు. విడదల రజిని మాదిరిగా తాను అబద్ధాలు చెప్పలేనన్నారు. ఐపీఎస్ జాషువా సర్వీసు 2040 వరకు ఉందని, జాషువా స్టేట్‌మెంట్‌లో లక్ష్మీబాలాజీ స్టోన్ క్రషర్స్‌కు, తనకు ఎలాంటి బంధుత్వం లేదని చెప్పాలని లావు తెలిపారు. బాలినేని శ్రీనివాస్ రెడ్డి దగ్గరకు సాక్షి రిపోర్టర్ మాధవరెడ్డిని రజినీయే తీసుకువెళ్లారని ఐపీఎస్ జాషువాను బెదిరించి ఒత్తిడి తీసుకొచ్చారని.. దీంతో జాషువా ఈ అంశాన్ని మైన్స్ అధికారులకు ఫిర్యాదు చేస్తే వారు భారీగా ఫైన్ వేశారని గుర్తుచేశారు. రజనీ రెడ్ బుక్ రాజ్యాంగం విమర్శల్ని లావు కొట్టిపారేశారు.

# విజయవాడలో హొటల్స్ రెస్టారెంట్స్ కు సర్కార్ శుభవార్త



**విజయవాడ:**ఏపీలో రాజధాని అమరావతి పరిధిలోకి వచ్చే విజయవాడ నగరంలో అర్ధరాత్రి ఫుడ్ లవర్స్ కు ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. ముఖ్యంగా రాత్రి వేళల్లో బస్సులు, రైళ్లలో నగరానికి చేరుకుని తిండి కోసం అల్లాడు తున్న ప్రయాణికులకు ఊరటని చ్చేలా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గత కొంతకాలంగా నగరంలోని హొటళ్లు, రెస్టారెంట్ల యజమానుల నుంచి వస్తున్న విజ్ఞప్తుల్ని సర్కార్ అంగీకరించింది.

విజయవాడలో గతంలో అర్ధరాత్రి కూడా పనిచేసేలా ఫుడ్ కోర్టులు ఏర్పాటు చేశారు. కానీ వాటి వల్ల ఎదురవుతున్న సమస్యలతో వీటి ప్రభావం తగ్గిపోయింది. అదే సమయంలో విజయవాడ నగరంలో ఫుడ్ కోర్టులకు వెళ్లాలంటే ఆటోలు, ఇతర వాహనాలు దొరకని పరిస్థితి. దీంతో అర్ధరాత్రి నగరానికి వచ్చే వారు ఇబ్బందులు పడే వారు. ఈ నేపథ్యంలోనే తమకు అర్ధరాత్రి 12 గంటల వరకూ హొటళ్లు, రెస్టారెంట్లు నడుపుకునేందుకు అనుమతి ఇవ్వాలని ప్రభుత్వాన్ని వాటి యజమానులు కోరుతున్నారు.దీనికి ప్రభుత్వం తాజాగా ఆమోద ముద్ర వేసింది. అర్ధరాత్రి 12 గంటల వరకూ విజయవాడ నగరంలో హొటళ్లు, రెస్టారెంట్లు నడుపుకునేందుకు అనుమతి ఇస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. విజయవాడ నగరంతో పాటు ఎన్టీఆర్ జిల్లా వ్యాప్తంగా ఈ అనుమతులు ఇస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఎన్టీఆర్ జిల్లా పరిధిలో ఎక్కడైనా అర్ధరాత్రి కూడా హొటళ్లు, రెస్టారెంట్లు తెరిచి ఉంచబోతున్నారు.

## ఉగాది జాతర నల్లమలలో భక్తజన ప్రవాహం




**నంద్యాల :** భానుడు భగభగ మండు తున్నాడు. దప్పికతో గొంతు ఎండిపోతోంది. రాత్రి లేదు.. పగలు లేదు. అడవిలో కాలినడకతో అష్టకష్టాలతో పని లేదు. కానీ తమ పుట్టినింటి ఆడబిడ్డను దర్శిం చుకోవాలి. ఆమె నుదుటిన మిరియాల బొట్టు దిద్దాలి. గాజులు తొడిగి చీరెసారెలు సమర్పించాలి. అప్పుడు కలిగే దివ్యా నుభూతి వర్ణనాతీతం. ఇదీ శ్రీశైలంపై వేంచేసిన శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయంలో కన్నడ భక్తుల అనుభూతి. ఉగాది పర్వదినం సందర్భంగా నంద్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవస్థానంలో ఈనెల 27నుంచి ఏప్రిల్ ఒకటో తేదీ వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఏపీ, తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుంచి వేలాది మంది భక్తులు శ్రీశైలం దివ్యక్షేత్రానికి తరలి వస్తున్నారు. మరీ ముఖ్యంగా నల్లమల అడవి మార్గంలో కాలినడకన భక్త జనజాతర కనువిందు చేస్తోంది.ఆడపడుచుకు సారె సమర్పణకుఅపర శబరిమలైగా పేరొందిన శ్రీశైలం పుణ్యక్షేత్రంలో తెలుగు సంవత్సరాది ఉగాది పండుగ రోజున .. శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామిని ప్రత్యేకంగా దర్శించుకునేందుకు కన్నడ భక్తులు తండోపతండాలుగా తరలిరావటం విశేషం. వీరందరూ కాలినడక మొక్కుతో శ్రీశైలం చేరుతారు. ఇందుకు ఓ ప్రత్యేకత ఉంది. పురాణ శాస్త్రం ప్రకారం, శ్రీ భ్రమరాంబిక దేవీ కన్నడిగుల ఆడపడుచు. తమ ఇంట్లో అఖండ దీపం వెలిగించి.. పిల్లాజెల్లా.. చిన్నా పెద్ద, ఆడమగ ఇలా ఇంటిల్లిపాది నెలరోజుల పాటు కాలినడకన శ్రీశైలం చేరుకుంటారు. అడవి మార్గంలో మల్లన్న, భ్రమరాంబికను తలచుకుంటూ ఆలయానికి చేరుతారు. ఇక్కడ శ్రీ భ్రమరాంబికను దర్శించుకుని.. తొలుత మిరియాల బొట్టు పెడతారు. దీంతో భ్రమరాంబికకు అంటిన మరక పోతుందని కన్నడిగుల నమ్మకం. ఇక గాజులు, చీరె సారెలు సమర్పిస్తారు. ఇలా ఆది దంపతుల దర్శనం అనంతరం తిరిగి తమ ఇళ్లకు చేరుతారు. ఇలా తమ పుట్టినింటి ఆడపడుచుకు చీరెసారెలు సమర్పించటం కన్నడిగుల ఆచారం, సంప్రదాయం. ఈ ప్రత్యేక పూజలే ఆనవాయితీగా భావిస్తారు. ఇక ఇంట్లో అఖండ దీపం వెలుగుతూనే ఉంటే.. తమ కష్టాలు తీరినట్టేనని సంబరం చేసుకొంటారు.కన్నడిగుల జాతరతమ పుట్టింటి ఆడపడుచు శ్రీ భ్రమరాంబిక దేవీకి తమ ఊరి నుంచి పసుపు కుంకుమ, గాజులు, చీరెసారెలు సమర్పించటానికి కన్నడిగులు బయలుదేరారు.

## హాస్టల్ లో జూనియర్స్ పై సీనియర్స్ దాడి.. ఆందోళనకు దిగిన బంధువులు



**కర్నూలు :** కర్నూలు జిల్లా కోడుమూరు పట్టణంలోని ప్రీ మెట్రిక్ హాస్టల్ లో పదవ తరగతి చదువుతున్న కర్నూలు షరీఫ్ నగర్ కు చెందిన మహేష్ అనే విద్యార్థి తోటి ఏడు, ఎనిమిదో తరగతులు చదువుతున్న విద్యార్థులపై వారం క్రితం విచక్షణా రహితంగా దాడి చేయడం పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తమవుతుంది. కింది స్థాయి విద్యార్థులను ఇలా విచక్షణారహితంగా కొట్టడానికి గల కారణాలు ఏవైనప్పటికీ సంబంధిత బాధిత విద్యార్థులపై దాడి అమానుషం. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా హాస్టల్లో వసతి పొందుతున్న విద్యార్థుల రక్షణ బాధ్యతను సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించే విధంగా, ఆయా హాస్టల్లో సంబంధిత అధికారులు రాత్రిపూట నిద్ర చేసే విధంగా జిల్లా కలెక్టర్ తగిన ఆదేశాలు జారీ చేయాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.పదవ తరగతి విద్యార్థి మహేష్ ప్రస్తుతం అక్కడే హాస్టల్ లో అడ్మిషన్ లేకుండా పాలకుర్తికి చెందిన ఎమ్మార్పీఎస్ నాయకుల సిఫార్సుతో హాస్టల్ లోనే వసతి పొందుతూ తోటి విద్యార్థుల పట్ల అమానవీయంగా ప్రవర్తించినట్లు పోలీసుల విచారణలో వెలుగు చూసింది. సంబంధిత విద్యార్థి మహేష్ వేష భాషలు మిగతా విద్యార్థుల కన్నా భిన్నంగా ఉంటాయని తెలిసింది. అయితే గతవారం 7, 8వ తరగతి చదువుతున్న తోటి విద్యార్థులు తన మాటవినడం లేదని ఆ విద్యార్థులపై విచక్షణ రహితంగా బెల్టుతో, కాలుతో తన్నిన సంఘటన చోటుచేసుకుంది.సంబంధిత హాస్టల్ కు ఇన్చార్జి వార్డెన్ గా వ్యవహరిస్తున్న రాముడికి ఈ విషయం చెబితే మీ గొంతు కోస్తానని మహేష్ బాధిత విద్యార్థులను బెదిరించాడని తెలిసింది. అయితే ఈ విషయం ఆదివారం విద్యార్థుల తల్లిదండ్రులు హాస్టల్ ను సందర్శించినప్పుడు బయటికి తెలిసింది. దీంతో బాధిత బాలుర తల్లిదండ్రులు హాస్టల్ నిర్వాహకులతో పాటు పోలీసులకు ఫిర్యాదు చేశారు. జరిగిన సంఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం కావడంతో విషయం బయటకు తెలిసింది.పైన తెలిపిన వివరాలు పరిగణలోకి తీసుకొని ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థుల సంక్షేమం, రక్షణ కోసం జిల్లా కలెక్టర్ హోదాలో తమరు సమగ్ర విచారణ జరిపించి విద్యార్థులపై దాడికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, బాధిత విద్యార్థులకు న్యాయం జరిగేలా ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన ఆదేశాలు సంబంధిత అధికారులకు జారీ చేయాలని, అవసరమైతే ఆయా సంబంధిత వార్డెన్లతో సమావేశం నిర్వహించి ప్రక్షాళన చర్యలు చేపట్టాలని రాష్ట్ర అధ్యక్షుడు, బీసీ స్టూడెంట్ ఫెడరేషన్ విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు పి.ఆనంద్ బాబుతో పాటు పలు విద్యార్థి సంఘాలు కోరుతున్నాయి.

## పార్లమెంట్ లో అరకు కాఫీ ఘుమఘుమలు

**అమరావతి :**ఏపీ బ్రాండ్ అరకు కాఫీ ఘుమఘుమలు ఇకపై పార్లమెంట్ లోనూ ఎంపీలకు ఆహ్లాదాన్ని పంచబోతున్నాయి. అరకు లోయలో పండే కాఫీ రుచిని పార్లమెంట్ లో ఎంపీలకు పరిచయం చేసేందుకు అవకాశం ఇవ్వాలన్న ఏపీ ఎంపీల వినతిని లోక్ సభ స్పీకర్ తాజాగా అనుమతించారు. దీంతో పార్లమెంట్ ప్రాంగణంలో ఇవాళ రెండు స్టాల్స్ ను ప్రారంభించారు. కేంద్రమంత్రులు కిరణ్ రిజిజు, పీయూష్ గోయల్ తో పాటు ఏపీకి చెందిన ఎంపీలు, రాష్ట్రమంత్రి గుమ్మిడి సంధ్యారాణి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



పార్లమెంట్‌లో ఇవాళ రెండు అరకు కాఫీ స్టాల్స్ ఏర్పాటు చేశారు. ఇందులో లోక్‌సభ క్యాంటీన్‌లో అరకు స్టాల్ ను పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ప్రారంభించారు. అలాగే రాజ్యసభ క్యాంటీ న్‌లో అరకు కాఫీ స్టాల్ ను వాణిజ్య వ్యవహా రాల శాఖ మంత్రి పీయూష్ గోయల్ ప్రారంభించారు. అరకు లోయలో కాఫీ సువాసన పార్లమెంట్ లో గుబాళిం చబోతోందని కేంద్రమంత్రి పీయూష్ గోయల్ ట్వీట్ చేశారు.మన గిరిజన సంపద అరకు కాఫీని ప్రచారం చేస్తూ ఆంధ్రప్రదేశ్ గిరిజన కోఆపరేటివ్ కార్పొరేషన్ లిమిటెడ్ కాఫీ స్టాళ్లను గర్వంగా ప్రారంభించారని, ఇప్పుడు, మన పార్లమెంటేరియన్లు మన స్థానిక ప్రజల సాధికారత, స్థిరమైన వ్యవసాయాన్ని సూచించే ఈ స్థానిక పానీయం రుచి చూడవచ్చని ఆయన తెలిపారు. ఇది బ్రాండ్ భారత్‌కు పెద్ద ప్రోత్సాహం అన్నారు. అలాగే సీఎం చంద్రబాబు కూడా పార్లమెంట్లో అరకు కాఫీ స్టాల్స్ ప్రారంభాన్ని స్వాగతిస్తూ ట్వీట్ చేశారు.పార్లమెంట్‌లో కాఫీ ప్రియులకు శుభవార్త! మీరు ఇప్పుడు ఆవరణలోనే తాజాగా తయారుచేసిన అరకు కాఫీ కప్పును ఆస్వాదించవచ్చని చంద్రబాబు తెలిపారు. 'మన్ కీ బాత్'లో అరకు కాఫీని ప్రోత్సహించినందుకు గౌరవనీయులైన ప్రధానమంత్రి నరేంద్రమోడీకి, ఈ స్టాల్‌ను ఏర్పాటు చేయడానికి దయతో అనుమతి ఇచ్చినందుకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు, తెలిపారు.


## తూప్రాన్ లో మైనంపల్లి హన్మంతరావు కు ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు



**తూప్రాన్, మార్చి24,** కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి మెదక్ జిల్లా నాయకులు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు కు తూప్రాన్ లోని నర్సాపూర్ చౌరస్తాలో తాజా మాజీ సర్పంచ్ ల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చిట్కుల మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. మైనంపల్లి హన్మంతరావు తూప్రాన్ మండలం యావాపూర్ లో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన వారికి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్, గజ్వేల్ కాంగ్రెస్ నాయకులు నాయిని యాదగిరి, తూప్రాన్ కాంగ్రెస్ నాయకులు నాగులపల్లి వెంకట్ రెడ్డి, పడాల్ పల్లి గౌతం గౌడ్, జీడిపల్లి గణేష్ గౌడ్, కౌన్సిలర్ కుమ్మరి రఘుపతి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ అఫ్సర్ భాయ్, కుమ్మరి రమేష్, గరిగే నర్సింగ్ రావు, బల్ రాంరెడ్డి, పోతరాజు దన్ రాజు తో పాటు సుమారు వంద కార్ల కాన్వాయ్ తో రాగా రహదారి పై ఒక పెద్ద ర్యాలీగా బయలుదేరి వెళ్లారు.

## గంగమ్మ తల్లి జాతరలో పాల్గొన్న మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మదేవేందర్ రెడ్డి





**మెదక్ మార్చ్ 24** మెదక్ మండలం కొంటూరు చెరువు వద్ద ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గంగమ్మ తల్లి జాతరలో పాల్గొని గంగమ్మ తల్లి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం.పద్మ దేవేందర్ రెడ్డి అనంతరం మహిళలతో కలిసి అమ్మవారికి ఓడిబియ్యం పోశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు ఎం లావణ్య రెడ్డి, తాజా మాజీ వైస్ ఎంపీపీ మార్గం ఆంజనేయులు, నాయకులు కిష్టయ్య, రవీందర్, యాదగిరి, శ్రీనివాస్ గౌడ్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు పుట్టిన రోజు సందర్భంగా మెదక్ పార్లమెంట్ పరిధిలోని 7 నియోజికవర్గాలకు 7 అంబులెన్సులు ప్రభుత్వ ఆస్పత్రికి కానుకగా ఇచ్చిన మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు




**మార్చి 24 మెదక్** అందులో భాగంగా సోమవారం నాడు మెదక్ నియోజికవర్గం మెదక్ ప్రభుత్వ ఆస్పత్రికి అంబులెన్సు రఘునందన్ రావు ఆదేశం మేరకు మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధమల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో మెదక్ గవర్నమెంట్ హాస్పిటల్ సూపరిండెంట్ శివదయల్ డాక్టర్ సునీత మరియు కిరణ్ కీ అంబులెన్సు ను అందించడం జరిగింది. పేద ప్రజల సేవలకు ఉపయోగించాలని కోరడమైనది. ఈ కార్య క్రమంలో మాజీ బీజేపీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ సుభాష్ గౌడ్, రాగి రాములు జిల్లా ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్ ఎం ఎన్ ఎల్ రెడ్డి జిల్లా ఉప అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు సత్యనారాయణ ఓబీసీ జిల్లా మోర్చా అధ్యక్షులు గడ్డం కాశీనాథ్ అసెంబ్లీ కన్వీనర్ మధుసూదన్ పట్టణ మండల అధ్యక్షులు నా యిని ప్రసాద బెండల వీణ, శ్రీనివాస్, నవీన్ గౌడ్, బీకొండ రాములు బిజెపి నాయకులు శేఖర్, కల్కి నాగరాజు, రంజిత్ రెడ్డి, విటలేష్, రాము,సుంకోజ్‌రాజు, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు

# మండల ఆర్యవైశ్య సంఘం ఎన్నిక

**పాపన్నపేట,మార్చి,24,** మండల ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీని సోమవారం పాపన్నపేటలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా,అధ్యక్షులుగా కొత్తలింగాయిపల్లికి చెందిన కొత్త వెంకటేశం, ప్రధాన కార్యదర్శిగా బెజుగం విఠలేశ్వర్, కోశాధికారిగా గడ్డం రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల మహిళా సంఘం కమిటీ అధ్యక్షురాలిగా కొత్త సరస్వతి, పధాన కార్యదర్శిగా స్వప్న, కోశాధికారిగా జ్యోతి ఎన్నికయ్యారు. సంఘం నాయకులు నూతన కమిటీని సన్మానించారు. అధ్యక్షుడు వెంకటేశం మాట్లాడుతూ,సంఘం బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. కొత్తపల్లి, పాపన్నపేట, చీకోడ్ సొసైటీ అధ్యక్షులు రమేష్ గుప్త, మల్లేశం, దత్తరాజు, పాపన్నపేట గ్రామ సంఘం అధ్యక్షుడు రాజేశ్వర్ గుప్త, సంఘం నాయకులు అశోక్, రాజ్ కుమార్, రవీందర్, శ్రీనివాస్, రాములు, తదితరులున్నారు.





## ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికే

### ప్రజావాణి కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు



**మెదక్ మార్చి 24** ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికేప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. ప్రజావాణికి 85 దరఖాస్తులు వచ్చాయి. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియ ంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో డిఆర్ఓ భుజంగరావు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, తో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి దరఖాస్తులకు త్వరితగతిన పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. ఆయా శాఖలకు వచ్చిన అర్జీలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి, పరిష్కరించాలని సూచించారు. ధరణి సమస్యలు- 30, పెన్షన్-03, ఇందిరమ్మ ఇల్లు-03, ఉద్యోగ ఉపాధి పై-02, ఇతర సమస్యలు-47 మొత్తం ఈరోజు 85 దరఖాస్తులు ప్రజల నుంచి అందాయి ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

# చదవడమనే కళ జీవితకాల అలవాటు కావాలి !

నేటి డిజిటల్ యుగంలో "లుకింగ్ కల్చర్ పెరుగుతూ, రూడింగ్ కల్చర్ సన్నగిల్లుతోంది". చదవడం అనే కళ క్రమంగా కళావిహీనం అయిపోతున్నది. చదవడం అంటే తెలియని విషయాలను తెలుసుకోవడం, అజ్ఞాన చీకట్ల నుంచి నుంచి జ్ఞాన వెలుగుల వైపు అడుగులు వేయడం. చదవడానికి ఏకాగ్రత కావాలి. చదవడాన్ని అమితంగా ఇష్టపడితే ఏకాగ్రత దానంతట అదే వస్తుంది. స్మార్ట్ ఫోన్ వచ్చాక సామాజిక మాధ్యమాల్లోంచి బయట పడడం అసాధ్యంగా తోస్తున్నది. ప్రతి నెల లేదా సంవత్సరంలో ఇన్ని పుస్తకాలు చదవాలనే నియమం పెట్టుకొండి. పుస్తకాలు కొనడం అలవాటు చేసుకోవాలి. ప్రపంచ పోకడలకు అనుగుణంగా మనం ఎదగడానికి అవసరమైనది చదువు మాత్రమే. విద్యార్థులు పాఠ్య పుస్తకాల చదువుకు తప్పనిసరిగా సమయం ఇస్తారు. వారు ఇతర పుస్తకాలను కూడా చదవడం అలవాటు చేసుకోవాలి. ఇతరులు కూడా జీవితాంతం పుస్తక పఠనాన్ని నిరంతరం కొనసాగించాలి. ఇతరుల అనుభవాలతో నేర్చుకున్న వారు తెలివైన విజ్ఞానవంతులు ! "స్వానుభవంతో నేర్చుకున్న వారు మూరు?లు, ఇతరుల అనుభవాలతో నేర్చుకున్న వారు విజ్ఞానవంతులు" అనే తర్వాత డబ్బు మిగిలితేనే తినుబండారాలు కొంటాను" అనే విధంగా పుస్తకాలు కొనడానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలి. చదివితే తెలివి పెరుగుతుంది. తెలివితో సరైన ఉద్యోగం దొరుకుతుంది. ఉద్యోగంతో జీవితంలో స్థిరత్వం పెరుగుతుంది. స్థిరత్వంతో సమాజంలో మంచి గౌరవం లభిస్తుంది. పుస్తకాలు కొనడం, చదవడానికి సమయం ఇవ్వడం మంచి ప్రతిఫలాలను ఇస్తుందని తెలుసుకోవాలి. పుస్తకాలు కొని చదవకపోతేనే మనం వెచ్చించిన ధనం వృథా అవుతుంది. ఇంట్లో పుస్తకాలు ఉంటే రోజు ఒక గంటైనా చదవడం మంచిదని గమనించాలి. ప్రతి ఏట వంద లేదా ఆ పైన పుస్తకాలు చదువే విధంగా మన జీవనశైలి ఉండాలి. వారాంత సెలవుల్లో చదవడానికి కొంత ఎక్కువ సమయాన్ని కేటాయించాలి. చదవడానికి సమయం, సందర్భం అవసరం ఉందా !మీ జీవనశైలిని బట్టి చదవడానికి సమయం కేటాయించాలి. మీరు ఎక్కువగా ప్రయాణాలు చేసినట్లయితే ప్రయాణ సమయాన్ని పుస్తక పఠనానికి కేటాయించవచ్చు. బిడ్డకు పాలు పట్టే తల్లి కూడా పుస్తకాలను చదవవచ్చు. మనం తినేటప్పుడు, కార్యాలయాల్లో, పని ప్రదేశంలో, చివరికి వాష్ రూమ్‌లో కూడా ఆసక్తిగల వారు చదవవచ్చు. వారానికి 6 నుంచి 8 గంటలు చదివే అలవాటు ఉన్న వారు ఏడాదికి దాదాపు వంద పుస్తకాలు చదవవచ్చు. స్మార్ట్ ఫోన్ లేదా ల్యాప్టాప్ తెరలపై సమయాన్ని వృథా చేయడం కన్న పుస్త పఠనానికి సమయం ఇవ్వడం సముచితంగా ఉంటుంది. ఏ రకమైన పుస్తకాలు చదవాలి ! అందరు అన్ని రకాల పుస్తకాలను చదువలేరు. మనకు ఆసక్తి ఉన్న రంగాలకు సంబంధించిన పుస్తకాలను చదవడం మనకు ఇష్టంగా ఉంటుంది. ప్రముఖుల జీవిత చరిత్రలు, వ్యక్తిత్వ వికాస పుస్తకాలు, సమకాలీన సమస్యల గూర్చి చర్చించే పుస్తకాలు, మనం ఎంచుకున్న రంగానికి లేదా వృత్తికి సంబంధించినవి, ప్రముఖ నవలలు, పేరెన్నికగన్న రచనలు లాంటివి ఏవైనా చదవవచ్చు. కౌమార దశ నుంచే చదవడాన్ని ముఖ్య అలవాటుగా చేసుకోవాలి. విద్యార్థులు పాఠ్య పుస్తకాలతో పాటు ఇతర పుస్తకాలను చదవడం ఒక మంచి కళ. పుస్తకాలు చదివేటప్పుడు ముఖ్యమైన విషయాలను నోట్ చేసుకోవడం మరువరాదు. పాక్షికంగా చదివిన పుస్తకం పేజీని పేపర్ పేట్టి గుర్తుంచుకోండి. మనకు నచ్చిన కొటేషన్లను నోట్ చేసుకోవాలి. చదవడానికి నియమ నిబంధనలు, సరైన సమయం సందర్భం అనేవి ఉండవు. పాఠకుడికి ఆసక్తి ఉంటే ఎడారిలో లేదా ఎండల్లో కూడా చదవవచ్చు. చదవడం వల్ల మనో విస్తృతి పెరుగుతుంది. సమాజం అర్థం అవుతుంది. ఆత్మ విశ్వాసం పెరుగుతుంది. ప్రజాదరణ పెరుగుతుంది. పేరు ప్రఖ్యాతులు సాధిస్తారు. చదివి అర్థం చేసుకున్న విషయాలను ఆచరణలో పెడితే మీ వ్యక్తిత్వం మరింత ఇనుమడిస్తుంది. పుస్తకం హస్తభూషణమే కాదు మస్తిష్క వికాస సాధనం కూడా అని గుర్తుంచుకోవాలి. చదువును దుకాణంలో కొనడాని వీలు కాదు కాని పుస్తకాన్ని కొని జ్ఞానాన్ని ఆర్జించవచ్చుని మరిచి పోరాదు.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

## తూప్రాన్ లో 40 మంది ఆశా వర్కర్ల అరెస్టు



### పోలీస్ స్టేషన్ కు తరలింపు టోల్ ప్లాజా వద్ద వాహనాల తనిఖీలు.. ఆశా వర్కర్ల అరెస్ట్

**తూప్రాన్,మార్చి 24,** నిజామాబాద్, నిర్మల్, అదిలాబాద్ జిల్లా ఇందల్ వాయి, సిరికొండ నుండి సి.ఐ.టి.యు పిలుపు మేరకు చలో అసెంబ్లీ కార్యక్రమానికి వెళుతున్న ఆశా వర్కర్లను తూప్రాన్ పట్టణ 44వ జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన టోల్ ప్లాజా వద్ద ఎస్.ఐ శివానందం ఆధ్వర్యంలో పోలీసులు వాహన తనిఖీలు చేసి దాదాపు 40 మందిని అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు. అనంతరం వారిని తూప్రాన్ పోలీస్ స్టేషన్ కు తరలించి సాయంత్రం స్వంత పుచిక పై విడుదల చేసి వారి స్వగ్రామాలకు పంపించారు. సీఐటీయూ పిలుపు మేరకు ఆశా వర్కర్లు హైదరాబాద్ తరలి వెళ్తుండడంతో వాహనాల తనిఖీ చేపట్టారు. మరి కొంత మంది ఆశా వర్కర్లను గుర్తించి వెల్దుర్తి, శివంపేట పోలీస్ స్టేషన్లకు తరలించారు. సాయంత్రం వారిని స్వంత పుచ్చిక పై విడుదల చేసి తిరిగి వారి వారి స్వంత ఉర్లకు పంపించారు.

## శ్రీ కోదండ రామాలయం పున ప్రారంభించిన నిజాం షుగర్ ఫ్యాక్టరీ మేనేజ్మెంట్



**మెదక్ మార్చి 24** మంబోజి పల్లి నిజాం షుగర్స్ ఫ్యాక్టరీ ఆవరణలోని కోదండరామలయం గత తొమ్మిది సంవత్సరాలుగా మూసివేయబడినది సోమ వారం ఉదయం 10గంటలకు నిజాం షుగర్ ఫ్యాక్టరీ మేనేజ్మెంట్ శ్రీ కోదండరామలయం ద్వారం తెరచి దేవాలయం యొక్క భాద్యతలను కాశి సత్యనారాయణ రెడ్డి భారతీయ మజ్దూర్ సంఘ్ జాతీయ కార్యదర్శి ర్యాలమడుగు కి ఫ్యాక్టరీ యాజమాన్య ఉద్యోగి బుల్ రెడ్డి మరియు ఉమాపతి కి అందజేయడం జరిగింది అ దేవిధంగా కాశి సత్యనారాయణ రెడ్డి తన మిత్రబృందం సభ్యులైన మల్లెం నారాయణ, గంజి నవీన్, కుమ్మరి నర్సింలు,మేకల గంగాధర్, దమ్ము యాదగిరి, గురజాల తిరుపతి రెడ్డి, జి. కిషన్, నల్ల ప్రశాంత్, శ్రీధర్ రావు, సచిన్ బన్సాల్, భోల మహెందర్లను దేవాలయం పరిరక్షణ కార్యకారణి సభ్యులుగా సంఘ్ పరివార్ అధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మంబోజి పల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## బానిసత్వ రహిత భారత నిర్మాణం

# అసాధ్యమా

(25 మార్చి "అంతర్జాతీయ బానిస వ్యాపార బాధితుల జ్ఞాపకార్థ దినం" సందర్భంగా)ప్రపంచ చరిత్రలో 16 – 18వ శతాబ్ద కాలంలో ఆఫ్రికా నుంచి సెంట్రల్/మిడిల్ అమెరికాకు బలవంతంగా అమాయక ఆఫ్రికన్లను తరలించి బానిసలుగా సంకెళ్లు వేసి, వెట్టిచాకిరీ చేయించిన దుర్మార్గపు ఉదంతాలు అనేకం ఉన్నాయి. ఈ దుర్ఘటన "ట్రాన్స్అట్లాంటిక్ బానిసత్వ వ్యాపారం"గా చరిత్ర పుటల్లోకి చేరింది. ఈ విషాదకర ఘటన ప్రభావం నేటికీ ఆఫ్రికన్ల ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావాన్ని చూపుతోంది. యూఎస్‌లో 01 ఫిబ్రవరి 1865న బానిసత్వాన్ని నిషేధించడం జరిగినప్పటికీ జాతి వివక్ష, బానిస బతుకుల ప్రభావం నేటికీ ఆఫ్రికన్ సమాజంపై పడుతూనే ఉంది. 2007లో ఐరాస తీసుకున్న నిర్ణయం ప్రకారం ప్రతి ఏట 25 మార్చిన "అంతర్జాతీయ ట్రాన్స్అట్లాంటిక్ బానిస వ్యాపార బాధితుల జ్ఞాపకార్థ దినం" పాటించుట ఆనవాయితీగా మారింది. అమానవీయ బానిసత్వం నేరమని, మానవ హక్కుల ఉల్లంఘనలు ఆక్షేపణీయం అని, జాతి వర్ణ వర్గ వివక్ష దురాచారమని, మనిషిని మనిషిగా చూడడం మన కనీస బాధ్యత అని అవగాహన కల్పించడం జరు గుతోంది. అగ్రదేశాల హెూటల్స్, రెస్టారెంట్లు, సెలూన్లు, వ్యవసాయ పనులు, సంగీత కార్యక్ర మాల్లో బానిసత్వ దురాచారం నేటికీ కొనసాగు తున్నది. భారతంలో బానిసత్వ దురాచారం: ప్రపంచంలోనే అత్యధికంగా 39 శాతం ఆధునిక బానిసలు భారత్‌లోనే ఉన్నారని తెలుస్తోంది. ముస్లిమ్ పాలనలో బానిసత్వం పెరగడం, నేటి డిజిటల్ వెలుగుల్లో కూడా బానిసత్వ చీకట్లు కమ్మడం సోచనీయం. 1843లో భారత్ బానిసత్వ చట్టం అమలులోకి రావడం జరిగినా దాని ప్రభావం అంతగా పౌర సమాజంపై పడకపోవడం దురదృష్టకరం. 2018 నివేదిక వివరాల ఆధారంగా ప్రపంచంలో 46 మిలియన్ల బానిసలు ఉండగా, అందులో 8 మిలియన్లు భారత్‌లోనే ఉండడం విచారకరం. వెట్టిచాకిరీ, మానవ అక్రమ రవాణా, బలవంతపు భిక్షాటన, బాల్య వివాహాలు, బలవంతపు పడుపు వృత్తి, బాల కార్మిక వ్యవస్థ లాంటివి నేటికీ మన సమాజంలో కనిపించడం బాధాకరం. ఇండి యాలో ప్రతి వెయ్యి మందిలో ఆరుగురు బానిస చీకటి బతుకులు బతుకుతున్నట్లు తేలింది. ఇటుక బట్టీలు, చిరు పరిశ్రమలు, వ్యవసాయం, అసంఘటిత రంగాలు, గృహ సంబంధిత పనులు, బాల్య బానిసత్వ దురాచారాల్లో ఆధునిక బానిసత్వ కదలికలు కనిపిస్తున్నాయి. ఆధునిక బానిసత్వానికి అడ్డుకట్ట వేయడానికి కఠినంగా చట్టాల అమలు, ప్రజల్లో చైతన్యం, బడాబాబుల ఆలోచనల్లో మార్పు రావలసి ఉన్నది. ప్రజల ఆకలిని ఆసరాగా తీసుకొని అమానవీయ బానిసత్వ బంధీఖానాలో కట్టిపడేయడం మూర?త్వం, నేర సమానం. అందరం చేయి చేయి కలిపి మానవ హారం పట్టి బానిసత్వ కోరల్లో చిక్కి విలవిల్లాడుతున్న అమాయక జీవులకు స్వేచ్ఛను కల్పించి బానిసలు కానరాని ప్రపంచాన్ని నిర్మించుకుందాం, అందరి ముఖాల్లో ఆనంద హరివిల్లులు వికసింపజేద్దాం.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

## మల్లన్న స్వామి కళ్యాణం లో పాల్గొన్న మెదక్ మాజీ ఎమ్మెల్యే యం పద్మదేవేందర్ రెడ్డి



**మెదక్ జిల్లా పాపన్నపేట మండలం మార్చి 24** పాపన్నపేట మండలం తమ్మాయిపల్లి గ్రామంలో సోమవారం అంగరంగ వైభవంగా నూతనంగా నిర్మించిన మల్లికార్జున స్వామి , కళ్యాణ మహెూత్సవానికి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి. అనంతరం ఆలయ అర్చకులు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ వైస్ ఛైర్మెన్ లావణ్య రెడ్డి మాజీ జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షులు తాడేపు సోములు, ఏడుపాయల దేవస్థానం మాజీ ఛైర్మెన్ బాలగౌడ్ , మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మెన్ పోలీస్ వెంకట్రాంరెడ్డి రెడ్డి, మండల మాజీ సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు జగన్, మాజీ ఎంపీపీ దుర్గయ్య,తాజా మాజీ సర్పంచ్ లు శ్రీనాథ్ లింగారెడ్డి, మల్లేశం, గ్రామ అధ్యక్షులు సుభాష్ రెడ్డి, నాయకులు అనిల్ రెడ్డి, శ్రీశైలం, సాయిలు, మనోహర్, రాజు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కడప మేయర్ అవినీతిపై విచారణ

**కడప, మార్చి24:**పలు ఆరోపణల నేపథ్యంలో కడప మేయర్, వైసీపీ నేత సురేశ్ బాబుపై విజిలెన్స్ విచారణ పూర్తయింది. దీంతో ఆయనకు రాష్ట్ర ప్రభుత్వం సోమవారం షోకాజ్ నోటీసులు జారీ చేసింది.మేయర్ పదవి నుంచి ఎందుకు తొలగించకూడదో 15 రోజుల్లో సమాధానం చెప్పాలని ఆ నోటీసుల్లో మేయర్ సురేశ్ బాబుకు ప్రభుత్వం స్పష్టం చేసింది. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఈ షోకాజ్ నోటీసులపై సమాధానం చెప్పాలంటూ మేయర్ సురేష్ బాబును టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాస్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆ క్రమంలో సోమవారం విలేకర్ల సమావేశంలో శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు. నగరంలో మేయర్ సురేష్ బాబు తన ఇష్టా రీతిగా కాంట్రాక్టులు కేటాయించారనే ఆరోపణలు ఉన్నాయి.

## ప్రజావాణి దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రజావాణి ఫిర్యాదులు :169



**కరీంనగర్, మార్చి 24** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్లతో కలిసి కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు ప్రజావాణి ఆశ్రయిస్తున్నారని, ఎన్నో వ్యయ ప్రయాసలతో ఇక్కడికి వస్తున్న వారి దరఖాస్తులను వీలైనంత త్వరగా పరిష్కరించాలని అన్నారు. సంబంధిత అధికారులు శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులతో పాటు పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలని అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 169 దరఖాస్తుల స్వీక రించగా వాటిని వెంటనే సంబంధిత అధికా రులకు బదిలీ చేసి పరిష్కరించాలని ఆదే శించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మి కిరణ్, ప్రఫుల్ దేశాయి, మున్సిపల్ కమిషనర్ చాహత్ భాజ్ పాయి, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీఓలు రమేష్, మహేశ్వర్, వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కమిషనర్ గౌస్ అలం కలిసిన కాంగ్రెస్ నేతలు




**కరీంనగర్, మార్చి 24 :** కరీంనగర్ కమిషనర్ ఆఫ్ పోలీస్ గా నూతనంగా నియమితులైన గౌస్ అలం ని మర్యాదపూ ర్వకంగా కలిసి, శాలువాతో సత్కరించి మొక్క తొట్టినీ తెలంగాణా రాష్ట్ర రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ పడాల రాహుల్ మరియు యువజన కాంగ్రెస్ నేతలు కృతజ్ఞతలు తెలి పారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ అసెంబ్లి యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పంజాల కృప సాగర్, జిల్లా అధికార ప్రతినిధి మాడుగుల ప్రవీణ్, కరీంనగర్ పట్టాన యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఉప్పరి విశాల్, కరీంనగర్ రూరల్ మండల అధ్యక్షులు గట్టు ప్రశాంత్ గౌడ్, యువజన కాంగ్రెస్ నేతలు అర్జున్ గౌతం రెడ్డి, జప శ్రవణ్ రెడ్డి, తదితరుల ఉన్నారు.

## అధికారం కోల్పోయిన తగ్గని అహంకారం

### జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ అజీమ్



**కరీంనగర్, మార్చి 24:** బి ఆర్ ఎస్ పార్టీ అధికారం కోల్పోయిన కార్యకర్తల అం కరం తగ్గలేదని జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ అజీమ్ అన్నారు. కరీంనగర్ లోని సోమవారం ఆయన విలే కరులతో మాట్లాడుతూ కేటీఆర్ సభ సంద ర్భంగా బందోబస్తులో ఉన్న కానిస్టేబుల్ పద్మజ పైకి బైకు దూసుకెళ్లేన సంఘటనలో ఆమెకు గాయపడినన్నారు బి ఆర్ ఎస్ కార్యకర్తలు నిర్లక్ష్యం వల్లే ఈ సంఘటన చోటు చేసుకుందని ఆరోపించారు. దీని కేటీఆర్ పూర్తిగా బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. రోడ్డుపై నిరంతరం డ్యూటీ చేసే పోలీసుల పైకి వాహనాలను తీసుకెళ్లడం అహంకారానికి నిదర్శనం అన్నారు. కానిస్టే బు ల్‌పద్మజా కుపూర్తిస్థాయిలోచికిత్స అందిం చి ఆకుటు ంబాని కిన్యాయం చేయాలనీ ఆయనకోరారు.

## కేరళ రాష్ట్రం తరహాలో పట్టణ ప్రాంతాలలో ఉపాధి హామీ పని కల్పించాలి.




### మున్సిపాలిటీలో విలీనమైన గ్రామాలకు గ్రామీణ ఉపాధి హామీ యధావిధిగా కొనసాగించాలి.

**కరీంనగర్, మార్చ్ 24 :** కరీంనగర్ కలెక్టరేట్ ముందు మున్సిపాలిటీలో విలీనమైన గ్రామాలకు ఉపాధి హామీ పని కల్పించాలని డిమాండ్ చేస్తూ సోమవారం 100 మంది కార్మికులతో కలిసి వ్యవసాయ కార్మిక సంఘం కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కవ్వంపల్లి అజయ్ వడ్ల రాజులు మాట్లాడుతూ కేరళ రాష్ట్రం తరహాలో జిల్లాలో పట్టణాలలో గ్రామాలలో గ్రామీణ ఉపాధి హామీ యధావిధిగా కొనసాగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మున్సిపాలిటీ కార్పొరేషన్ చుట్టుపక్కల ఉన్న గ్రామాలలో పని లేక కార్మికులు కుటుంబాలను వీధిన పడే పరిస్థితికి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పని చేసి జీవనోపాధి పొందే కార్మికులు పని లేక రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. జాబ్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి పని కల్పించాలని టెక్నికల్ గా కార్మికులు పట్టణ ప్రాంతాలలో ఉన్నారు. కాబట్టి అధికారులు మీకు ఉపాధి హామీ లేదని అంటున్నారు. విలీనమైన గ్రామాలలో ఉపాధి హామీ పని వెంటనే కల్పించాలని లేనియెడల రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం కరీంనగర్ జిల్లా కమిటీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రాయి కంటి శ్రీనివాస్, సహాయ కార్యదర్శి సుంకర సంపత్, మహిళా కూలీల జిల్లా కన్వీనర్ గుండాల సరిత, కో-కన్వీనర్ జి. విజయలక్ష్మి, భాగ్యలక్ష్మి ప్రమీల ఎల్లవ్వ తదితరులు పాల్గొన్నారు.

## సలాబత్పూర్ ఆలయ కమిటీ ఏర్పాటు

**కామారెడ్డి,మార్చి 24:** కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలంలో ప్రసిద్ధిగాంచిన పవిత్ర పుణ్యక్షేత్రం సలాబత్పూర్ ఆంజనేయస్వామి ఆలయానికి నూతన కమిటీని ఏర్పాటు- చేస్తూ సోమవారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మండలంలోని పెద్ద శక్కర్గ గ్రామానికి చెందిన మాజీ జడ్పీటీసీ లింగప్ప పటేల్, మాజీ ఎంపీపీ అనుసుయబాయి కుమారుడు రామ్‌పటేల్ ను చైర్మన్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఆలయ ధర్మకర్తల సభ్యులుగా శ్రీనివాస్, -కై-లాష్, నాగనాథ్, కుశాల్ రావు, పండరి, లక్ష్మీబాయిని నియమించారు.

# టీబీ వ్యాధి ఉన్నవారు తుమ్మినప్పుడు వచ్చే తుంపిర్లను పిల్చడం వల్ల టీబీ వ్యాధి వచ్చే అవకాశం ఉంది




**కరీంనగర్, మార్చ్ 24** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం మీటింగ్ హాల్లో వరల్డ్ టీబి డే సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ అధ్యక్షతన రి ఓరియంటేషన్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ మాట్లాడుతూ టీబీ వ్యాధి వ్యాప్తికి కారణమయ్యే మైక్రో బ్యాక్టీరియం టుబర్కులోసిస్ క్రిములు కలిగి ఉన్న వ్యక్తితో క్లోజ్ గా ఉన్న మరియు వారు దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు వచ్చేటువంటి తుంపర్లను పీల్చడం వల్ల ఆరోగ్యవంతులకు ఈ వ్యాధి వ్యాపించే అవకాశం ఉంది. కాబట్టి ఈ వ్యాధి సోకకుండా టీబీ పేషెంట్లు దగ్గినప్పుడు తుమ్మినప్పుడు తుంపర్లు ఇతరులకి సోకకుండా కవర్ చేసుకోవాలి మరియు ఎవరు దగ్గినా తమ్మిన మనము ఆ తుంపర్లను పీల్చకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఎవరైతే పోషకాహారం లోపం కలిగి ఉన్న మరియు హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి ఉన్నటువంటి వారు ఎక్కువగా ఈ జబ్బుకు గురయ్యే అవకాశాలున్నాయి. అదేవి ధంగా ఎక్కడైతే గుంపులు గుంపులుగా అపరిశుభ్రమైన వాతావ రణంలో ఉండే వారికి కూడా ఈ క్షయ వ్యాధి తొందరగా సోకే అవకాశం ఉంటుందని ప్రజల్లో అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ దగ్గు, దగ్గినప్పుడు కళ్ళే లో రక్తం పడటం, జ్వరము, బరువు తగ్గడము, తొందరగా అలసిపోవడం, ఛాతిలో నొప్పి లక్షణాలు ఉన్నటువంటి వారు తప్పకుండా టీబి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని టీబీ నిర్ధారణ అయితే 6 నుంచి 12 నెలల వరకు డాట్స్ ద్వారా పూర్తి చికిత్స ఉచితంగా అందించబడుతుందని మరియు వారికి మందులు వాడుతున్న కాలంలో నెలకు ?1000 చొప్పున పోషకాహారం కొరకు నగదు వారి బ్యాంక్ అకౌంట్ కి జమ చేయడం జరుగుతుంది. ఈ టీబి వ్యాధి రాకుండా పిల్లలకి పుట్టిన వెంటనే బీసీజీ వ్యాక్సినేషన్ సార్వత్రిక వ్యాధినిరోధక టీకా కార్యక్రమంలో ఇస్తున్నాం. ఈ బీసీజీ వ్యాక్సిన్ ఇవ్వడం వల్ల టీబీ వ్యాధి రాకుండా ఉంటుంది. టీబీ వ్యాధి లక్షణాలు ఉన్నవారికి అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మరియు సామాజిక ఆరోగ్య కేంద్రంలోనూ, జిల్లా ఆస్పత్రిలోనూ ఉచితంగా పరీక్షలు చేస్తున్నాం. వ్యాధి లక్షణా లున్నవారు తొందరగా పరీక్షించుకొని టీబి నిర్ధారణ అయితే మందులు డాట్స్ ద్వారా క్రమ పద్ధతిలో వాడినట్లయితే పూర్తిగా తగ్గించుకోవచ్చు, సక్రమంగా వాడకపోయినట్లు అయితే ఇది మొండి క్షయ వ్యాధిగా మారే అవకాశం ఉంటుంది. కాబట్టి టీబీ వ్యాధిగ్రస్తులు ప్రభుత్వము ఉచితంగా అందిస్తున్న ఒకటి నుంచి రెండు లక్షల రూపాయల విలువగల మందులను సక్రమంగా వాడుకొని టీబీ పూర్తిగా తగ్గించుకునే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ సందర్భంగా టీబి వ్యాధి నివారణ కార్యక్రమంలో ఉత్తమ సేవలందించిన వైద్యాధికారులకి, టీబీ నోడల్ పర్సన్స్ కు, ఆశ నోడల్ పర్సన్స్ కు, ఇతర వైద్య సిబ్బందికి ప్రశంస పత్రాలు బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్టేట్ టీం అధికారులు హేపోజిబా, ఉష, సంపత్ మరియు జిల్లా ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సాజిద్, డాక్టర్ విప్లవ శ్రీ, డాక్టర్ సన జ వేరియా, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు, టీబీ కోఆర్డినేటర్లు, టీబీ నోడల్ పర్సన్స్ మరియు ఆశ ఫెసిలిటేటర్స్ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు

# చొప్పదండి మండల పంట నష్టపోయిన రైతులను

### ఎంఎల్ఏ మేడిపల్లి సత్యం సందర్శించి భరోసా కల్పించాలి

### బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి



**కరీంనగర్/చొప్పదండి, మార్చి 24** చొప్పదండి మండలంలో పంట నష్టపోయిన రైతులను ఎంఎల్ఏ మేడిపల్లి సత్యం పరామర్శించి భరోసా కలుగ చేసి నష్టపరిహారం ఇప్పించిఆదుకోవాలని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు, మండల ఎంపిటిసి ఫోరం మాజీ అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఇప్పటివరకు పంట నష్టపోయిన రైతులను, రాష్ట్ర మంత్రులు గాని, శాసనసభ్యులుగాని పరామర్శించక పోవడం విడ్డూరమని నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకునే ఆలోచనలో లేదని రైతులు ఆందోళన చెందుతున్నారని సింగిరెడ్డి కృష్ణారెడ్డి పేర్కొన్నారు. చొప్పదండి మండలం కాట్నపల్లి, మల్లన్నపల్లి గ్రామాల్లో అకాల వర్షం, గాలి దుమారాల ధాటికి దెబ్బ తిన్న వివిధ రైతుల మొక్కజొన్న, వరి పంటలను బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మి నారాయణ, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు అన్నాడి రాజిరెడ్డితో కలసి పరిశీలించి ప్రభుత్వం దృష్టికి రైతుల సమస్యను తీసుకు వెళ్తామని భరోసా కల్పించారు. అనంతరం సింగిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఒక్క కాట్నపల్లి, మల్లన్నపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోనే సుమారు మూడు వందల ఎకరాల పంట నష్టం జరిగిందని ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం పంట నష్టం అంచనాలు రూపొందించి నివేదిక పంపమని క్షేత్ర స్థాయి ఆదికారులను అదేశించలేదనిదీనితో గతంలో మాదిరే ఎలాంటి నష్ట పరిహారం అందదనే ఆందోళన లో రైతులు ఉన్నారనిఅందుకే స్థానిక శాసన సభ్యులు ఒక్కసారి నియోజక వర్గం పర్యటించి రైతుల్లో భరోసా నింపాలని ఆయన కోరారు. వ్యవసాయ అధికారులు, రెవెన్యూ అధికారులు తయారు చేస్తున్న పంట నష్ట పరిహార నివేదికలు ఏ రోజుకారోజు గ్రామ, మండల పంచాయతీ నోటీసు బోర్డులో అంటించాలని ప్రజల అభ్యం తరాలను పరిష్కరించాలని సర్వే పారదర్శకంగా సాగాలనిఅంతే కాని అధికార పార్టీ నాయకుల దొడ్ల లో కూర్చుని నివేదికలు రూపొందించవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఒకవైపు భూగర్భ జలాలు తగ్గిపోయి రైతులు ఆందోళన లో ఉంటే మరోవైపు చేతికి అందివచ్చిన పంటలు అకాల వర్షాలతో నెలమట్టమవడం చూసి రైతులు ఆవేదన చెందుతున్నా రన్నారు.ప్రకృతీ వైపరీత్యాలను తట్టుకోడానికి పంటల భీమాను అమలు చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన చేతిగుర్తు ప్రభుత్వం ఇప్పుడు రైతులకు మొండి చేయి చూపడం వలననే ఇలాంటి విపత్తు సంభవించినప్పుడు రైతులు నష్ట పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు తోట కోటేష్, గొల్ల గట్టయ్య ,మొగిలి సారయ్య,, గన్ను నరసింహారెడ్డి కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు, దొంతి సారపు సంపత్, గుమ్లాపూర్ మాజీ ఉపసర్పంచ్ విలసాగరం అంజయ్య, సాదుల రమేష్ వెంకటరమణ, బండారి సంపత్ రైతులు చీకటి శ్రీనివాస్, ఎడవల్లి లచ్చయ్య, దొంతి సారపు కనకయ్య ,గన్ను బుచ్చి రామ్ రెడ్డి, వెంకటస్వామి, మల్లేశం పాల్గొన్నారు

# టీబీ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి.

### వ్యాధిగ్రస్తులు క్రమం తప్పకుండా మందులు వాడాలి.టి.బి కో ఆర్డినేటర్ అశోక్.



**కరీంనగర్, మార్చి 24** నెహ్రూ యువ కేంద్ర కరీంనగర్, యువశక్తి యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో వరల్డ్ టీబీ డే కార్యక్రమాన్ని ట్రైబల్ డిగ్రీ కళాశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిబి జిల్లా కో- ఆర్డినేటర్ అశోక్ హాజరై వరల్డ్ టీబి డేని ఉద్దేశించి మాట్లాడారు. టీబీ వ్యాధి పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలని, అనుమానం ఉన్న వారంతా టీబి పరీక్ష చేయించుకోవాలన్నారు. ప్రాథమిక దశలోనే టీబీని గుర్తించి మందులు వాడితే సులభంగా నయమవుతుందని అన్నారు. ప్రభుత్వాసుపత్రి లోనూ టీబీ పరీక్ష అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్న వారికి టీబీ తొందరగా వ్యాపిస్తుందని, అందువల్ల సమతుల పోషకాహారం తీసుకోవాలని సూచించారు. టీబీ వ్యాధి పరీక్షలకు ప్రైవేట్ ఆసుపత్రిలో రూ.15 వేల వరకు ఖర్చు అవుతుందని, ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ పరీక్ష ఉచితంగా చేయడంతో పాటు మందులు అందిస్తారని తెలిపారు.

ప్రభుత్వం తరపున ప్రతి నెలా టీబీ వ్యాధిగ్రస్తులకు అందిస్తున్న రూ.500 పోషకాహారానికి వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థుల కు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్, అధ్యాపకులు, యువశక్తి యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమిద్దాం




### ఐద్వా జిల్లా కార్యదర్శి కోనేటి నాగమణి

**కరీంనగర్, మార్చ్ 24**
అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ముకుందలాల్ మిశ్రా భవన్ లో భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి కోనేటి నాగమణి భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వతంత్ర పోరాటంలో నేను సైతం అంటూ చిన్న వయసులోనే దేశం కోసం ప్రాణాలర్పించిన యోధుడు అని, ఉరి కంబాన్ని సైతం చిరునవ్వుతోనే ఆహ్వానించిన మహోన్నతమైన వ్యక్తులు భగత్ సింగ్, సుక్ దేవ్ రాజుగూర్ లా స్ఫూర్తితో పోరాటం ఉధృతం చేయాల్సిన అవసరం ఉంది అన్నారు. బడుగు బలహీన వర్గాల కోసం మహిళల కోసం అనేక రూపాల్లో పోరాటం చేసిన వ్యక్తి భగత్ సింగ్ వారి స్ఫూర్తితో ఐద్వా పోరాటంలో ముందుండాలని పిలుపునిచ్చార ు. ముకుం దలాల్ మిశ్రా భవన్ లో భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి కోనేటి నాగమణి భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు మాట్లాడుతూ స్వతంత్ర పోరాటంలో నేను .అనంతరం 10 వ డివిజన్ కమిటీ 17 మందితో వేయడం జరిగింది. అధ్యక్షురాలుగా ఎం నాగమణి, ప్రధాన కార్యదర్శిగా యు లక్ష్మి, ఉపాధ్యక్షురాలుగా జి రజిని, ఉపాధ్యక్షులుగా ఎం.లక్ష్మి సహాయ కార్యదర్శిగా జి శారద సహాయ కార్యదర్శిగా బి సుగుణ కమిటీ సభ్యులుగా బి తిరుమల జి భూలక్ష్మి పి వనిత ఏం స్వర్ణ యు శైలజ ఎం శారద ఎం కీర్తన కే కనకలక్ష్మి ఎం గీత బి రమణమ్మ కే సుజన కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు ద్యావ అన్నపూర్ణ లక్ష్మి సువర్ణ మనము వీణ సంపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్లో చలివేంద్రం ప్రారంభం



**కరీంనగర్, మార్చ్ 24** కరీంనగర్ రెవెన్యూ క్లబ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ మెయిన్ గేట్ వద్ద చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వివిధ పనుల కోసం, ప్రజావాణిలో దరఖాస్తు సమర్పించేందుకు కలెక్టరేట్ కు వచ్చే ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డిఓ మహేశ్వర్, ఉద్యోగుల సంఘం నాయకులు దారం శ్రీనివాస్ రెడ్డి, కాళీ చరణ్ తదితరులు పాల్గొన్నారు

## బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు

**కరీంనగర్/కొత్తపల్లి, మార్చి 24 :** కొత్తపల్లి మండల బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు కొత్తపల్లి మండల బాలల పరిరక్షణ కమిటీని ఏర్పాటు చేసినట్లు డిసిపియు పిఓ శాంత తెలిపారు. సోమవారం కొత్తపల్లి ఎంపీడీవో జై శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన కమిటీ ఏర్పాటు చేసి సమావేశం నిర్వహించామని అన్నారు. బాల కార్మికులు లేని మండలం గా తీర్చిదిద్దాలని సభ్యులు తీర్మానించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా డిసిపియు సిబ్బంది బాల కార్మిక చట్టాలు, బాల్య వివాహాలు, చైల్డ్ హెల్ప్ లైన్ గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ నరసింహయ్య, ఎంఈఓ ఆనందం, ఎస్ హెచ్ ఓ మహేష్, ఏ ఎల్ వో రఫీ, సూపర్వైజర్ అరుణ, డి సి పి యు సిబ్బంది స్వప్న, ప్రియాంక పాల్గొన్నారు.

# పై బాల్ ట్యాంపరింగ్ ఆరోపణలు..



ఐపీఎల్ 2025 మూడో మ్యాచ్ నిన్న చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియంలో ముంబై ఇండియన్స్ చెన్నై సూపర్ కింగ్స్ జట్ల మధ్య జరిగింది. ఈ మ్యాచులో చెన్నై నాలుగు వికెట్ల తేడాతో ముంబైపై విజయం సాధించింది. కానీ మ్యాచ్ సమయంలో చెన్నై ఆటగాళ్లు బాల్ ట్యాంపరింగ్‌కు పాల్పడ్డారనే ఆరోపణలు వస్తున్నాయి. ఎందుకంటే అందుకు సంబంధించిన ఓ వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది.ఆ వీడియోలో ఏముందంటే..వీడియోలో చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్, లెఫ్ట్ హ్యాండ్ పేసర్ ఖలీల్ అహ్మద్‌ను ఏదో సైగ చేస్తూ కెమెరాకు చిక్కాడు. ఆ క్రమంలో ఖలీల్ అహ్మద్ తన ప్యాంటు జేబులోంచి ఏదో తీస్తున్నట్లు కనిపిస్తుంది. అలాగే, రుతురాజ్ గైక్వాడ్ కూడా అతనికి ఏదో ఇచ్చిన తర్వాత, అతను దానిని తన జేబులో ఉంచుకున్నాడు. ఇది ఇద్దరు ఆటగాళ్ల మధ్య జరిగిన రహస్య సంభాషణగా అనిపిస్తుంది. ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో చెక్కర్లు కోడుతోంది.అసలు ఏం ఇచ్చాడు..ఈ వీడియో ప్రస్తుతం పెద్ద చర్చకు దారితీసింది. ఎందుకంటే ఈ వీడియో చూసిన అనేక మంది ఈ ఆటగాళ్లు బాల్ ట్యాంపరింగ్‌కు పాల్పడ్డారని ఆరోపిస్తున్నారు. రుతురాజ్‌కు పేసర్ ఖలీల్ అహ్మద్ ఇసుక లాంటి అట్ట ముక్క ఇచ్చాడని పలువురు ఆరోపిస్తున్నారు. ఆ ఇసుక అట్టను బంతిపై రుద్దడం వల్ల బంతి బౌలర్లకు సహాయపడుతుందని అంటున్నారు. ఇది ఫాస్ట్ బౌలర్ల బంతిని స్వింగ్ చేయడానికి సులభతరం చేస్తుందని నిపుణులు చెబుతున్నారు.చెన్నైపై రెండేళ్ల వేటు తప్పదా..ఈ ఆరోపణల నేపథ్యంలో ఐపీఎల్ బోర్డ్ ఈ అంశంపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి మరి. చెన్నై సూపర్ కింగ్స్ జట్టు ఇప్పటికే గతంలో ఇలాంటి ఫిక్సింగ్ ఆరోపణలపై 2 సంవత్సరాల నిషేధాన్ని ఎదుర్కొంది. ఇప్పుడు అదే చెన్నై జట్టుపై మళ్ళీ బాల్ ట్యాంపరింగ్ ఆరోపణలు వచ్చాయి. దీనిపై చెన్నై ఫ్రాంచైజీ నుంచి ఇంకా ఎలాంటి సమాచారం రాలేదు. ఇది చూసిన నెటిజన్లు మాత్రం చెన్నైకి మరో రెండేళ్ల వేటు తప్పదని కామెంట్లు చేస్తున్నారు.

# నల్ల ట్యాక్సీ అంటూ ఆర్చర్‌పై వివాదస్పద వ్యాఖ్యలు.. హర్భజన్‌పై తీవ్ర ఆగ్రహం





తనదైన శైలిలో ఎప్పుడూ దూకుడుగా మాట్లాడే హర్భజన్ సింగ్ తాజాగా మరో వివాదంలో చిక్కుకున్నాడు. ప్రస్తుతం ఐపీఎల్ కామెంటేటర్‌గా వ్యవహరిస్తున్న హర్భజన్ సింగ్ తాజాగా ఉప్పల్‌లో జరిగిన సన్ రైజర్స్ హైదరాబాద్, రాజస్తాన్ రాయల్స్ మ్యాచ్ సందర్భంగా వివాదాస్పద వ్యాఖ్యలు చేశాడు. రాజస్తాన్ రాయల్స్ తరపున ఆడుతున్న ఇంగ్లండ్ బౌలర్ జోఫ్రా ఆర్చర్ రంగును ఉద్దేశించి మాట్లాడాడు. అవి జాత్యాహంకార వ్యాఖ్యలు అంటూ నెటిజన్లు తప్పుపడుతున్నారు ఆదివారం ఎస్ఆర్‌హెచ్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆర్చర్ భారీగా పరుగులు సమర్పించుకున్నాడు. 4 ఓవర్లు వేసి ఒక్క వికెట్ కూడా తీయకుండా 76 పరుగులు ఇచ్చాడు. ఎస్ఆర్‌హెచ్ ఇన్నింగ్స్ 18వ ఓవర్ వేసిన ఆర్చర్ బౌలింగ్‌లో హెన్రిచ్ క్లాసెన్ రెండు ఫోర్లు బాదాడు. ఆ సందర్భంగా హర్భజన్ మాట్లాడుతూ.. లండన్‌లో నల్ల ట్యాక్సీల మీటర్ వేగంగా పరిగెడుతుందని, ఇక్కడ ఆర్చర్ సాబ్ మీటర్ కూడా వేగంగా పరిగెడుతోంది అంటూ హర్భజన్ కామెంట్ చేశాడు. ఆర్చర్ రంగును పరోక్షంగా ఉద్దేశిస్తూ.. ఆ నల్ల ట్యాక్సీలతో పోల్చడంపై వివాదం రాజుకుంది.ఈ వ్యాఖ్యలు నెటిజన్ల దృష్టికి వెళ్లడంతో వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. హర్భజన్ మాట్లాడిన మాటలకు సంబంధించిన వీడియోను షేర్ చేస్తూ అతడిపై విమర్శలు చేస్తున్నారు. భజ్జీని వెంటనే కామెంట్రీ ప్యానల్ నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు.

# గుడ్ న్యూస్..ఈ ఛార్జీలను తొలగించిన అమెజాన్..



ప్రముఖ ఈ కామర్స్ సంస్థ అమెజాన్ ఇటు యూజర్లకు డిస్కౌంట్లు ఇవ్వడంతోపాటు మరోవైపు విక్రయదారులకు కూడా ప్రత్యేక రాయితీలను అందిస్తోంది. ఈ క్రమంలోనే తాజాగా అమెజాన్ ఇండియా కీలక నిర్ణయం తీసుకుంది. ఆ వివరాలేంటో ఇక్కడ చూద్దాం. ప్రస్తుత రోజుల్లో అనేక మంది వారు తయారు చేసిన ఉత్పత్తులను ఆన్ లైన్ విధానంలో ఫ్లిప్ కార్ట్, అమెజాన్ వంటి సంస్థల ద్వారా సేల్ చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. అలాంటి వారికి అమెజాన్ ఇండియా తాజాగా గుడ్ న్యూస్ తెలిపింది. ఈ క్రమంలో రూ.300 కంటే తక్కువ ధర ఉన్న 1.2 కోట్ల ఉత్పత్తులపై రిఫెరల్ ఫీజులను పూర్తిగా రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది.పెద్ద ఉపశమనంఇప్పటివరకు అమెజాన్ ప్లాట్‌ఫామ్‌పై అమ్మకాలు జరిపే ప్రతి విక్రేతకు రిఫెరల్ ఫీజు అనేది ప్రధాన భారంగా ఉండేది. కానీ ఇప్పుడు వారి ఉత్పత్తులు అమ్ముతున్నవారికి ఈ ఫీజును తొలగించడంతో అమెజాన్ ద్వారా అమ్మకాలు చేస్తున్న వ్యాపారాలకు పెద్ద ఉపశమనం కలిగింది. ఈ మార్పుతో విక్రేతలకు, ముఖ్యంగా చిన్న వ్యాపారాలకు తమ ఉత్పత్తులకు సంబంధించి మరిన్ని లాభాలు రానున్నాయి.విక్రేతలకు మెరుగైన అవకాశాలుఈ కొత్త నిర్ణయం ద్వారా ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న విక్రేతలు, చిన్న వ్యాపారాలు, అమెజాన్ ప్లాట్‌ఫామ్‌లో మరింత స్థిరపడేందుకు అవకాశం లభిస్తుంది. ఈ నేపథ్యంలో అమెజాన్ ప్రస్తుతం 135 విభాగాల్లో రిఫెరల్ ఫీజును తొలగించింది. వాటిలో దుస్తులు, బూట్లు, ఫ్యాషన్ ఆభరణాలు, కిరాణా ఉత్పత్తులు, గృహ అలంకరణ, అందం, బొమ్మలు, వంటగది ఉత్పత్తులు, ఆటోమోటివ్ వస్తువులు, పెంపుడు జంతువుల వంటి పలు రకా ల ఉత్పత్తులు ఉన్నాయి.మరోవైపు కస్టమర్లకు కూడా..అమెజాన్ ఒక కిలో కంటే తక్కువ బరువున్న వస్తువుల నిర్వహణ రుసుములను కూడా తగ్గించింది. ఈ మార్పుతో, విక్రేతలు తక్కువ రుసుము చెల్లించి తమ ఉత్పత్తులను సులభంగా స్టోర్ చేసుకోవచ్చు. ఇదే సమయంలో అమెజాన్ ఫ్లాట్ రేట్ షిప్పింగ్ విధానాన్ని కూడా ప్రవేశపెట్టింది. ఈ వ్యవస్థ ద్వారా, ఉత్పత్తుల బరువు, పరిమాణం లేదా దూరం వంటి అంశాలు కాకుండా, ఒక స్థిరమైన ధరను మాత్రమే వసూలు చేస్తాయి.ఈ కొత్త రేట్ ఇకపై 75 నుంచి రూ.65కి తగ్గింది. ఇది షిప్పింగ్ ఖర్చులను మరింత తగ్గిస్తుంది. ఈ క్రమంలో రుసుములను తగ్గించడం వల్ల కస్టమర్లకు కూడా తక్కువ ధరలకు ఉత్పత్తులు లభించనన్నాయి. ఈ కొత్త నిర్ణయాలు, కొత్త రుసుములు అమల్లోకి వస్తాయి.

## భారీ లాభాల్లో ముగిసిన దేశీయ స్టాక్ మార్కెట్లు

ఇవాళ స్టాక్ మార్కెట్లు భారీ లాభాల్లో ముగిశాయి. గత వారం వరుసగా ఐదు రోజుల పాటు భారీ స్థాయిలో పెరిగిన భారత స్టాక్ మార్కెట్లు ఈ వారం ప్రారంభం రోజున సైతం అదే తీరు కొనసాగించాయి. మార్కెట్లకు విదేశీ జోష్, ఫెడ్,ఎఫ్ఐఐల పెట్టుబడుల బూస్టింగ్ భారీగా ప్రభావం చూపింది. ఈ ఉదయం మార్కెట్ ప్రారంభమైన కొన్ని నిమిషాలు ఒడిదుడుకులు ఎదుర్కొని ఆ తర్వాత నుంచి ఏకబిగిన మార్కెట్లు భారీగా పెరిగాయి.తొలుత మార్కెట్ సెంటిమెంట్ బాగుండడంతో అన్ని ఇండెక్స్ లు ఈ వారాన్ని లాభాలతో ప్రారంభించాయి. మార్కెట్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 1,079 పాయింట్లు పుంజుకొని 77,984 వద్ద నిలిచింది. ఒక దశలో సెన్సెక్స్ 80వేల మార్క్ ని టచ్ చేయడం ఇవాల్టి ట్రేడింగ్ లో ఒక



విశేషం. ఇక, నిఫ్టీ 308 పాయింట్లు ఎగబాకి 23,658 దగ్గర నిలిచింది. బ్యాంక్ నిఫ్టీ ఇవాళ ఏకంగా 1,111 పాయింట్లు పెరిగి 51,704 దగ్గర ముగిసింది. ఫిన్ నిఫ్టీ 489 పాయింట్లు పెరిగి 25, 057 దగ్గర ముగియగ, బ్యాంక్ ఎక్స్ భారీగా 1,471 పాయింట్లు పెరిగి 59,644 దగ్గర ముగిసింది.అటు, మిడ్ క్యాప్ ఇండెక్స్‌లు కూడా లాభాల్లోనే ముగిశాయి. డాలరుతో పోలిస్తే రూపాయి విలువ రూ. 85.59 దగ్గర ఉంది. ముఖ్యంగా బ్యాంకింగ్ స్టాక్స్ అన్ని ఇండెక్స్ లను ముందుకు నడిపించాయి. దీంతో వరుసగా ఆరో ట్రేడింగ్ సెషన్‌లోనూ సూచీలు భారీగా లాభపడ్డాయి. దీంతో మదుపర్ల సంపదగా భావించే బీఎస్ఈలోని ఆయా కంపెనీల మార్కెట్ విలువ దాదాపు రూ.5 లక్షల కోట్ల మేర పెరిగి

## ఒకే రీఛార్జ్‌తో ముగ్గురికి ఉపయోగం.. సరికొత్త ప్లాన్ ప్రవేశపెట్టిన బీఎస్ఎన్ఎల్




భారత టెలికాం రంగంలో ఆయా కంపెనీల మధ్య పోటీ క్రమంగా పెరుగుతోంది. ఈ క్రమంలో ప్రధానంగా ప్రభుత్వ సంస్థ వినియోగదారులను ఆకట్టుకునేందుకు ప్రత్యేక ఆఫర్లను ప్రకటిస్తోంది. ఈ నేపథ్యంలోనే తాజాగా, బీఎస్ఎన్ఎల్ కొత్త ఫ్యామిలీ ప్లాన్‌ను అనౌన్స్ చేసింది. దీని స్పెషల్ ఏంటంటే ఒకే రీఛార్జ్‌తో ముగ్గురు కుటుంబ సభ్యులు సేవలను పొందవచ్చు. ఈ ప్లాన్ అన్ని పోస్ట్‌పెయిడ్ వినియోగదారుల కోసం అమల్లో ఉంటుందని కంపెనీ తెలిపింది.ఫ్యామిలీ ప్లాన్‌దీంతో కొత్తగా ప్రవేశపెట్టిన రూ.999 ఫ్యామిలీ ప్లాన్, వినియోగదారుల ఆదరణను క్రమంగా పెంచుకుంటోంది. ఈ ప్లాన్ ద్వారా ఒక వ్యక్తి రీఛార్జ్ చేసుకుంటే, మరో ఇద్దరు కూడా దీని సేవలను పొందవచ్చు. ఈ విధంగా, ముగ్గురు కుటుంబ సభ్యులు ఒకే ధరకు సేవలను వినియోగించుకోవచ్చు. ప్రత్యేకంగా ఈ ప్లాన్ ద్వారా వ్యక్తిగత ప్లాన్‌ల అవసరాన్ని తొలగించి, కుటుంబంలో ఉన్న వారందరికీ సమానమైన సేవలు అందించడం సాధ్యమవుతుంది.ఒకే రీఛార్జ్‌తో ముగ్గురికి సేవలుబీఎస్ఎన్ఎల్ ఫ్యామిలీ ప్లాన్ ప్రత్యేకత ఏమిటంటే, ఇది మూడు వేర్వేరు కనెక్షన్‌లను ఒకే రీఛార్జ్‌తో అనుసంధానం చేసుకోవచ్చు. దీంతో, వేర్వేరు వ్యక్తుల కోసం ప్రత్యేక రీఛార్జ్‌లు చేయాల్సిన అవసరం కూడా ఉండదు. ఒకే ప్లాన్‌లో ముగ్గురు కుటుంబ సభ్యులు సేవలను పొందవచ్చు. ఆ క్రమంలో ప్రతి యూజర్‌కు సొంతంగా 75 డేటా, రోజు 100 ఉచిత , అపరిమిత ఉచిత కాలింగ్ సౌకర్యాలు అందుబాటులో ఉంటాయి.రూ.999 ఫ్యామిలీ ప్లాన్‌లో భాగంగా ప్రతి వినియోగదారునికి 75 డేటా కేటాయించబడుతుంది. అంటే ఇది మొత్తం ముగ్గురికి కలిపి 300డేటా లభిస్తుంది. ముఖ్యంగా కుటుంబ సభ్యులు ఒకేసారి వాడటానికి, అలాగే, ప్రతి యూజర్‌కు రోజుకు 100 ఉచిత లభిస్తాయి.అపరిమిత కాలింగ్ సేవలుఈ ప్లాన్ మరో ముఖ్యమైన ప్రయోజనం ఏంటంటే అపరిమిత ఉచిత కాలింగ్. ఇది ప్రాథమిక వినియోగదారుకు మాత్రమే కాకుండా, కనెక్ట్ చేయబడిన ఇతర నంబర్లకు కూడా అపరిమిత ఉచిత కాలింగ్ సేవలను అందిస్తుంది.

## ధోని ఏ భాషకు ఎక్కువగా ఆకర్షితుడయ్యాడు.. హిందీ, ఇంగ్లీష్, తమిళ్ మాత్రం కాదు



క్రికెట్ ప్రపంచంలో మహేంద్ర సింగ్ ధోని గురించి తెలియని వారు దాదాపు ఉండరని చెప్పవచ్చు. ఎన్నో రికార్డులు నెలకొల్పిన ధోని, ఎప్పటికప్పుడు తన ఆట తీరుతో అభిమానులను ఆకర్షిస్తూనే ఉంటాడు. కొత్త కొత్త ప్రయోగాలు చేస్తూ వార్తల్లో నిలుస్తుంటాడు. ఈ క్రమంలోనే తాజాగా ధోని ఓ మీడియాతో మాట్లాడిన క్రమంలో తనకు ఎంతో ఇష్టమైన కామెంట్రీ, ప్రాంతీయ భాష గురించి ఆసక్తికరమైన విషయాలను పంచుకున్నాడు.ఆసక్తికరంగా ఉంటుందని..ఆ క్రమంలో మాట్లాడిన ధోని హిందీ, ఇంగ్లీష్, తమిళ భాషలపై ఆసక్తి చూపకుండా, విభిన్న ప్రాంతీయ భాష గురించి ప్రస్తావించడం విశేషం. ఆయన చెప్పినట్లు తనకు హర్యాన్వి భాషలో ఉన్న కామెంట్రీ అంటే ఇష్టమని ధోని తెలిపాడు. ఇది చాలా ఉత్సాహభరితంగా ఉంటుందని, చాలా ఆత్మీయంగా అనిపిస్తుందన్నారు. ఇది తన స్కూల్ సమయంలో రేడియో కామెంట్రీని గుర్తుకు తెస్తుందనీ ప్రస్తావించారు. ఆ పద్ధతి ఆసక్తికరంగా ఉంటుందని, ఆటను అనుభవించడానికి కొత్తగా అనిపిస్తుందన్నారు.అనేక విషయాలనుఈ క్రమంలో తాను ప్రాంతీయ భాషలలో ఉన్న కామెంట్రీని పెద్దగా వినలేదని, కానీ ముఖ్యంగా బిహారీ (భోజ్‌పురి) కామెంట్రీ ఉత్సాహంగా ఉంటుందని ధోని అభిప్రాయం వ్యక్తం చేశాడు. ప్రస్తుతం ఎక్కువగా ఇంగ్లీష్ లేదా హిందీ చూస్తున్నానని, కానీ వివిధ టోర్నమెంట్లలో ఉన్న అనుభవం ప్రతి ఒక్కరికి కొత్త అనుభూతులను ఇస్తుందన్నారు. ఆ క్రమంలో వారు మాకు అనేక విషయాలను పరిచయం చేస్తారని, అదే సమయంలో ఇతర విషయాలను కూడా పరిశీలిస్తామన్నారు.ప్రాంతీయ భాషల్లోప్రత్యేకంగా జట్టు వ్యూహం, వాటి మెరుగుదల కోసం విభిన్న ప్రాంతీయ భాషల్లో కామెంట్రీ వినడం ఎంతగానో సహాయపడుతుందన్నారు. ఆ విధంగా, జట్టు విషయంలో మార్పు చేసే అవకాశాలు పెరుగుతాయన్నారు. దీనిని బట్టి చూస్తే ధోని స్థానిక సమాజం, వారి అభిరుచులకు కూడా గౌరవం ఇస్తుందన్నారు.

## వైజాగ్‌లో వాతావరణం ఎలా ఉంది.. మ్యాచ్‌కు వర్షం అడ్డుపడుతుందా




వైజాగ్‌లో ఐపీఎల్ మ్యాచ్‌కు ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయి. 1,700 మంది పోలీసులతో భారీ భద్రతా ఏర్పాటు చేశారు. స్టేడియం సమీప ప్రాంతాల్లో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తున్నారు. ఇప్పటికే అభిమానులు భారీ సంఖ్యలో స్టేడియంకు చేరుకున్నారు. అయితే వైజాగ్‌లో వాతావరణ పరిస్థితి ఆందోళన కలిగిస్తోంది.విశాఖపట్నం ఓ ఐపీఎల్ మ్యాచ్‌కు ఆతిథ్యమివ్వబోతోంది. సోమవారం రాత్రి 7.30 గంటలకు ఢిల్లీ క్యాపిటల్స్ లక్నో సూపర్ జెయింట్స్ తలపడుతున్నాయి. ఈ మ్యాచ్‌కు ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయి. 1,700 మంది పోలీసులతో భారీ భద్రతా ఏర్పాటు చేశారు. స్టేడియం సమీప ప్రాంతాల్లో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తున్నారు. ఇప్పటికే అభిమానులు భారీ సంఖ్యలో స్టేడియంకు చేరుకున్నారు. అయితే వైజాగ్‌లో వాతావరణ పరిస్థితి ఆందోళన కలిగిస్తోంది వైజాగ్ చుట్టు పక్కల ప్రాంతాలు, అనకాపల్లి జిల్లాలో మధ్యాహ్నం వర్షం కురిసింది. వైజాగ్‌లో మాత్రం వర్షం కురవకపోయినప్పటికీ ఆకాశం మేఘావృతమై ఉంది. వర్షం కురిసే సూచనలు కనిపిస్తున్నాయి. వాతావరణ శాఖ కూడా వైజాగ్‌లో వర్షం కురిసే అవకాశం ఉందని పేర్కొంది. అయితే సోమవారం సాయంత్రం వరకు వైజాగ్ నగరంలో వర్షం కురవలేదు. మ్యాచ్ జరిగే సమయంలో కూడా వర్షం కురవకపోతే క్రికెట్ అభిమానులకు పండగే.

## ఐపీఎల్ బాగానే ఉంది.. మరింత మసాలా అవసరం లేదు: ఇంపాక్ట్ ప్లేయర్ రూల్‌పై ధోనీ స్పందన



ఐపీఎల్‌లో ఇంపాక్ట్ ప్లేయర్ అంటూ 2023లో ప్రవేశపెట్టిన కొత్త వెసులుబాటు పెద్ద చర్చనీయాంశంగా మారింది. ఈ నియమం ప్రకారం.. ఓ జట్టు ఒక ఆటగాడిని మరొక ఆటగాడితో భర్తీ చేసుకోవచ్చు. ఉదాహరణకు ఓ జట్టు బౌలింగ్ పూర్తి చేసిన తర్వాత, తమ బౌలర్‌ను ఓ బ్యాటర్‌తో భర్తీ చేసుకోవచ్చు.ఐపీఎల్‌లో ఇంపాక్ట్ ప్లేయర్ అంటూ 2023లో ప్రవేశపెట్టిన కొత్త వెసులుబాటు పెద్ద చర్చనీయాంశంగా మారింది. ఈ నియమం ప్రకారం.. ఓ జట్టు ఒక ఆటగాడిని మరొక ఆటగాడితో భర్తీ చేసుకోవచ్చు. ఉదాహరణకు ఓ జట్టు బౌలింగ్ పూర్తి చేసిన తర్వాత, తమ బౌలర్‌ను ఓ బ్యాటర్‌తో భర్తీ చేసుకోవచ్చు. అంటే బౌలింగ్ ఒకరితో, బ్యాటింగ్ మరొకరితో చేయించుకోవచ్చు. ఇది జట్టుకు అదనపు ప్రయోజనాన్ని ఇస్తుంది. అయితే, ఈ ఇంపాక్ట్ ప్లేయర్ అనేది అంతర్జాతీయ ఫార్మాట్‌లో అందుబాటులో లేదు.ఈ ఇంపాక్ట్ ప్లేయర్ నిబంధనను చాలా మంది మాజీలు తప్పు పడుతున్నారు. ఈ నిబంధన కారణంగా ఆల్ రౌండర్ల అవసరం తగ్గుతుందని అభిప్రాయ పడుతున్నారు. చెన్నై సూపర్ కింగ్స్ స్టార్ ఎంఎస్ ధోనీ కూడా ఈ నిబంధన పట్ల అంత సానుకూలంగా లేదు. 2024లో ధోనీ కూడా ఇంపాక్ట్ ప్లేయర్‌గా బరిలోకి దిగినప్పటికీ, 2023లో మాత్రం ఈ నిబంధనను వ్యతిరేకించాడు. ఇంపాక్ట్ ప్లేయర్ గురించి 2023లో ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. ఐపీఎల్ ప్రస్తుతం మంచి స్థానంలో ఉందని, దానికి మరింత మసాలా యాడ్ చేయాల్సిన అవసరం లేదని వ్యాఖ్యానించాడు.ఐపీఎల్ నిజంగా అద్భుతం. నాణ్యమైన క్రికెట్ ఆడుతున్నాం. ప్రతిభావంతులైన క్రికెటర్లు వస్తున్నారు. యువ క్రికెటర్లకు మంచి వేదిక దొరికింది. టీఆర్‌పీ బాగుంది. అది చాలు.. ఇంపాక్ట్ ప్లేయర్ అనేది ఆల్‌రౌండర్ల అవసరాన్ని తగ్గిస్తుంది లి అని ధోనీ వ్యాఖ్యానించాడు. ఇక, చెన్నై కెప్టెన్సీ విషయంలో కూడా ధోనీ స్పందించాడు. మ్యాచ్‌కు సంబంధించి 99 శాతం నిర్ణయాలన్నీ రుతురాజ్ మాత్రమే తీసు కుంటాడని, తాను కేవలం అతడికి అప్పుడప్పుడు సలహాలు మాత్రమే ఇస్తుంటానని ధోనీ చెప్పాడు.

# ఢిల్లీ, లక్నో హెడ్ టూ హెడ్..విన్ ప్రిడిక్షన్ ఎలా ఉందంటే..



18వ సీజన్ ఇండియన్ ప్రీమియర్ లీగ్ నాల్గో మ్యాచ్ కాసేపట్లో ఢిల్లీ క్యాపిటల్స్, లక్నో సూపర్ జెయింట్స్ జట్ల మధ్య మొదలు కానుంది. ఈ మ్యాచ్ విశాఖపట్నం వైఎస్సార్ స్టేడియంలో రాత్రి 7:30 గంటలకు ప్రారంభం కానుంది. రాత్రి 7:00 గంటలకు టాస్ జరుగుతుంది. ఈ క్రమంలో ఇరు జట్లు కూడా ఈ మ్యాచులో ఎలాగైనా గెలిచి తీరాలని చూస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఈ రెండు జట్లు హెడ్ టూ హెడ్ ఆడిన మ్యాచులలో ఏ జట్టు ఎక్కువగా గెలిచింది. ఇప్పుడు ఎవరు గెలిచే ఛాన్స్ ఎక్కువగా ఉందనే విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం.

ఈసారి ఎవరు గెలిచే ఛాన్స్..ఐపీఎల్ 2008 నుంచి ఢిల్లీ క్యాపిటల్స్, లక్నో సూపర్ జెయింట్స్ మధ్య మొత్తం ఐదు మ్యాచ్‌లు జరిగాయి. వాటిలో లక్నో 3 మ్యాచ్‌ల్లో గెలువగా, ఢిల్లీ క్యాపిటల్స్ 2 సార్లు విజయం సాధించింది. అయితే, గత సీజన్ గురించి మాట్లాడుకుంటే, రెండు జట్లు మొత్తం 2 సార్లు తలపడ్డాయి. ఇందులో లక్నో సూపర్ జెయింట్స్ రెండు సార్లు ఢిల్లీ క్యాపిటల్స్ చేతిలో ఓటమి పాలైంది. ఇక ఈసారి మాత్రం గూగుల్ గెలుపు అంచనా ప్రకారం చూస్తే ఢిల్లీ క్యాపిటల్స్ 54 శాతం గెలిచేందుకు అవకాశం ఉండగా, లక్నో సూపర్ జెయింట్స్ జట్టుకు 46 శాతం ఛాన్సుంది.ఈ స్టేడియంలో ప్రధానంగా..విశాఖపట్నం వైఎస్సార్ స్టేడియం పిచ్‌పై మొత్తం 15 ఐపీఎల్ మ్యాచ్‌లు జరిగాయి. వాటిలో మొదట బ్యాటింగ్ చేసిన జట్టు 8 మ్యాచ్‌ల్లో గెలిచింది. ఛేదించిన జట్టు 7 మ్యాచ్‌ల్లో గెలిచింది. ఇది కాకుండా టాస్ గెలిచిన జట్టు 8 మ్యాచ్‌ల్లో విజయం సాధించగా, టాస్ ఓడిన జట్టు 7 మ్యాచ్‌ల్లో గెలిచింది.

# ఓటీటీలో ధనుష్ హాలీవుడ్ మూవీ




పాన్ ఇండియా కల్చర్ కు అలవాటు హీరోల మనసు ఇప్పుడు గ్లోబల్ రీచ్ పై పడింది. అప్ కమింగ్ మూవీస్... హాలీవుడ్ రేంజ్ లో ఉండాలని ఆశపడుతున్నారు. ప్రజెంట్ హీరోల టార్గెట్ పాన్ వరల్డ్ అయితే.. అప్పుడెప్పుడో ఏకంగా హాలీవుడ్ మూవీలో నటించాడు కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ దాదాపు ఏడేళ్ల క్రితం 'ది ఎక్స్‌ట్రార్డినరీ జర్నీ ఆఫ్ ది ఫకీర్ మెరిశాడు. సినిమా టాక్ ఎలా ఉన్నా... ధనుష్ నటనకు మంచి మార్కులే పడ్డాయి. పలువురిని మెప్పించిన ఈ మూవీ ఇప్పుడు ఓటీటీకి వచ్చేస్తుండటంతో ధనుష్ ఫ్యాన్స్ ఖుషీ అవుతున్నారు. 2019లో వచ్చి థియేటర్లలో మాత్రమే సందడి చేసిన ఈ సినిమా ప్రస్తుతం యాపిల్ టీవీప్లస్ లో స్ట్రీమింగ్ అవుతోంది. అయితే ఇది కేవలం ఇంగ్లిష్ వెర్షన్‌లో మాత్రమే ఉంది. ఇప్పుడీ చిత్రాన్ని తెలుగులోకి తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు. మార్చి 26 నుంచి ఆహాలో స్ట్రీమింగ్ కానున్నట్లు ప్రకటించారు. గోల్డ్ సబ్‌స్క్రిప్షన్ ఉన్న వారికి ఈ నెల 25 నుంచే అందుబాటులోకి రానుంది. కేవలం 92 నిమిషాల నిడివి ఉన్న ఈ చిత్రాన్ని దాదాపు రూ.175 కోట్లతో తెరకెక్కించారు.'హు ట్రాప్డ్ ఇన్ యాన్ ఐకియా వార్డ్‌రోబ్' అనే ఫ్రెంచ్ నవల ఆధారంగా కెన్ స్కాట్ ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. హాలీవుడ్ నటులు బెన్ మిల్లర్, హెరిన్ మోరియార్టీ కీలక పాత్రల్లో నటించారు. ముంబైకి చెందిన లవశ్ పటేల్ స్ట్రీట్ మెజీషియన్. తనకు మంత్ర శక్తులు తెలుసునని అందరినీ నమ్మిస్తుంటాడు. తల్లి మరణాంతరం... పారిస్‌లో ఉన్న తన తండ్రిని వెతుక్కుంటూ వెళ్తాడు. అక్కడ ఊహించని పరిస్థితుల్లో ఐకియా వార్డ్ రోబ్‌లో చిక్కుకుంటాడు. ఆ తర్వాత ఏమైంది అన్న ఆసక్తికరమైన అంశాలు సినిమా చూస్తే అర్థమవుతోంది.

## జ్యోతిరావు పూలే జయంతికి బయోపిక్



సమాజంలోని అసమానతలపై పోరాటం చేసిన మహాత్ముడు జ్యోతిరావు పూలే బ్రిటీషర్స్ నుండి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను పొందడంతో పాటు, భారతదేశంలోని అట్టడుగు వర్గాలపై జరుగుతున్న దాష్టికాలపై పోరాటం చేసిన వ్యక్తి జ్యోతిరావు పూలే. తన జీవితాన్ని, భార్య సావిత్రిబాయి సహకారంతో పోరాటం, ప్రతిఘటన, సంస్కరణకు అంకితం చేసిన మహెూన్నతుడాయన. కోట్లాది మంది జీవితాలలో వెలుగు నింపే ప్రయత్నం చేసిన జ్యోతిరావు పూలే జీవిత చరిత్రను అనంత్ మహదేవన్ వెండితెరపై ఆవిష్కరించారు. మార్చి 24న ఈ మూవీ ట్రైలర్ ను మేకర్స్ రిలీజ్ చేశారు. ఏప్రిల్ 11 జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఈ సినిమా జనం ముందుకు రాబోతోంది. ఇందులో జ్యోతీరావు పూలేగా ప్రతీక్ గాంధీ నటించగా, ఆయన భార్య సావిత్రిబాయిగా పత్రలేఖ నటించారు. మహారాష్ట్రలో అగ్ర వర్ణాల వారి దాడులను తట్టుకుని, మొక్కవోని విశ్వాసంతో కుల వివక్ష, బాలికల విద్యాబోధన, వితంతు మహిళల హక్కులకై పోరాడిన ఈ దంపతుల జీవిత గాథను స్ఫూర్తి దాయకంగా అనంత్ మహదేవన్ తెరకెక్కించినట్టు ఈ ట్రైలర్ చూస్తుంటే అర్థమౌతోంది.

## ఆవారాపన్ -2 ఆగమనం ఎప్పుడంటే



ప్రముఖ బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హష్మీ ఇప్పుడు తెలుగులో రెండు సినిమాలు చేస్తున్నాడు. అయితే... ఈ రెండు సినిమాల విడుదల... అనివార్య కారణంగా వాయిదా పడుతూ వచ్చింది. అందులో ఒకటి పవన్ కళ్యాణ్ నటిస్తున్న 'ఓజీ' కాగా మరొకటి అడివి శేష్ 'జి2'. ఈ రెండు సినిమాలతో పాటు కొన్ని హిందీ చిత్రాల్లోనూ ఇమ్రాన్ హష్మీ నటిస్తున్నాడు. మార్చి 24 అతని పుట్టిన రోజు. ఆ సందర్భంగా ఇమ్రాన్ హష్మీ 2007లో వచ్చిన తన సక్సెస్ ఫుల్ మూవీ 'ఆవారాపన్'కు సీక్వెల్ చేయబోతున్నట్టు ప్రకటించాడు. నిజానికి కొద్దిరోజుల క్రితం 'ఆవారాపన్' సీక్వెల్ ఉండబోతోందని సోషల్ మీడియా ద్వారా ఇమ్రాన్ హింట్ ఇచ్చాడు. ఇక సోమవారం ఆ మూవీ రిలీజ్ డేట్ నూ ఇమ్రాన్ హష్మీ ప్రకటించాడు. అప్పట్లో 'ఆవారాపన్' మూవీని మోహిత్ సూరి దర్శకత్వంలో ముఖేశ్ భట్ నిర్మించారు. ఇప్పుడీ సీక్వెల్ ను నితిన్ కక్కర్ దర్శకత్వంలో విశేష్ భట్ నిర్మించబోతున్నాడు. తాజాగా విడుదల చేసిన 'ఆవారాపన్ -2' టీజర్ లో మూవీని వచ్చే ఏడాది ఏప్రిల్ 3న రిలీజ్ చేయబోతున్నట్టు తెలిపారు.

# 18 ఏళ్ల తర్వాత ఫ్యాన్స్ ముందుకు 'ఓజీ' విలన్.. ఆ సినిమాతో




బాలీవుడ్ స్టార్ యాక్టర్ ఇమ్రాన్ హష్మీ ఈరోజు తన 46వ పుట్టినరోజును జరుపుకుంటున్నారు. ఇమ్రాన్ హష్మీ అనగానే మనకు ఆయన ఇంటెన్స్ యాక్టింగ్ మాత్రమే గుర్తొస్తుంది. ఇమ్రాన్ హష్మీ 2003లో ఫుట్‌పాత్ సినిమాతో బాలీవుడ్‌లోకి రంగప్రవేశం చేశారు. కలియుగ్ (2005), అక్సర్ (2006), గ్యాంగ్‌స్టర్: ఎ లవ్ స్టోరీ (2006), జన్నత్ (2008), రాజ్: ది మిస్టరీ కంటిన్యూస్ (2009), మర్డర్ 2 (2011), ది డర్టీ పిక్చర్ (2011), జన్నత్ 2 (2012), మరియు రాజ్ 3 (2012) లాంటి పలు సినిమాల్లో తన నటనతో మెప్పించారు.
అయితే సోషల్ మీడియాకు ఇమ్రాన్ హష్మీ దూరంగా ఉంటారు. తన సినిమాలు ఏమైనా ఉంటేనే ప్రొమోషన్స్ కు బయట కనిపిస్తారు. లేకపోతే ఎక్కువ సమయం ఫ్యామిలీతోనే ఉంటారు. ఇక ప్రస్తుతం ఇమ్రాన్ హష్మీ 2025 లో మూడు చిత్రాల్లో నటిస్తున్నారు. వాటిలో పవన్ కళ్యాణ్ నటిస్తున్న మోస్ట్ ఎవేయిటెడ్ మూవీ ఒకటి. ఈ చిత్రంతోనే ఆయన టాలీవుడ్ లోకి గ్రాండ్ గా అడుగుపెట్టబోతున్నారు. ఈ సినిమాకు సుజీత్ రచన, దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ గ్యాంగ్‌స్టర్ యాక్షన్ థ్రిల్లర్‌లో ఇమ్రాన్.. ఓమి భావు పాత్రలో మెరవనున్నారు. ఈ సినిమాను డీవీవీ దానయ్య ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. దీంతోపాటు.. తేజస్ విజయ్ డియోస్కర్ దర్శకత్వం వహించిన 'గ్రౌండ్ జీరో' సినిమాలోనూ ఇమ్రాన్ నటిస్తున్నారు. ఇది కాకుండా ఇమ్రాన్.. మరో తెలుగు చిత్రంలోనూ కనిపించనున్నారు. అదే అడివి శేష్ హీరోగా నటిస్తున్న గూఢచారి 2. ప్రస్తుతం ఈ మూవీ చిత్రీకరణ శరవేగంగా సాగుతోంది.అయితే తాజాగా ఇమ్రాన్ హష్మీ.. తన ఫ్యాన్స్ ను గ్రీట్ చేశారు. తన 46వ బర్త్ డే సందర్భంగా కొత్త చిత్రం 'ఆవారాపాన్– 2' ను ప్రకటించారు. ఈ మూవీ 2007లో రిలీజైంది. అయితే ఈ మూవీకి కొనసాగింపుగా పార్ట్ 2 ను త్వరలోనే ప్రారంభించనున్నట్లు ఇమ్రాన్ హష్మీ తెలిపారు. ఈ మూవీని ఏప్రిల్ 2026లో విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. కొంచెం లేట్ అయింది కదూ అంటూ తన సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.

# షాకింగ్ లుక్‌లో దర్శనం ఇచ్చిన అక్కినేని కోడలు




తెలుగు అమ్మాయిలు హీరోయిన్‌గా ఆఫర్లు దక్కించుకోవడం కష్టం అనుకుంటున్న సమయంలో బాలీవుడ్, టాలీవుడ్, కోలీవుడ్‌లోనూ సినిమాలు చేసి నటిగా తనను తాను నిరూపించుకున్న ముద్దుగుమ్మ శోభితా ధూళిపాళ. మోడల్‌గా కెరీర్ ప్రారంభించిన శోభితా రాణా,కోల్గేట్, రిలయన్స్ ట్రెండ్స్, గోద్రెజ్ వంటి బ్రాండ్‌లకు మోడల్‌గా వ్యవహరించింది.ఇండియాస్ బెస్ట్ సినీస్టార్స్ కి ఖోజ్ అనే రియాల్టీ షోలో వైల్డ్ కార్డ్ పెర్ఫార్మర్‌గా కూడా పాల్గొంది. 2013లో మిస్ ఇండియా పోటీల్లో పాల్గొని మిస్ ఇండియా ఎర్త్ 2013 టైటిల్‌ను గెలుచుకుంది.ఆ తర్వాత సినిమాల్లో నటిస్తూ ఫుల్ బిజీగా మారింది. రామన్ రాఘవ్ 2.0 (సైకో రామన్)తో తన అరంగేట్రం చేసింది. తెలుగు, తమిళ, హిందీ భాషల్లో నటిస్తూ తనకంటే ప్రత్యేక గుర్తింపు దక్కించుకుంది. ఇదే సమయంలో హీరో నాగ చైతన్యతో ప్రేమయాణం సాగించి మరింత వార్తల్లో నిలిచింది. ముఖ్యంగా నాగ చైతన్య వల్లే శోభిత ధూళిపాళ లైఫ్ లైన్‌లోకి వచ్చింది.సమంతతో విడాకుల తీసుకున్న తర్వాత తెలుగు హీరోయిన్ శోభిత ధూళిపాళతో రిలేషన్‌లో మెయిన్‌టైన్ చేశాడు. ఈక్రమంలోనే డిసెంబర్ 4వ తేదీన వీరి వివాహం జరిగింది. అతి కొద్దిమంది సమక్షంలోనే వీరి వివాహం జరిగింది.పెళ్లి తర్వాత తన సినిమాలతో బిజీ అయిపోయింది శోభిత.పెళ్లి అనంతరం అటు నాగ చైతన్య తిరిగి తన సినిమాలతో బిజీగా అయిపోగా, ఇటు శోభిత సైతం సినిమా షూటింగ్‌ల్లో పాల్గొంటుంది.వీరిద్దరు తమ సినిమా షూటింగ్‌లకు కొంత గ్యాప్ ఇచ్చిన హనీమూన్‌ను ఎంజాయ్ చేస్తున్నారు. పెళ్లి తర్వాత ఇద్దరు తమ తమ సినిమాలతో బిజీగా మారారు. వీరిద్దరు తమ హనీమూన్ పీరియడ్‌ను సైతం పూర్తి చేసుకున్నారు. ఇటీవలే 'వోగ్' మ్యాగజైన్ కోసం ఫోజులిచ్చారు.

## విజయ్ ఆఖరి చిత్రం రిలీజ్ డేట్ ఫిక్స్.. ఎన్నికల సమయంలోనే




ప్రముఖ నటుడు, తమిళగ వెట్రి కళగం అధ్యక్షుడు విజయ్ ప్రస్తుతం రాజకీయాల్లో బిజీగా ఉన్నారు. 2026లో తమిళనాడులో జరిగే శాసనసభ ఎన్నికల్లో అధికారమే లక్ష్యంగా ప్రణాళికలు వేస్తున్నారు. అయితే విజయ్ ఆఖరి చిత్రం జన నాయగన్ పై అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. విజయ్ ను స్క్రీన్ పై చూసే ఆఖరి చిత్రం కావడంతో ఫ్యాన్స్ భారీ ఆశలు పెట్టుకున్నారు. అయితే ఈ మూవీ రిలీజ్ డేట్ ను తాజాగా ప్రకటించారు. ఈ మూవీని 2026 సంక్రాంతి కానుకగా జనవరి 9, 2026లో రిలీజ్ చేయనున్నట్లు చిత్ర యూనిట్ అధికారికంగా ప్రకటించింది.జన నాయగన్ మూవీలో పూజా హెగ్డే ఫీమేల్‌లీడ్‌లో నటిస్తోంది. బాబీ దేవోల్, మమితా బైజూ ప్రియమణి, ప్రకాశ్ రాజ్ లాంటి స్టార్స్‌కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి హెచ్. వినోద్ దర్శకత్వం వహిస్తున్నారు. ప్రస్తుతం ఈ చిత్రం షూటింగ్ శరవేగంగా సాగుతోంది.గతేడాది ఫిబ్రవరిలో విజయ్ రాజకీయ పార్టీ తమిళగ వెట్రి కళగం(టీవీకే) ప్రారంభించారు. అయితే లోక్‌సభ ఎన్నికల్లో మాత్రం పోటీ చేయలేదు. ఇతర పార్టీలకు కూడా మద్దతు ఇవ్వలేదు. 2026లో జరిగే రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో ఇప్పటికే ప్రకటించారు.

## హీరోయిన్‌ని ప్రెగ్నెంట్ చేసి రూ. 2 కోట్లు ఇచ్చి తప్పించుకున్న తెలుగు స్టార్ హీరో



రొమాన్స్, ఎఫైర్లు అనేవి ఈ రోజుల్లో సర్వసాధారణం. ఇక సినీ సెలబ్రిటీల గురించి అయితే ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.తెలుగుతో పోలిస్తే బాలీవుడ్‌లో ఇలాంటివి కాస్తా ఎక్కువగా కనిపిస్తుంటాయి. బాలీవుడ్‌లో హీరో, హీరోయిన్ల మధ్య రూమర్స్ చాలానే వినిపిస్తుంటాయి. అయితే హీరో కారణంగా ఓ హీరోయిన్ ప్రెగ్నెంట్ అయిందనే వార్త ఇప్పుడు తెలుగు ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది.తెలుగు ఇండస్ట్రీలో పెద్ద కుటుంబానికి చెందిన ఓ హీరో తనతో నటించిన హీరోయిన్‌తో ప్రేమలో పడ్డాడు.సదరు హీరోయిన్ కూడా మనోడితో ప్రేమలో మునిగిపోయింది. ప్రేమ పేరుతో ఆ నటుడు హీరోయిన్ ఇంటికి వెళ్లడం .. ఆమె అతని ఇంటికి వెళ్లడం వంటివి చేస్తుండేవారు. వీరిద్దరు లివ్ ఇన్ రిలేషన్షిప్‌లో ఉండటంతో హీరోయిన్ గర్భవతి అయింది. దీంతో అందరు ఆమెను ఆ హీరో పెళ్లి చేసుకుంటాడని భావించారు. కానీ హీరోయిన్‌ను పెళ్లి చేసుకోవడం ఆ హీరోకు ఇష్టం లేదని తెలుస్తోంది. తో తమ రిలేషన్‌కు గుడ్ బై చెప్పాలని చూస్తున్నారట. దీనిలో భాగంగానే ఆ హీరోయిన్‌ను అబార్షన్ చేయించుకోవాలని ఒత్తిడి చేస్తున్నట్టు తెలుస్తోంది.ఏపీలో ఆస్తిపన్ను చెల్లింపుదారులకు గుడ్ న్యూస్ ?బిడ్డను తీసేయడానికి నటుడు హీరోయిన్‌కి రెండు కోట్ల రూపాయలు కూడా ఆఫర్ చేసినట్టు సమాచారం.ఈ విషయం బయటకు వస్తే తమ కుటుంబం పరువు పోతుందని .

# మేకప్ లేకపోతే ఈ హీరోయిన్ ఏంటి ఇలా ఉంది



మేకప్ అంటే ముఖం మీద అందంగా తీర్చిదిద్దుకోవడానికి ఉపయోగించే వివిధ రకాల ఉత్పత్తుల సముదాయం. ఇది ప్రతి ఒక్కరి అభిరుచి మరియు అవసరాలను బట్టి మారుతూ ఉంటుంది. కొంతమందికి లైట్ మేకప్ నచ్చగా, మరికొందరికి హెవీ మేకప్ నచ్చుతుంది .హీరోయిన్ల మేకప్ గురించి కొత్తగా చెప్పాల్సిన పనిలేదు. మేకప్ లేకుండా హీరోయిన్లు బయటకు రారు. కొంతమంది హీరోయిన్లు మేకప్ లేకుండా బయటకు వస్తే గుర్తించడం కాస్తా కష్టమే. సరిగ్గా ఇప్పుడు ఇలాంటి ఘటనే ఒకటి వెలుగులోకి వచ్చింది.
ఓ హీరోయిన్ మేకప్ లేని ఫొటోను షేర్ చేసింది. దీంతో ఈ ఫొటోలో ఉన్నది ఎవరా అని గుర్తించడం నెటిజన్లకు కాస్తా కష్టంగా మారింది.ఆ హీరోయిన్ మరెవరో కాదు బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కరీనా కపూర్. హీరోయిన్ కరీనా కపూర్ క్రేజ్ గురించి చెప్పాల్సిన పనిలేదు.
మోడల్‌గా కెరీర్ ప్రారంభించిన కరీనా కపూర్ ..ఆ తర్వాత హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది. సల్మాన్, షారుక్ వంటి స్టార్ హీరోలతో నటించి ఫుల్ క్రేజ్‌ను సంపాదించుకుంది.ఇక ఎఫైర్ల విషయంలో కూడా కరీనా కపూర్ ముందు వరుసలో ఉందనే చెప్పాలి. పలువురు హీరోలతో సాగించిన ఎఫైర్స్ కూడా ఆమెకు క్రేజ్‌ను తెచ్చిపెట్టింది. బాలీవుడ్ స్టార్ హీరో షాహిద్ కపూర్‌తో కరీనా కపూర్ ప్రేమయాణం సాగించింది.వీరిద్దరు కొన్నాళ్లు రిలేషన్‌లో ఉన్నారు.పెళ్లి చేసుకుంటానుకున్న వీరిద్దరు అభిప్రాయభేదాలు తలెత్తడంతో విడిపోయారు. షాహిద్‌తో బ్రేకప్ తర్వాత సైఫ్ అలీ ఖాన్‌ను ప్రేమించి పెళ్లి చేసుకుంది. అప్పటికే పెళ్లై తన వయస్సు కూతురున్న వ్యక్తిని కరీనా ప్రేమించి పెళ్లి చేసుకోవడం అప్పట్లో సంచలనమే సృష్టించింది. ఇద్దరు పిల్లలకు తల్లైనా మంచి ఫిజిక్‌ను మెయింటైన్ చేయడంలో కరీనా కపూర్ తర్వాతే ఎవరైనా. ఇక సోషల్ మీడియాలో అమ్మడు చేసే రచ్చ అంతా ఇంతా కాదు. హాట్ హాట్ ఫొటోలతో కుర్రకారుకు నిద్రలేకుండా చేస్తోంది ఈ భామ. అయితే కరీనా కపూర్ మేకప్ లేని ఫొటో ఒకటి సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com